www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 02 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ కార్తిక శుద్ధ అష్టమి
20-26 నవంబర్ 2023
వెల : ₹20/-








## ఓటుతో సమరసత



## తాలిబన్‌ను రెచ్చగొడుతున్న పాక్

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గ
సమగ్ర అభివృద్ధి కోసం
కమలం గుర్తుకు ఓటేద్దాం!
పోలింగ్ తేది
30 నవంబర్ 2023
ఏ.పి. మిథున్ రెడ్డి
మహబూబ్ నగర్ అసెంబ్లీ
నియోజక వర్గ బి.జె.పి. అభ్యర్థి

With Best compliments from :

COASTAL
CORPORATION LTD.

(CIN : L63040AP1981PLC003047)

GOVT. OF INDIA RECOGNISED ★ ★ TWO STAR EXPORT HOUSE

Regd. Off.:15-1-37/3, Nowroji Road, Maharanipeta,
Visakhapatnam- 530 002. INDIA
Phone No : 0891-2567118, Fax : 0891-2567132
E-mail : cclinvestors@gmail.com, info@coastalcorp.co.in
www.coastalcorp.co.in

Plant Unit 1 : Marikavalasa (V), Paradesipalem Panchayat, Visakhapatnam Dist.
Plant Unit 2 : P. Dharmavaram Village, S.Rayavaram Mandal, Visakhapatnam Dist.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040–27561453/9959997013**

## చందాదారులకు విన్నపం

జాగృతి వారపత్రికలను క్రమంతప్పకుండా అందజేయుటకు తపాలశాఖ వారు ఈ మధ్యనే **'మ్యాగజైన్ పోస్ట్'** అనే పేరుతో **'ట్రాకింగ్ సిస్టం'** ప్రవేశ పెట్టారు. ట్రాకింగ్ ఉంటుంది కాబట్టి పత్రిక తప్పనిసరిగా అందుతుంది. చందాదారునికి పత్రిక పోస్ట్ చేసిన తేదీ, పత్రిక అందజేసిన విషయం ఎస్ఎంఎస్ ద్వారా తపాలా శాఖవారు తెలియజేస్తారు. జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు అదనంగా సంవత్సరానికి **రూ.624/–** (వారానికి రూ.12/–) తపాలాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సదుపాయం పాఠకులు వినియోగించుకోవాలని విన్నపం. అందుకోసం జాగృతి అకౌంట్‌కు అదనంగా రూ.624/– చెల్లించగలరు. ప్రస్తుత చందా దారులు రాబోయే వారాలకు తగిన మొత్తం (వారానికి రూ.12/– చొప్పున) పంపిన వివరాలతోపాటు తమ చందా నెంబరు వివరాలు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెంబరు తెలుపగలరు. ఈ వివరాలు అందిన 15 రోజుల నుండి **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పత్రిక పంపే ప్రక్రియ మొదలవుతుంది.

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

**మరిన్ని వివరాలకు**

**040–27561453/9959997013** నెంబర్లలో సంప్రదించవచ్చు.

– సర్క్యులేషన్ మేనేజర్

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** | **సంవత్సర చందా రూ.850**

**చందా పంపవలసిన చిరునామా :**

✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్–500 027.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : సిహెచ్. కుమార్

**గూ**ఢచర్యం ఆరోపణలతో ఎనిమిది మంది భారత నౌకాదళ ఉద్యోగులకు కతార్ విధించిన మరణ దండనను సవాలు చేస్తూ మన దేశం వేసిన వ్యాజ్యాన్ని ఆ దేశ న్యాయస్థానం కొట్టివేసినట్టు వార్తలు వచ్చాయి. టీవీ న్యూస్ చానల్ సీఎన్ఎన్–న్యూస్ 18 ఈ వార్తను వెలువరించింది. అయితే ఈ వార్తను చానల్ 'అభిజ్ఞవర్గాల' కథనంగానే పేర్కొన్నది. అలాగే అటు కతార్, ఇటు భారత్ కూడా ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. ఈ వివాదం మన నౌకా దళానికీ, కతార్ నౌకాదళానికీ మధ్య జరిగినది మాత్రం కాదు. కతార్‌కు చెందిన సంస్థ అల్ ధారా ఆ ఎనిమిది మంది భారత పౌరులను తన సంస్థలో నియమించు కున్నది. వీరి మీద నిరుడు ఆగస్ట్‌లో గూఢచర్యం ఆరోపణలు వచ్చాయి. దానితో అదుపులోకి తీసుకున్నారు. వీరిని అరెస్టు చేసినప్పటికీ వారు చేసిన నేరాలు ఏమిటో స్పష్టంగా కతార్ అధికారులు బయటపెట్టలేదు. వీరు ఇజ్రాయెల్‌కు సమాచారం చేరవేశారన్నది కతార్ ఆరోపణగా తెలుస్తున్నది. అందుకు ఆ ఎనిమిది మందికి మరణదండన విధించింది. భారత ప్రభుత్వం దీనిని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో పరిస్థితి మరింత సంక్లిష్టం అయింది. కాగా, ప్రభుత్వం తిరిగి అప్పీలుకు వెడతామంటున్నప్పటికీ, ఇటు చట్టపరమైన ప్రక్రియలకు, దౌత్యానికి మధ్య సమతుల్యతను సాధించేందుకు భారత్ కత్తి మీద నడవవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ఎనిమిది మంది కూడా భారతదేశంలో ఎంతో నైపుణ్యం కలిగిన అధికారులుగా పేరు తెచ్చుకున్నవారే. భారతీయ నౌకలలో పనిచేసిన అనుభవం కూడా ఉంది. వీరినే అల్ ధారా గ్లోబల్ టెక్నాలజీస్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ నియమించుకుంది. ఇది ప్రైవేటు సంస్థ అయినప్పటికి కతార్ రక్షణశాఖలో సాయుధ దళాలకు, భద్రతాబలగాలకు తర్ఫీదు ఇస్తుంది. ఇంతక్రితమే ఆ ఎనిమిది మంది విడుదలకు భారత ప్రభుత్వం అనేక విన్నపాలు చేసింది. అయినా కతార్ వాటిని త్రోసిపుచ్చింది.

ఆగస్ట్ 8,2022న కెప్టెన్ నవతేజ్ సింగ్ గిల్, కెప్టెన్ బీరేంద్రకుమార్

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ కార్తిక శుద్ధ అష్టమి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**ఓటుతో సమరసత**
6లో



జాతీయం
**దేశాన్ని కుదిపేస్తున్న రాజకీయ అవినీతి**
11లో



జాతీయం
**కొచ్చి పేలుళ్ల వెనుక ఉగ్రవాద కోణం?**
20లో

# జాగృతి

## సంపాదకీయం

# కతార్ వైఖరి

వర్మ, కెప్టెన్ సురభి వసిష్ట, కమాండర్ అమిత్ నాగ్‌పాల్, కమాండర్ పూర్ణేందు తివారీ, కమాండర్ సుగుణాకర్ పాకాల, కమాండర్ సంజీవ్‌గుప్తా, సెయిలర్ రాగేశ్ గోపకుమార్‌లను కతార్ ప్రభుత్వం గూఢచర్యం ఆరోపణలతో అరెస్టు చేసింది. మొన్న అక్టోబర్ 26న వీరికి మరణదండన విధిస్తూ అక్కడి కోర్టు తీర్పు వెలువరించింది. ఇంతటి తీవ్ర శిక్షను విధించడానికి ఉన్న కారణాలను కూడా కోర్టు వెల్లడించకపోవడమే విచిత్రం. వీరిలో కమాండర్ (రిటైర్డ్) పూర్ణేందు తివారీ అల్ ధారాలో పనిచేస్తున్నప్పుడు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కొన్ని యుద్ధనౌకల మీద కూడా ఉన్నారు. ఆయనకు ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారం కూడా (2019) దక్కింది. విదేశాలలో ఉంటూ విశేష ప్రతిభను చూపే భారతీయులను ఈ పురస్కారం కోసం ఎంపిక చేస్తారు. ఏమైనా వీరి అరెస్టు, దరిమిలా మరణదండనలతో భారత ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురైంది. అదేకాదు, వారిని అరెస్టుకు కారణాలు కూడా వెల్లడించలేదు. కొన్ని నెలల నిర్బంధంలో ఉంచిన తరువాత మాత్రమే రహస్య జలాంతర్గాముల నిర్మాణ పథకానికి సంబంధించిన సమాచారాన్ని వీరు ఇజ్రాయెల్‌కు చేరవేశారని ఆరోపించారు. ఈ అంశాన్ని 'అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం'గా భారత ప్రభుత్వం ప్రకటించిన తరువాత మాత్రమే వెలుగులోకి వచ్చింది. వారందరినీ ఏకాంత వాసంలో ఉంచారు. అది జరిగిన ఒక నెల తరువాత భారత విదేశ వ్యవహారాల శాఖ చేసిన విన్నపాన్ని కూడా కతార్ నిరాకరించింది. వీరిని మొదట విచారించినది ఈ మార్చిలోనే. రెండో విచారణ జూన్‌లో జరిగింది. ఈ విషయం మాత్రం అల్ జజీరా నమోదు చేసింది. అక్టోబర్ 1న మాత్రమే అక్కడి మన దౌత్యవేత్త ఆ ఎనిమిది మందిని కలుసుకోగలిగారు. అక్టోబర్ 3న ఏడో విచారణ జరిగింది. అక్టోబర్ 26న వారికి మరణదండన విధిస్తూ తీర్పు వచ్చింది.

ఈ నౌకాదళ అధికారుల విషయమై భారత విదేశ వ్యవహారాల శాఖ తన వంతుగా చర్చలు జరుపుతున్నది. నిర్బంధంలో ఉన్న ఆ అధికారులను కలుసు కోవడానికి రెండోసారి కూడా అవకాశం వచ్చింది. ఇందులో ఏ విషయమూ కూడా బహిర్గతం కావడం లేదు. వారిందరికీ మరణదండన విధిస్తూ వెలువరించిన తీర్పు సహా మిగిలిన అన్ని అంశాలు కూడా రహస్యంగానే ఉంచారు. ఈ కేసును విచారిస్తున్న న్యాయనిపుణుల బృందానికి తప్ప వేరెవరికీ దాని సంగతి తెలియదు. దీని ఆధారంగానే రెండో దఫా అప్పీలు పనులు జరిగాయి. కతార్‌లో నిర్బంధంలో ఉన్న అధికారుల కుటుంబీకులు కూడా భారత విదేశ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు.

భారత ప్రభుత్వం వారి విడుదల కోసం తీవ్ర కృషి జరుపుతున్నట్టు తెలుస్తున్నది. కాబట్టి ఆ ఎనిమిది మంది నిజాయతీని వెంటనే శంకించడం అన్యాయమవుతుంది. కతార్ అరబ్‌దేశం. వారి న్యాయ వ్యవస్థ వేరు. అయినా ఇంత గుట్టుగా వ్యవహారాలు నడిపించడం దేనికో అర్థం కాదు. కతార్‌లో వారు నిర్బంధంలో ఉన్నట్టు కుటుంబ సభ్యులకు తెలియడం కూడా నాటకీయంగానే జరిగింది. వారిలో ఒకరి సోదరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తే సమాధానం రాలేదు. అప్పుడు వాకబు చేస్తే విషయం తెలిసింది. అయినా ఇంకా ఇజ్రాయెల్ ఏమి చెబుతుందో చూడాలి. దర్యాప్తు ఎలా జరిగిందో తెలియాలి. నిర్బంధంలో ఉన్నవారి వాదనలు కూడా వినాలి. ఇది కతార్ అంతర్గత వ్యవహారం కాదు. వారే తీసుకువెళ్లిన భారతీయ అధికారులకు సంబంధించిన వివాదం. ఇది మరచిపోకుండా ఉంటే మంచిది. అరేబియన్ దేశాలతో ఇజ్రాయెల్‌కు ఉన్న వైరుధ్యం ఈ వివాదాన్ని ప్రభావితం చేయరాదు. ★

20 నవంబర్ 2023, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




38లో

కథ

**చీకటి చివర్న వెల్తురు**

– సలీం





| | | |
|---|---|---|
| తాలిబన్‌ను రెచ్చగొడుతున్న పాక్ (అంతర్జాతీయం) | – | 14 |
| బాలల హక్కుల రక్షణ అంటే భవిష్యత్తుకు.. (ప్రత్యేక వ్యాసం) | – | 24 |
| ఈ కార్యకర్తల మధ్య మళ్లీ పుట్టించు భగవంతుడా! (నివాళి) | – | 26 |
| విస్తుగొలిపే సహజ వనరుల లెక్కలు (ఆంధ్రప్రదేశ్) | – | 28 |
| 'ఆత్మప్రబోధం' ఆపద్ధర్మ నినాదం | – | 30 |
| జయ జయ ఝల్కారీ! (మహిళ) | – | 34 |
| నాడు సచిన్...నేడు విరాట్! (క్రీడ) | – | 43 |
| వెండితెర చంద్రమోహనం! (సినిమా) | – | 50 |

# ఓటుతో సమ

**తెలంగాణ ఏర్పడిన తరువాత నవంబర్ 30న మూడోసారి అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. ఏ ఎన్నికలలో అయినా కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయి. భారతీయ జనతాపార్టీ మాత్రం తన సామాజిక సమరసతను రుజువు చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఉపయోగించుకుంటున్నది. సామాజిక సమరసత ఎన్నికల అంశం కాకపోయినా, ఆ అంశం పట్ల తనకున్న నిబద్ధతను చాటడానికి ఆ పార్టీ ఈ ఎన్నికలను ఉపయోగించుకోవలసిన వాతావరణం ఏర్పడింది. ఈ ఎన్నికలలో బీజేపీని ఆశీర్వదిస్తే బీసీ వర్గం వారిని ముఖ్యమంత్రిని చేస్తామని ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. దాదాపు మూడు దశాబ్దాలుగా సాగుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వర్గీకరణ సమస్యను సుఖాంతం చేస్తామని కూడా ఆ పార్టీ హామీ ఇవ్వడం మరొక పరిణామం. బీసీని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమిస్తామని ప్రకటించిన తొలి జాతీయ స్థాయి రాజకీయ పక్షం బీజేపీయే. దీనితో బీసీ ముఖ్యమంత్రి అంశం, వర్గీకరణ సమస్యకు పరిష్కారం అన్న బీజేపీ రెండు ప్రకటనలకు తెలంగాణలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ప్రాధాన్యం ఏర్పడింది.**

ఇండియా కూటమి ప్రశ్నార్థకమేనని తెలంగాణ ఎన్నికలు మరొకసారి రుజువు చేశాయి. అసలు ఇండియా కూటమి అన్న పేరు కూడా వినిపించడం లేదు. అందుకు సంబంధించి కూటమి భాగస్వామి పార్టీల సడి కూడా లేదు. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమితో ఇక్కడ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కూడా కలసి నడిచే వాతావరణం కనిపించడం లేదు. తెలుగుదేశం, వైఎస్ఆర్ తెలంగాణపార్టీ అస్త్ర సన్యాసం చేశాయి. అవి ఎన్నికలకు దూరమని ప్రకటించాయి.

బీసీ ముఖ్యమంత్రి నినాదం, వర్గీకరణ అంశాల గురించి బీజేపీ ప్రకటించిన వెంటనే సహజంగానే కొందరు పెడార్థాలు తీశారు. తెలుగు ప్రాంత మేధావులకు బీజేపీ పరిణామక్రమం గురించి పట్టించుకునే సమయం, ఆ పార్టీకి అన్ని వర్గాల నుంచి పెరిగిన ఆదరణను వాస్తవికంగా చూసే తత్త్వం లేకపోవడం ఇందుకు కారణం. 1950 దశకం నాటి వాదనలనే ఇప్పటికీ మన తెలుగు మేధోగణం వినిపిస్తున్నది. వారంతా వాస్తవాలను చూడలేని ఉష్ట్రపక్షుల్లా ఉండిపోయారు తప్ప, దేశమంతా వచ్చిన మార్పును గమనించడానికి ఇష్టపడడం లేదు. కాంగ్రెస్‌లో ఉంటూ దశాబ్దాల పాటు పదవులు అనుభవించి ప్రజలకి కనీసం ఆసరాగా నిలవలేని నాయకులు ఇలాంటి విమర్శలకు దిగడం మరీ హాస్యాస్పదంగా ఉంది. ఎన్నికల ముందు బీజేపీకి బీసీలు గుర్తుకు వచ్చారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించడం విడ్డూరం. ఇకనైనా వీరు వాస్తవాలు గుర్తించడం మంచిది. దేశంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను చూడడం అవసరం. ఇతర పార్టీలు చేయలేని పనిని బీజేపీ చేయడానికి ముందుకు వచ్చింది. ఆ విధంగా దేశంలో సామాజిక సమరసత ఏర్పడడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని పార్టీలకు అతీతంగా స్వాగతించాలి. ఆ పని నాయకులు చేయలేరు. కానీ ప్రజలు చేస్తున్నారు. అసలు బీజేపీనే అడుగు పెట్టనివ్వమని చెప్పిన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రధాన ప్రతిపక్షం. ద్రవిడవాదం పేరుతో కుటుంబ పాలన సాగుతున్న తమిళనాడులోను బీజేపీ తనదైన ఉనికిని చాటుకుంటున్నది. క్రైస్తవంతో, వేర్పాటువాదంతో నిండిన ఈశాన్య భారతంలో కూడా ఈనాడు బీజేపీ ప్రధాన రాజకీయ పక్షం. అయినా మన నాటు మేధావులు ఇప్పటికీ అగ్రకులాల పార్టీగా, బనియాల, బ్రాహ్మణుల అడ్డాగా, హిందూత్వ పార్టీగానే పరిగణిస్తూ తమ నూతిలో కప్ప లక్షణాన్ని బహిర్గతం చేసుకుంటున్నారు. ఆఖరికి ముస్లింలకు కూడా బీజేపీ దగ్గరయిన మాట నిజం. ఈ వాస్తవం ఈ ఉదారవాదులకు అర్థంకావడానికి మరొక యుగం పట్టవచ్చు.



బీసీ ఆత్మగౌరవ సభకు వెళుతూ (ఎల్‌బీ స్టేడియం, హైద్రాబాద్) మోదీ అభివాదం

బీజేపీ ఇప్పుడు అన్ని వర్గాలకు ఏదో విధంగా దగ్గరయిన పార్టీ. ఇందుకు కారణం– బీజేపీ అనుసరిస్తున్న సామాజిక సమరసత. ఒక వ్యక్తి లేదా సమాజం వారి ఆచార వ్యవహారాలను బట్టి కాకుండా, భారత్ పట్ల, భారత్‌ను మాతృభూమిగా అంగీకరించడం పట్ల వారు ప్రదర్శించే వైఖరిని బట్టి మాత్రమే బీజేపీ స్పందిస్తున్నది. అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగా ఉండగా ఏపీజే అబ్దుల్ కలాంను బీజేపీ రాష్ట్రపతి పదవికి ఎంపిక చేసింది. నరేంద్ర మోదీ ప్రధానిగా ఉండగా ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ఆ పదవికి ఎంపికయ్యారు. ప్రస్తుతం

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ మంత్రి వర్గంలో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత ఆ వర్గాలకు ఇంతటి ప్రాధాన్యం లభించడం ఇదే మొదటిసారి. ఈ ఆశయాన్ని మాటలకు పరిమితం చేయకుండా చేతలలో చూపుతున్న పార్టీ బీజేపీ. ఇందుకు ఈ లెక్కలే నిదర్శనం. బీజేపీ తరఫున ప్రస్తుతం దేశవ్యాప్తంగా 85 మంది ఎంపీలు, 365 మంది ఎమ్మెల్యేలు, 65 మంది ఎమ్మెల్సీలు ఓబీసీ వర్గాల నుంచి పనిచేస్తున్నారు. 40 శాతం బీసీలు ఉన్నారు. 20 శాతం ఎస్సీలు, 9 శాతం ఎస్టీలు ఉన్నారు. లోక్‌సభలో 131 రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. వీటిలో 2014 ఎన్నికలలో 67 స్థానాలు (అంటే 131 రిజర్వుడు స్థానాలలో) బీజేపీయే గెలిచింది. 2019లో 77 స్థానాలు బీజేపీకే దక్కాయి. 2014 లో 282, 2019లో 303 లోక్‌సభ స్థానాలు బీజేపీ గెలిచింది. అంటే 21 అదనం. అదనంగా వచ్చిన ఆ 21 స్థానాలలో పది రిజర్వుడు స్థానాలు బీజేపీకే దక్కాయి. అదే సమయంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటి? 2014లో 12 రిజర్వుడు స్థానాలు ఆ పార్టీ ఖాతాలో ఉంటే, అవి 2019 నాటికి 9కి తగ్గాయి. ఈ గణాంకాల పట్ల కాస్త స్పృహ ఉన్నా ప్రస్తుత

## రసత

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తీసుకున్న నిర్ణయాల గురించి విపరీతంగా ఆలోచించే అవకాశం ఉండదు. 119 తెలంగాణ అసెంబ్లీ స్థానాలలో 111 చోట్ల బీజేపీ, 8 స్థానాలలో జనసేన కలసి పోటీ చేస్తున్నాయి.

తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ. ఆ అంశం అన్ని రాజకీయ పార్టీలు దృష్టిలో ఉంచుకోవాలి. కానీ అలా జరగడం లేదు. బీజేపీ మాత్రం ఒక అడుగు ముందుకు వేసి బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. ఇది విప్లవాత్మక నిర్ణయమే. ఈసారి బీజేపీ అధికారంలోకి వస్తే వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అక్టోబర్ 27న సూర్యాపేట సభలో హామీ ఇచ్చారు. నవంబర్ 7న జరిగిన బీసీ ఆత్మగౌరవ సభలో ఇదే విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కూడా పునరుద్ఘాటించారు. ప్రధాని బీసీ ఆత్మగౌరవ సభలో పాల్గొనడానికి ముందే వివిధ బీసీ వర్గాలకు చెందిన 40మంది ప్రతినిధులు ఆయనను కలుసుకున్నారు. వీరిలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కూడా



మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ వేదికపై మోదీ, మంద కృష్ణమాదిగ

ఉన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ గెలిస్తే బీసీ తరగతుల వారిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించినందుకు వీరంతా కూడా మోదీకి ధన్యవాదాలు తెలియచేశారు. 119 అసెంబ్లీ స్థానాలలో బీసీలకు 40 స్థానాలు కేటాయించిన పార్టీగా కూడా బీజేపీ ప్రత్యేకతను సాధించుకుంది. ఎల్‌బీ స్టేడియం (హైదరాబాద్)లో నిర్వహించిన ఈ సభకు గొల్ల కురుమ, గౌడ, మున్నూరు, పద్మశాలి, కాపు, ముదిరాజ్, రజక వర్గాల ప్రతినిధులను ప్రధాని సభకు బీజేపీ ఆహ్వానించింది. బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఈ సభ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

తెలంగాణలో 134 బీసీ కులాలు ఉన్నాయి. అలాగే కుల గణన జరగాలన్న డిమాండ్ కూడా ఉన్నది. అహంకారంతో వ్యవహరిస్తున్న భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావును అధికారం నుంచి దించి వేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఏ వ్యక్తిలో అయినా అహంకారం మొదలైతే అదే వాళ్ల పతనానికి నాంది పలుకుతుందని ప్రధాని హెచ్చరించారు. ఇలాంటి దురహంకారం వల్లనే 2019 ఎన్నికలలో కేసీఆర్‌కు ప్రజలు తగిన సమాధానం చెప్పారని కూడా మోదీ గుర్తు చేశారు. ఇలాంటి గుణపాఠమే ఆయన ఈ అసెంబ్లీ ఎన్నికలలోను రుచి చూడబోతున్నారని కూడా ప్రధాని జోస్యం చెప్పారు. దేశ ప్రజలు ఒక ఓబీసీ నాయకుడికి ప్రధానిగా పట్టం కట్టబెట్టారని అందుకు మూలాలు ఇదే స్టేడియంలో ఉన్నాయని ప్రధాని అన్నారు. తాను 2013లో ఇదే మైదానంలో మాట్లాడానని, అప్పుడు ప్రజలు చూపిన అభిమానాన్ని మరచిపోలేనని, టిక్కెట్లు కొనుక్కుని మరీ తన సభకు వచ్చారని అన్నారాయన. అదే మైదానంలో జరుగుతున్న సభ ద్వారా తెలంగాణకు తొలి బీసీ ముఖ్యమంత్రి ఎన్నిక కాగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీ దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వడంలో ఏమాత్రం వెనుకబడలేని ప్రధాని గుర్తు చేశారు. ఏపీజే అబ్దుల్ కలాం, రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను అత్యున్నత రాజ్యాంగ పదవులకు తీసుకువెళ్లిన ఘనత తమ పార్టీదేనని ఆయన చెప్పారు. పేదలకు ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని మరొక ఐదేళ్లు కొనసాగిస్తుందని కూడా చెప్పారు. వైద్య, దంత వైద్య కళాశాలలో ఓబీసీల కోటా పెంచుతామని కూడా చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ ఓబీసీలకు, ఇతర బడుగు బలహీనవర్గాలకు చేసింది స్వల్పమని విమర్శించారాయన. తెలంగాణను ఈ తొమ్మిదన్నరేళ్లుగా ఒక ఓబీసీ వ్యతిరేక, దళిత వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక ముఖ్యమంత్రి పాలిస్తున్నారని ప్రధాని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ వారిని ప్రధాని రక్షిస్తున్నారన్న కాంగ్రెస్ వాదనను ఆయన త్రోసిపుచ్చారు. అవినీతిపరులైన బీఆర్ఎస్ నేతలు ఎవరినీ ఉపేక్షించే ప్రశ్నే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఎవరైతే ప్రజాధనాన్ని బొక్కారో వారి చేత కక్కిస్తామని ఆయన అన్నారు. ఆ విధంగా తమకు బీఆర్ఎస్‌తో ఎలాంటి రహస్యపొత్తులూ లేవని ఆయన బాహాటంగా తెలంగాణ ప్రజలకు ప్రకటించినట్లయింది. ఇకనైనా ఈ మేరకు

ప్రకటించినట్టయింది. ఇకనైనా ఈ మేరకు జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఒక వర్గం మీడియా, మేధావులు ఆపడం మంచిది. బీజేపీ బీఆర్ఎస్‌కు బీటీం అంటూ కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలకు సమాధానం చెబుతూ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌కు సీ టీం అని అన్నారు. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి రెండు ముఖాలనీ, రెండూ కుటుంబ వారసత్వ పార్టీలేనని విమర్శించారు.

నవంబర్ 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్‌సీల సభకు కూడా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఎవరో కొద్దిమంది మినహా టీవీ చర్చలలో ఈ సభలో మోదీ ఇచ్చిన హామీ, ఎస్సీ వర్గీకరణ పనిని పూర్తి చేస్తారనే చెప్పడం విశేషం. మోదీ ఒక మాట ఇచ్చారంటే దానిని ఏదో విధంగా అమలు చేస్తారనే వారంతా అభిప్రాయపడ్డారు. మోదీ మీద ఈ విధమైన నమ్మకం దేశ ప్రజలలో ఉన్నది. ఎంఆర్‌పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ మాటలలో కూడా ఇదే నమ్మకం ధ్వనించింది. మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ పేరుతో జరిగిన ఆ కార్యక్రమంలో మోదీ ఏమన్నారు?

1994 నుంచి ఎంఆర్‌పీఎస్ ఎస్‌సీ వర్గీకరణ డిమాండ్‌తో పోరాటం చేస్తున్నది. షెడ్యూల్డ్ కులాల కింద గుర్తింపు పొందినవారిలో నిజానికి ఆ సౌకర్యం కొందరికే పరిమితమవుతున్నదని ఎంఆర్‌పీఎస్ ఆరోపణ. అంటే మాదిగ, దాని ఉపకులాలు ఆ సౌకర్యానికి నోచుకోలేకపోతున్నాయి. కాబట్టి ఎస్‌సీ ఉపకులాలను వర్గీకరించి జనాభా ఆధారంగా రిజర్వేషన్‌లలో వాటాను నిర్ణయించాలని ఆ సంస్థ కోరుతున్నది. మంద కృష్ణమాదిగ ఎంఆర్‌పీఎస్‌ను ఈ లక్ష్య సాధన కోసమే స్థాపించారు. ఈ సభకు గ్రేటర్ హైదరాబాద్ నుంచే కాకుండా, తెలుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున మాదిగ ఉపకులాల వారు పోటెత్తారు. సభకు ఎం ఆర్‌పీఎస్ ప్రస్తుత అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షత వహించారు.

ఎస్‌సీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పీఎస్ చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రధాని మోదీ అంగీకరించారు. అందుకు బీజేపీ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తాయని చెప్పారు. ఈ సమస్య ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నది కాబట్టి, తగు నిర్ణయం వచ్చిన తరువాత ఎస్‌సీ వర్గీకరణ అమలుకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇలాంటి సభకు ప్రధాని హాజరైనందుకు మాదిగలు ఎంతో సంతోషించిన సంగతి కృష్ణ మాదిగ ఉపన్యాసం, భావోద్వేగం రుజువు చేశాయి. ప్రధాని కూడా ఆయనను తన సోదరునిగా సంబోధించారు. నిజానికి వర్గీకరణ అంశాన్ని బీజేపీ ఎన్నికల అంశంగా పరిగణించలేదు. మోదీ పర్యటన ముగిసిన తరువాత కూడా కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి తమ పార్టీ వైఖరి గురించి ఇంకొంచెం వివరణ ఇవ్వడానికి ప్రయత్నించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం సానుకూలంగా ఉందని సుప్రీంకోర్టుకు తెలియచేయడంతో పాటు, ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఏర్పాటు చేసి ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా కూడా కోరతామని ఆయన అన్నారు. ఒకవేళ కోర్టు ద్వారా సాధ్యంకాదని అని పిస్తే చట్టం తేవడానికి కూడా తాము ప్రయత్నిస్తామని కేంద్రమంత్రి చెప్పారు. కేంద్రం తాజాగా ఏర్పాటు చేసే టాస్క్‌ఫోర్స్ కమిటీ వర్గీకరణ చేపట్టాలా వద్దా అన్న అంశం మీదకాదనీ, ఆ అంశం మీద ఉన్న ఇతర అడ్డంకులు – కోర్టు కేసు లు, ఇతర ప్రాధాన్యతాంశాలు రోజువారీ పర్య వేక్షించేందుకేనని ఆయన వివరించారు.


వర్గీకరణ కూడా అందరి ఆమోదంతో సాధించవలసిన అంశాల జాబితాలోనే వస్తుందను కోవచ్చు. ప్రధాని మోదీ ప్రకటన వెలువడగానే మాలమహానాడు నాయకుల నుంచి సహజంగానే ఆగ్రహం వ్యక్తమైంది. వారి ఆగ్రహాన్ని అర్థం చేసుకోవచ్చు. అలాగే వారు కూడా సాటి ఎస్సీ వర్గీయుల న్యాయబద్ధమైన డిమాండ్‌నూ, కోర్టుల నిర్ణయాన్నీ గౌరవించేందుకు సిద్ధపడడం అవసరం కాదా? నిజానికి ఈ వర్గంలోని కొందరు ప్రముఖులు కూడా వర్గీకరణ డిమాండ్‌లోని న్యాయం గురించి సానుకూలంగానే ఉన్న సంగతి గుర్తుంచుకోవాలి.



సికింద్రాబాద్‌లో జరిగిన మాదిగ ఉపకులాల సభ

ఇక, కాంగ్రెస్ కానీ, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు అంతా మోదీ ప్రకటనను ఎన్నికల విన్యాసంగానే పరిగణిస్తే ఆశ్చర్యం లేదు. ఏ సామాజిక అంశాన్నయినా దానిని వాస్తవంగా పరిశీలించే, మంచిచెడులు బేరీజు వేసే లక్షణం వీటిలో ఎప్పుడో నశించింది. వాటిలో దృష్టిలో ఏదైనా ఎన్నికల అంశమే. చిరకాలంగా దళితులను ఆ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూశాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సీ వర్గీయుల మనోభావాలను గుర్తించడానికి ఏనాడూ ముందుకు రాలేదు. డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదు సరికదా, అవమానించింది. బీజేపీ మాత్రమే ఆయనకు మరణానంతర పురస్కారంగా భారతరత్నను చేసింది. బీఆర్ఎస్ ముందురూపం టీఆర్ఎస్ అయితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చింది. నిజానికి అలాంటి హామీ బీఆర్ఎస్ నేత కేసీఆర్ నుంచి వచ్చింది. కాబట్టి ప్రజలు నమ్మా రని అనడానికి పెద్ద అవకాశం లేదు. అందుకే పట్టించుకోలేదని అనిపిస్తుంది. తరువాత ఆ ఊసే లేదు. ఎస్‌సీలపై కమ్యూనిస్టులకు ఉన్న అభిమానం ఎప్పుడో రుజువైంది. ఆ పార్టీ జెండా 75 ఏళ్లకు పైగా ఆ వర్గం మోసింది. కానీ పార్టీ జవసత్వాలన్నీ ఉడిగిన తరువాత గానీ దళితుడికి అగ్ర నాయకత్వం రాలేదు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీల పంచన చేరి రెండు మూడు స్థానాలు దేబిరించే పరిస్థితికి రెండు వామపక్షాలు చేరాయి.

బీఆర్ఎస్‌కు ఎప్పుడు ఎదురుగాలి వీచినా ఆ పార్టీ నాయకులు ప్రాంతీయ తత్త్వాన్ని రెచ్చగొట్టడానికి అస్త్రాలు బయటకు తీస్తూ ఉంటారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కూడా బలమైన పోటీ ఇస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ ద్రోహులు అంటూ ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నం ప్రారంభిం చింది. దేశాన్ని తాము తప్ప వేరొకరు పాలించడం సరికాదన్న భావన కాంగ్రెస్ లో కరుడగట్టుకుని ఉంటుంది. అలాగే తెలంగాణను తాము తప్ప వేరొకరు పాలించరాదన్నదే బీఆర్ఎస్ అగ్రనేతల విశ్వాసం. అక్కడ కాంగ్రెస్ అంటే నెహ్రూ –గాంధీ కుటుంబం. ఇక్కడ బీఆర్ఎస్ అంటే కల్వకుంట్ల కుటుంబమే. కాళేశ్వరం, మేడిగడ్డ జలవనరుల పథకాల మీద అంత రగడ జరుగుతున్నా వాటి గురించి కనీసం ప్రస్తావించకపోవడం, ప్రజలను మరచిపోయేటట్టు చేయడం ఆ పార్టీకే చెల్లింది. ఆ రెండు కుంగిపోయి ప్రమాదం అంచున ఉన్న సంగతి అసలు ఈ ఎన్నికలలో ఒక అంశం కావలసి ఉన్నా, అలా జరగలేదు. ఎన్నికలు రాగానే పక్క రాష్ట్రాల నుంచి, ఢిల్లీ నుంచి గుంపులు గుంపులుగా వస్తుంటారని బీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. అప్రజాస్వామికం కూడా. బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లి వస్తున్నారు. దీనిని ఎలా చూడాలో ఆ పార్టీ






సూర్యాపేట జనగర్జన సభ

నాయకులే చెబితే బావుంటుంది.

ఈ ఎన్నికలకు మరొక ప్రత్యేకత ఉభయ కమ్యూనిస్టు పార్టీల వైఖరి. నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్న రీతిని వదలలేదు కామ్రేడ్లు. కొద్దికాలం క్రితమే జరిగిన మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలలో గులాబీ దళానికి మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టులు ఈసారి కేసీఆర్ దయకు నోచుకోలేకపోయారు. సంవత్సరం నిండ కుండానే గులాబీదళాధిపతికి ఎర్రజెండాల మీద మొహం మొత్తింది. ఈసారి కాంగ్రెస్ శిబిరం దగ్గర తమ అదృష్టాన్ని పరీక్షించుకుందామనుకున్న క్రామేడ్లకు పాక్షిక భిక్షే దొరికింది. సీపీఎంను పక్కన పెట్టి, సీపీఐతో కలసి వెళ్లడానికి కాంగ్రెస్ అంతిమంగా నిర్ణయించుకుంది. ఈ ఇద్దరు మొదట కాంగ్రెస్ ముందు నిలబడి మొదట 19 నుంచి మొదలు పెట్టి చివరికి తలా రెండు సీట్లు ధర్మం చేయమని దేబరించారు. కొసరుగా భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీట్లు కూడా దయ చేయించమని కోరారు. కాంగ్రెస్ తాత్సారం చేసింది. ఆఖరికి సీపీఎం ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. సీపీఐ కాంగ్రెస్‌తోనే ప్రయాణించాలని నిర్ణయించింది. సీపీఎం విడిగా పోటీ చేస్తేనే కాంగ్రెస్ లాభమని టీపీసీసీ విశ్లేషించు కుందని వినికిడి. ఈ విషయాన్నే సీపీఎం తెలంగాణ నాయకుడు తమ్మినేని వీరభద్రం ఒక తెలుగు దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. తాను అనుకున్నట్టే ఇప్పుడు 19 స్థానాలలో సీపీఎం పోటీ చేస్తున్నది. దాయాదికి మిగి లిన చోట్ల మద్దతు ఉ ండదు గాని, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు పోటీ చేస్తున్న కొత్తగూడెంలో మాత్రం(కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నప్పటికీ) సీపీఎం మద్దతు ఇస్తుందంట. మిగిలిన చోట్ల కాంగ్రెస్‌ను శత్రువుగానే చూస్తుందన్న మాట. కానీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కొత్తగూడెం నుంచి పోటీ చేయ రాదని అదే పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు తేల్చి పారేశారు. అది పార్టీ అంతర్గతం అనుకోండి! ఒక విదూషకుడికి ఏ మాత్రం తీసిపోని సీపీఐ సీనియర్ నాయకుడు కె. నారాయణకు ఇప్పుడు బీఆర్ఎస్ మూలాలు ఢిల్లీలో ఉన్నాయని హఠాత్తుగా జ్ఞానోదయమయింది. లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేస్తారన్న మాట రాగానే బీఆర్ఎస్ వెళ్లి బీజేపీని శరణువేడిందని అన్నారాయన. కాబట్టి ఇప్పుడు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది బీజేపీకి వేసినట్టేనని ఆయన తేల్చి పారేశారు. అసలు కల్వకుంట్ల కుటుంబానికి వాటాలు లేకుండా ఒక ప్రాజెక్టు కూడా అనుమతి పొందదం లేదని అన్నారు. నిజానికి మునుగోడు ఉప ఎన్నిక సమయానికే కాళేశ్వరం మీద ఆరోపణలు తారస్థాయికి చేరాయి. అలాగే ఫామ్ హౌస్ గురించి చెప్పిన మాట కూడా ఇలాంటిదే. 15 ఎకరాల సీఎం ఫామ్‌హౌస్ ఇప్పుడు రెండువందల ఎకరాలకు చేరిందని నారాయణ ప్రకటించడం హాస్యాస్పదం.

కేసీఆర్ పొత్తును నిరాకరించిన మరుక్షణమే కమ్యూనిస్టుల మాటమారింది. ఏ రోటి దగ్గర ఆ పాట పాడగలిగే ప్రతిభ వారి సొంతం కాబట్టి, అప్పుడు పడ తిట్టిన కాంగ్రెస్‌తో ఇప్పుడు ఎందుకు అంటకాగవలసి వచ్చిందో తాత్వికతకు పడికట్టు పదాలు అద్ది మరీ చెప్పారు. మొన్నటి మునుగోడు ఎన్నికలలో బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడిస్తాం అన్నారు కామ్రేడ్లు. ఇప్పుడు బీఆర్ఎస్‌ను ఓడిస్తాం అంటున్నారు. నిజానికి కాంగ్రెస్ ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు రెండేసి స్థానాల వంతున ఇవ్వడానికి అంగీకరించింది. అయితే మేం ఇచ్చిన స్థానాలు మాత్రమే తీసుకోండని షరతు విధించింది. పెట్టేవాడి చేయి పైనే ఉంటుంది మరి! ఇక్కడే విభేదాలు వచ్చాయి. మునుగోడు ఎన్నికలవేళ ఈ రెండు పార్టీలు చెప్పిన మాటలు ఇప్పుడు గుర్తు చేసుకుంటే ఎవరైనా ముక్కున వేలేసుకుంటారు. ఇంతకీ సీపీఎం, సీపీఐ అయినా కలసి పోటీ చేస్తున్నాయా? అదీ లేదు. కానీ కమ్యూనిస్టుల ఐక్య తకు తాము కట్టుబడే ఉన్నామని తమ్మినేని మరొక్కమారు విసుగులేకుండా ప్రకటించారు.


తెలుగుదేశం తెలంగాణ శాఖ ఈ ఎన్నికలలో పోటీ చేయడంలేదని ప్రకటించి తన బలాన్ని తానే ఇంకాస్త తగ్గించుకుంటున్నది. పార్టీ జాతీయ అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి చంద్రబాబునాయుడు, లోకేశ్ తెలుగుదేశం ఈసారి పోటీ చేయడం లేదని ప్రకటించారు. దీనితో ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పదవికి రాజీనామా చేశారు. గులాబీ కండువా కప్పుకున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో కలసి ప్రయాణిస్తానని ఇదివరకే చెప్పిన జనసేన పార్టీ ఈ ఎన్నికలలో తెలంగాణలో బీజేపీతో కలసి పోటీ చేస్తున్నది. ఎనిమిది సీట్లు బీజేపీ కేటాయించింది. ఇక్కడ తెలుగుదేశం పోటీలో లేదు కాబట్టి పవన్ కల్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారా? అది త్వరలోనే తేలుతుంది. కాంగ్రెస్‌తో కుమ్మక్కయి తెలుగుదేశం ఎన్నికలకు దూరంగా ఉందని కొందరు తెలుగుదేశం కార్యకర్తలు ఆరోపించడం కొసమెరుపు. దీని మీద పవన్ కల్యాణ్ ఎలా స్పందిస్తారో చూడాల్సిందే. స్వరాష్ట్రంలో సర్వేలు, బీజేపీతో జత కట్టాలన్న కోరిక, దానికి బీజేపీ నుంచి సంకేతాలు రాకపోవడం ఇవన్నీ చూస్తే తెలుగుదేశం ఒక అసాధారణ సందిగ్ధంలో మునిగి ఉన్న వాస్తవం అర్థమవుతుంది. రెండుమూడేళ్లు ఎంతో హడావిడి చేసిన వైఎస్ షర్మిల కూడా ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్టు ప్రకటించారు. అయితే ఆమె తన బీఆర్ఎస్ వ్యతిరేక వైఖరిని వీడలేదని అర్థమ వుతుంది. కానీ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బీఎస్పీ బరిలోకి దిగింది. పోటీ మాత్రం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే ఉంటుందన్నది వాస్తవం. హైదరాబాద్ పాత నగరంలో ఎంఐఎం బలంగా ఉన్నప్పటికీ టిక్కెట్ల విషయంలో కొంత గందరగోళం ఏర్పడింది. ఆ పార్టీ ఎన్ని సీట్లు గెలిచినా అవన్నీ బీఆర్ఎస్ ఖాతా కిందకే వస్తాయి.

– జాగృతి డెస్క్


దేశం కోసం ధర్మం కోసం
కమలం పువ్వు గుర్తుకే ఓటేద్దాం!
బిజెపి అభ్యర్థి ని గెలిపిద్దాం!
పేదలకు
ఉచిత విద్య, వైద్యం
అందించడం బిజెపి లక్ష్యం
VOTE
FOR BJP
కమలం పువ్వు గుర్తుకే
మన ఓటు
పోలింగ్ తేది. 30-11-2023
కూన శ్రీశైలం గౌడ్ – కుత్బుల్లాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి
భారతీయ జనతా పార్టీ – కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

# దేశాన్ని కుదిపేస్తున్న రాజకీయ అవినీతి

**ప్రస్తుతం దేశంలో మూడు ప్రధాన సంఘటనలు అందరిలో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మొదటిది ఛత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి భూపేష్ భగెల్‌పై మహాదేవ్ బెట్టింగ్ యాప్‌నకు సంబంధించిన ఆరోపణలు కాగా, లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారణకు ఈడీ ఆదేశించడం, దాన్ని ఆయన తిరస్కరించడం రెండో ప్రధాన అంశం. ఇక మూడవది తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై పార్లమెంటరీ నైతిక విలువల (ఎథిక్స్) కమిటీ ఇచ్చిన నివేదిక! వీటిల్లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణల టైమింగ్ ఇక్కడ ముఖ్యం.**



భూపేష్ భగెల్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు ఈ ఆరోపణలకు సంబంధించిన వీడియో విడుదల కావడం రాజకీయాలను కుదిపేసింది. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్సే తిరిగి అధికారంలోకి వస్తుందని సర్వేలు చెబుతున్న తరుణంలో బీజేపీ విడుదల చేసిన వీడియో, ముఖ్యమంత్రి భూపేష్ భగెల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడమే కాదు, ఆయన్ను డిఫెన్స్‌లో పడేసిందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఇది ఎన్నికలపై ఎంతమేర ప్రభావం చూపిందనేది ఫలితాలే వెల్లడిస్తాయి. ఇక అవినీతి వ్యతిరేక పోరాటమే తమ లక్ష్యమని ఘోషించే అరవింద్ కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈడీ విచారణకు ఎందుకు నిరాకరించారన్నది ఇక్కడ ప్రధాన ప్రశ్న. విచారణలో తాను సచ్ఛీలుడనని నిరూపించుకొని, బీజేపీని ధైర్యంగా ఎదుర్కొనవచ్చు కదా? అన్న ప్రశ్నకు ప్రస్తుతం సమాధానం లేనప్పటికీ, బీజేపీ–ఏఏపీల మధ్య జరుగుతున్న ఈ పోరు ఏ దరికి చేరుతుందో చెప్పడం కష్టం. ఇక మూడవది తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై వచ్చిన ఆరోపణలపై ఆమె నిర్లక్ష్యంగా స్పందించిన తీరు ఎవరి మెప్పును పొందలేదు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు ఒక పారిశ్రామికవేత్త నుంచి డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలు నిజం కావడం, నిజమైన ప్రజాస్వామ్యవాదులు తలదించుకోవాల్సిన అంశం. ఇప్పటికీ ఆమెలో పశ్చాత్తాపం మాట అట్లా ఉంచితే, అదే నిర్లక్ష్యం, అదే అహంకార ధోరణి కొనసాగడం దిగజారిన రాజకీయ నైతిక విలువలకు పరాకాష్ట!



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

**ఛత్తీస్‌గఢ్‌లో దుమారం**

హై ప్రొఫైల్ స్కాండల్‌కు సంబంధించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో పెను దుమారం రేపుతోంది. రాష్ట్రంలో తొలి,రెండవ దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 7, 17వ తేదీల్లో జరిగాయి. ఈ బెట్టింగ్ యాప్ కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ భగెల్ ఎదుర్కొంటున్న ఆరోపణలు, రెండు విడతలుగా రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయావకాశాలను కొంతమేర దెబ్బతీస్తాయనడంతో ఎంతమాత్రం సందేహం లేదు. ఈడీ విడుదల చేసిన ఈ మెయిల్ ప్రకటన ప్రకారం, మహాదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు ముఖ్యమంత్రి భూపేష్ భగెల్‌కు రూ. 508 కోట్లు లంచంగా చెల్లించగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఖర్చుకోసం ఉపయోగించాల్సిన రూ. 5.39కోట్లను రాయ్‌పూర్‌లోని ఒక హోటల్ నుంచి సీజ్ చేసినట్లు ఈడీ పేర్కొంది. మహాదేవ్ యాప్ నిర్వాహకులు అసీమ్‌దాస్ అనే కొరియర్ ద్వారా ఇంత పెద్ద మొత్తంలో నగదును ఛత్తీస్‌గఢ్‌కు తరలిస్తుండగా తాము పట్టుకున్నామ తెలిపింది. తమ సోదాల సందర్భంగా అరెస్టయిన కొరియర్‌ను, ఇంత పెద్దమొత్తంలో నగదును చెల్లింపులు జరపడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి ప్రత్యేకంగా పంపారని, ఎన్నికల ఖర్చుల కోసం 'భగెల్' అనే రాజకీయనేతకు చెల్లించేందుకు ఈ మొత్తాన్ని తీసుకెళుతున్నట్టు అసిమ్ దాస్ అంగీకరించాడని కూడా ఈడీ స్పష్టం చేసింది. 2022 జులై నుంచి అమల్లోకి వచ్చిన మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద మహాదేవ్ బెట్టింగ్ యాప్‌పై ఈడీ

విచారణ మొదలుపెట్టింది. రణబీర్ కపూర్ వంటి సినీ నటులను కూడా ఈడీ విచారణకు పిలిచిన క్రమంలో ముఖ్యమంత్రి భూపేష్ భగెల్ పేరు వెలుగులోకి వచ్చింది. నిజానికి ఆన్‌లైన్ బెట్టింగ్ వేదిక అయిన ఇందులో పోకర్, కార్డ్ గేమ్స్, బ్యాడ్మింటన్, టెన్నిస్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు యదేచ్ఛగా కొనసాగుతాయి. ఇదిలావుండగా మహాదేవ్ బెట్టింగ్ యాప్‌తో పాటు మరో 21 యాప్‌లను ప్రభుత్వం నిషేధించినట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ప్రకటించడం కొసమెరుపు!

**శుభమ్ సోనీ వీడియో**

ఇదిలావుండగా మహాదేవ్ బెట్టింగ్ యాప్‌నకు అధినేతగా చెప్పుకుంటున్న శుభమ్ సోని, తాను విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ, సౌరభ్ చంద్రార్కర్, రవిఉప్పల్‌లు దీనికి సలహాదార్లుగా పనిచేస్తున్నారన్నారు. 'సౌరభ్ చంద్రాకర్ గతంలో ఫ్రూట్ జ్యూస్ వ్యాపారి. రవి ఉప్పల్‌కు సహచరుడు.


శుభమ్ సోని

వీరిద్దరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని' ఈడీ ఆరోపిస్తోంది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వినోద్‌వర్మ తనకు, భూపేష్ భగల్‌కు మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారని శుభమ్ సోని తన వీడియోలో ఆరోపించారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్‌నకు తానే అధినేతనని, 2021లో దీన్ని నెలకొల్పానని ఇందుకు సంబంధించిన రుజువులు పేపర్ రూపంలో ఉన్నాయని కూడా స్పష్టం చేశాడు. తాను భిలాయ్‌లో చిన్నస్థాయిలో ప్రారంభించిన ఈ గాంబ్లింగ్ బిజినెస్ లాభాలతో నడుస్తోందని, దీంతో ప్రజల దృష్టిలో పడటంతో, క్రమంగా తన స్నేహితులు ఇబ్బందుల్లో పడటం మొదలైందన్నాడు. ఈ నేపథ్యంలో రక్షణ కోసం తాను వినోద్ వర్మకు నెలకు రూ.10 లక్షలు చెల్లిస్తూ వస్తున్నానని కూడా ఆ వీడియోలో పేర్కొన్నాడు. అయితే తన స్నేహితులు మళ్లీ ఇబ్బందుల్లో పడటంతో తాను ముఖ్యమంత్రి భూపేష్ భగల్‌ను కలవగా, వ్యాపారాన్ని యు.ఎ.ఇ.కి విస్తరించాలని ఇచ్చిన సలహా మేరకు తాను దుబాయ్ వెళ్లి, అక్కడ నిర్మాణ రంగంలో ఉన్న భిలాయ్‌కి చెందిన ఇద్దరిని భాగస్వాములను చేసుకున్నానన్నాడు. ఒకపక్క యు.ఎ.ఇ.లో తమ వ్యాపారం లాభాలతో నడుస్తుండగానే, భిలాయ్‌లో తన అనుచరుల అరెస్ట్‌లు మాత్రం ఆగలేదన్నాడు. అప్పుడు తాను ఛత్తీస్‌గఢ్‌కు వచ్చి అప్పటి ఎస్.పి. ప్రశాంత్ అగర్వాల్‌ను కలిసిన తర్వాత తాను ముఖ్యమంత్రిని ఫోన్‌లో సంప్రదించినప్పుడు, ఆయన రూ.508కోట్లు కావాలని కోరారని ఆరోపించారు. ఈ మొత్తంతో పాటు, ప్రశాంత్‌జీ చెప్పిన విధంగా చేశానని కూడా ఆయన చెప్పాడు. అయినప్పటికీ తనకు సమస్యలు కొనసాగుతుండటంతో, వీటి నుంచి బయట పడేందుకు తాను భారత్‌కు వచ్చినట్టు తెలిపాడు. అసిమ్‌దాస్ అనే కొరియర్‌ను రూ.5.39కోట్ల నగదుతో సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన తర్వాత ఈ ఆరోపణలతో కూడిన వీడియో


మహువా మొయిత్రా

బయటకు రావడం గమనార్హం.

**'ఇదంతా బీజేపీ కుట్ర'**

ఈ కేసులో ఈడీ అరెస్ట్ చేసిన అసిమ్‌దాస్ బీజేపీకి సన్నిహితుడని, ఈ సందర్భంగా సీజ్ చేసిన వాహనం కూడా ఆ పార్టీ వ్యక్తిదేనని భూపేష్ భగెల్ ఆరోపిస్తూ, కేవలం ఎన్నికల్లో తనను అప్రతిష్ట పాలు చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఈడీ అస్త్రాన్ని ప్రయోగించిందని ఆరోపించారు. "బీజేపీ వీడియోను, ఈడీ ఒక పత్రికా ప్రకటన విడుదల చేయడాన్ని చూస్తుంటే ఈ రెండింటికి సన్నిహిత సంబంధాలున్నాయన్నది స్పష్టమవుతోంది" అని భూపేష్ భగెల్ వ్యాఖ్యానించారు. అనుమానిత ఆన్‌లైన్ బ్యాంక్ ఖాతాలను తక్షణమే ఫ్రీజ్ చేయాలని కూడా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సహా విపక్షాలు ఈ అవినీతి వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన సమయాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఓటమి భయంతోనే బీజేపీ ఈ విధమైన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించాయి. ప్రాథమిక విచారణ లేకుండా ముఖ్యమంత్రి పేరును ఏ విధంగా ప్రకట స్తారంటూ విరుచుకుపడ్డాయి. ఇదే సమయంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ కుమారుడిపై చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆరు నిమిషాల నిడివి కలిగిన వీడియోను కాంగ్రెస్ విడుదల చేసి, దీనిపై ఈడీ తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో తొలిదశ పోలింగ్‌కు కేవలం నాలుగు రోజుల సమయం ఉన్న తరుణంలో ఈడీ రూ.508 కోట్ల అవినీతి కేసులో ముఖ్యమంత్రి భూపేష్ భగల్ పేరును కావాలనే పేర్కొనడంలో కుట్ర ఉందని కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనికేషన్ వింగ్ ప్రెసిడెంట్ సుషి ఆనంద్ శుక్లా.. 'ఇదంతా బీజేపీ కుట్రలో భాగం' అంటూ చేస్తున్న ఆరోపణలు, వీడియో దెబ్బకు వెలవెల బోతున్నాయి. మహాదేవ్ బెట్టింగ్ యాప్ వ్యవహారం ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీకి ఒక అస్త్రంలా మారగా, తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సర్వశక్తులను ఒడ్డాల్సి వస్తోంది.

ఈ యాప్‌కి సంబంధించిన తాజా వీడియో బీజేపీకి పెద్ద అస్త్రాన్నివ్వడమే కాదు, ఒక్కసారిగా ముఖ్యమంత్రి భూపేష్ భగెల్‌ను స్వీయరక్షణలోకి పడేసింది. భూపేష్ భగెల్ , కమల్‌నాథ్, అశోక్ గెహ్లోట్‌లు కాంగ్రెస్‌కు కలెక్షన్ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి. నడ్డా ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా సరిగ్గా ఇటువంటి ప్రకటన చేసిన తర్వాత నడ్డా ఈ విధంగా ఆరోపణలు చేయడం గమనార్హం. బీజేపి ఫైర్ బ్రాండ్ స్మృతి ఇరానీ కూడా కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు వర్సెస్ బీజేపీ పరస్పర ఆరోపణల యుద్ధం కొనసాగుతోంది.

**మహువా మొయిత్రా**

లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త హీరానందానీ నుంచి తృణమూల్ కాంగ్రెస్ ఎం.పి.మహువా మొయిత్రా డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపిన 15 మందితో కూడిన ఎథిక్స్ కమిటీ, ఆమె చర్యలు అత్యంత అభ్యంతరకం మైనవి, అనైతికమైనవి, హేయమైనవి, నేరపూరిత మైనవని పేర్కొంటూ ఎం.పి.పై కఠిన చర్యలు తీసు కోవాలని సిఫారసు చేసింది. అంతేకాదు ఆమెను ఎంపీగా కొనసాగించరాదని, ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని నైతిక విలువల కమిటీ సిఫారసు చేయడం తాజా పరిణామం. అంతకుముందు కమిటీ విచారణకు హాజరైన మొయిత్రా, ఛైర్మన్ తనను

అభ్యంతరకరమైన ప్రశ్నలు అడిగారంటూ విచారణను వాకౌట్ చేశారు. ఆమె ఆరోపణలను కమిటీ తిప్పి కొట్టడమే కాదు, ఆమె వ్యవహారశైలిపై న్యాయ, సంస్థాగత కాలపరిమితితో దర్యాప్తు చేపట్టాలని భారత ప్రభుత్వం కోరింది. నిజానికి ఈ నివేదికలోని అంశాలను పరిశీలించి ఆమోదించ డానికి నవంబర్ 9న లోక్‌సభ ప్రత్యేక సమావేశం జరపాలని కమిటీ నిర్ణయించినప్పటికీ, 500 పేజీలతో కూడిన కమిటీ నివేదిక వివరాలను నవంబర్ 8న ఒక వార్తాసంస్థ వెలుగులోకి తేవడంతో ప్రపంచానికి తెలిసింది. ఈ నివేదికను లోక్‌సభ శీతకాల సమావేశాల సందర్భంగా స్పీకర్‌కు సమర్పించనున్నారు. ఒకవేళ అదే జరిగితే కమిటీలోని విపక్ష సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి (కాంగ్రెస్), కున్వర్ దానిష్ అలీ (బీఎస్పీ)లు దీన్ని విభేదిస్తూ నోట్ ఇచ్చే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఒకవేళ అదే నిజమైతే కాంగ్రెస్ నైజం ఏంటో మరోసారి స్పష్టం కాగలదు. దీనిపై లోక్‌సభలో చర్చలు జరిపి తర్వాతి చర్యలు తీసుకుంటారు.

ఇదిలావుండగా మహువా మొయిత్రాపై తానుచేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తునకు లోక్‌పాల్ ఆదేశించిందని బీజేపీ ఎం.పి. నిశికాంత్ దూబే వెల్లడించడం మరో తాజా పరిణామం. "జాతి భద్రతను పణంగా పెట్టిన అవినీతి వ్యవహారంలో మొయిత్రాపై సి.బి.ఐ. దర్యాప్తునకు ఈరోజు లోక్‌పాల్ ఆదేశించింది" అని దూబే 'ఎక్స్'లో తెలిపారు. అయితే లోక్‌పాల్ నుంచి ఎటువంటి అధికార ప్రకటన వెలువడలేదు. దీనిపై మొయిత్రా స్పందిస్తూ సి.బి.ఐ. ముందుగా ఆదానీ గ్రూపుపై వచ్చిన బొగ్గు అవినీతి వ్యవహారంపై దర్యాప్తు జరపాలని కోరడం ఆమె నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం.

**కేజ్రీవాల్ ఉదంతం**

మనీలాండరింగ్ కేసులో నవంబర్ 2న విచారణకు హాజరు కావాలని ఈడీ, ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేయడంతో బీజేపీ, ఏఏపీల మధ్య పరస్పర విమర్శల దాడులు పరాకాష్టకు చేరుకున్నాయి. కేవలం తమ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలన్న కక్షతోనే బీజేపీ ఈ విధంగా చేస్తున్నదని ఏఏపీ తీవ్రంగా విమర్శించగా, లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్రధారి అయిన కేజ్రీవాల్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ ప్రతి విమర్శలకు దిగింది. ఏఏపీకి చెందిన ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్, అతీష్‌లు విలేకర్లతో మాట్లాడుతూ, భారత ప్రభుత్వం, ఢిల్లీ, పంజాబ్‌ల్లో ఏఏపీ సమర్థ పాలన చూసి బీజేపీ భయపడుతోందని, అందువల్లనే కేజ్రీవాల్‌ను ఏదో విధంగా జైలుకు పంపి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నదంటూ ఆరోపించారు. 'సమన్లలో స్పష్టత లేదు. సాక్షిగా లేదా అనుమానితుడిగా విచారణకు హాజరుకావాలని పేర్కొనకపోవడంతో ఈ విచారణకు హాజరు కావడంలేద'ని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అదీకాకుండా తనను ముఖ్యమంత్రి లేదా పార్టీ నేషనల్ కన్వీనర్...ఏ హోదాలో విచారణకు రమ్మని పిలిచారంటూ ఆయన ప్రశ్నించారు. ఇదిలావుండగా న్యాయనిపుణుల ప్రకారం ఇ.డి. సమన్లను మూడుసార్లు తిరస్కరిం చవచ్చు. ఆ తర్వాత ఈడీ నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసి, నిర్ణీత తేదీన కోర్టుకు హాజరు కావాలని కోరవచ్చు. అప్పటికీ కేజ్రీవాల్ ఖాతరు చేయకపోతే అరెస్ట్ చేయవచ్చు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయని సి.బి.ఐ, ఈడీ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ లిక్కర్ విధానాన్ని ఏఏపీ ప్రభుత్వం 2021లో ఢిల్లీలో అమలు చేసి, ఏడాది కాలంలోనే దాన్ని ఉపసంహరించుకుంది. లిక్కర్ డీలర్‌షిప్‌ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, పెద్ద మొత్తంలో అక్రమంగా సేకరించిన మొత్తాన్ని ఎన్నికల్లో ఖర్చు కోసం వినియోగించారన్నది దర్యాప్తు సంస్థల ఆరోపణ. ఏఏపీ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు ఈ కేసులో ఇప్పటికే అరెస్టయ్యారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో సి.బి.ఐ. కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటల పాటు విచారించింది. ఇది కేవలం తన పార్టీని దెబ్బతీయ డానికి చేసిన కుట్రగా కేజ్రీవాల్ ఆరోపించారు. అప్పటికే ఢిల్లీ, పంజాబ్‌ల్లో అధికారంలో ఉన్న ఏఏపీ, గోవాలో పాగా వేయాలని చూస్తున్న సమయం అది. ★

## ఖుదీరాం బోస్ చిత్ర బృందాన్ని అభినందించిన సునీల్ అంబేకర్



**చి**రు ప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదీరామ్ బోస్. అతని బయోపిక్‌ను విద్యాసాగర్ రాజు దర్శకత్వంలో విజయ్ జాగర్లమూడి నిర్మించారు. నిర్మాత తనయుడు రాకేశ్ జాగర్లమూడి టైటిల్ రోల్ ప్లే చేసిన ఖుదీరామ్ బోస్ చిత్రంలో వివేక్ ఒబెరాయ్, అతుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీ విశ్వనాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఐదు భాషలలో రూపుదిద్దుకున్న ఈ సినిమా పోస్టర్‌ను గతంలో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆవిష్కరించి చిత్ర బృంద ప్రయత్నాన్ని అభినందించారు. విజయవంతంగా షూటింగ్‌ను పూర్తి చేసుకున్న సినిమా గత యేడాది గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) లో ప్రదర్శితమైంది. అలానే పార్లమెంట్ సభ్యులూ ఈ చిత్రాన్ని చూసి అభినందించారు.

నవంబర్ 14వ తేదీ ఖుదీరాం బోస్ సినిమాను రామానాయుడు స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. దీనికి ఆర్.ఎస్.ఎస్. అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ హాజరయ్యారు. ప్రదర్శన అనంతరం చిత్ర నిర్మాత విజయ్ జాగర్లమూడి మాట్లాడుతూ 'దేశభక్తిని ప్రేరేపించే తమ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి పంపిణీదారులు ముందుకు రాలేదని, అందుకే 'ప్లే మీ' ఓటీటీలో స్ట్రీమింగ్ చేశామని, వంద రూపాయలు చెల్లించి, దీనిని చూడవచ్చని తెలిపారు. ఆర్.ఎస్.ఎస్. అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ మాట్లాడుతూ 'ఖుదీరామ్ బోస్ పేరే ఎంతో ప్రేరణాదాయకం. ఆయన బయోపిక్‌ను చిత్తశుద్ధితో తెరకెక్కించిన విజయ్, విద్యాసాగర్‌లకు నా ప్రత్యేక అభినందనలు. ఖుదీరామ్ బోస్ పాత్రను రాకేశ్ ఎంతో చక్కగా పోషించాడు. ఈ చిత్ర నిర్మాత మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే విధంగా ప్రతి ఒక్కరూ ఓటీటీలో ఈ సినిమాను చూసి ప్రోత్సహించాలి' అని అన్నారు. ఆర్.ఎస్.ఎస్. ప్రచారకులతో పాటు వివిధ విభాగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ సినిమాను వీక్షించి, చిత్ర బృందాన్ని అభినందించారు. ★

**పాముకి పాలుపోసి పెంచితే అది మనను కూడా కాటేస్తుందన్న విషయం తెలిసీ తెహ్రిక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్ (టిటిపి) పుష్టిగా పెరిగేందుకు దోహదం చేసిన పాకిస్థాన్ నేడు అది చిమ్ముతున్న విషాన్ని తట్టుకోలేక అల్లాడిపోతున్నది. దాని కార్యకలాపాలను నియంత్రించమంటూ పొరుగుదేశంలో అధికారంలో ఉన్న తమ తాలిబన్ సోదరులను కోరినప్పటికీ, వారు అది మీ అంతర్గత సమస్య అంటూ స్పష్టం చేయడంతో ఆగ్రహించిన పాక్ ఒక అమానవీయ ఘట్టానికి తెరలేపింది. వాస్తవానికి వారి మధ్య ప్రపంచమంతా భావించేంత సన్నిహిత సంబంధాలు లేవు. మతం ఆధారంగా పాకిస్తానీయులు తాలిబన్లు తమ సోదరులని భావించినప్పటికీ, ఆ సోదరభావం కొన్ని విషయాలకే పరిమితమంటూ ఎప్పటికప్పుడు తాలిబన్ వారికి తెలియచెప్తూనే ఉన్నది. ఎందుకంటే, ఇరు దేశాల మధ్య ఉన్న సరిహద్దు రేఖ అయిన డ్యురాండ్ లైన్ అస్తిత్వాన్ని ఇతర ప్రభుత్వాలు సరే తాలిబన్ సైతం గుర్తించదు. అందుకు కారణం, ఆ రేఖను పష్తూన్ తెగలు నివసించే ప్రాంతంలో నిట్టనిలువుగా గీయడం.**

ప్రస్తుతం దేశంలో టిటిపి ఆధ్వర్యంలో జరుగుతున్న దాడులకు పాక్ ఆగ్రహించింది. పాకిస్తాన్ భద్రతా దళాలపైనే కాదు, వారు పెంచి పోషించి, ముద్దుగా సాకుతున్న తీవ్రవాద సంస్థలకు సంబంధించిన కీలక వ్యక్తులు కూడా గుర్తు తెలియని వారి చేతిలో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనితో సహనం కోల్పోయిన పాక్ తమ దేశంలో నివసిస్తున్న ఆఫ్గన్ శరణార్థుల హస్తం ఇందులో ఉందంటూ తిరిగి వారి దేశానికి పంపిస్తున్నామంటూ ప్రకటించడమే కాదు, తక్షణమే దానిని నిర్దాక్షిణ్యంగా అమలులో పెట్టింది. దీనిపై తాలిబన్లు స్పందించారు కానీ వారు ఆశించిన రీతిలో కాదు. వారు ఇందుకు మీరే మూల్యం చెల్లిస్తారంటూ హెచ్చరించారు. ప్రస్తుతం వారిని ఆఫ్గన్లు తమ దేశంలోకి అనుమతించక పోవడంతో వారు రెండు దేశాల మధ్య సరిహద్దులలో దయనీయమైన స్థితిలోఉన్నారు.

పాక్ తమ దేశంలో నుంచి వెళ్లగొట్టిన లక్షలాదిమంది ఆఫ్గన్లకు ఈ శీతాకాలంలో ఆవాసం కల్పించడమంటే తాలిబన్లకు తక్షణమే సాధ్యమయ్యే విషయం కాదు. కొండ ప్రదేశమైన ఆఫ్గన్‌లో శీతాకాలంలో చలి మైనస్ డిగ్రీలలోకి వెళ్లిపోతుంది. ఈ చలికి తట్టుకోలేక మనుషులు మరణించడం కూడా కద్దు. ఈ నేపథ్యంలో నవంబర్ నెలలో పాకిస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం నిస్సందేహంగా అమానవీయం. రెండు మూడు తరాలుగా పాక్‌లో నివసిస్తున్న వారిని, చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉన్నవారినీ కూడా తిప్పి పంపు తుండడంతో అమాయక ఆఫ్గన్లు అల్లాడి పోతున్నారు. తిప్పి పంపే ప్రక్రియ ప్రారంభమైన తర్వాత టిటిపి దాడులు పెరగడంతో పాక్ ఉగ్రంగా స్పందించింది. తాము తాలిబాన్ ప్రభుత్వానికి తమ గుర్తింపును ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. చిత్రమేమిటంటే, పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఉన్నది ఆపద్ధర్మ ప్రభుత్వం. సాధారణంగా ఆపద్ధర్మ ప్రభుత్వాలకు ఇంతటి భారీ నిర్ణయాలు తీసుకునే అవకాశముండదు. కారణం, వారు స్వయంగా మెజారిటీ కలిగినవారు కాకపోవడం. కానీ, పాకిస్తాన్ తాత్కాలిక ప్రధాని అన్వరుల్ హక్ కాకడ్ మాత్రం అంతర్జాతీయ పరిణామాలకు దారి తీయగల నిర్ణయాలను ప్రకటించేస్తున్నారు.

వాస్తవానికి, ఆఫ్గన్ శరణార్థులు కేవలం పాకిస్తాన్‌లో మాత్రమే లేరు. వారు పాక్ తర్వాత అత్యధిక సంఖ్యలో ఇరాన్‌లో, తర్వాత తజకిస్తాన్, టర్కీ, ఉజ్బె కిస్తాన్‌లో కూడా ఉన్నారు. వారి పరిస్థితి కూడా అత్యంత దయనీయం. ఇందుకు తోడుగా, ప్రతిదేశంలోనూ వీరికి పరిమిత హక్కులు, కనీస లాభాలు తప్ప పౌరసత్వానికి స్పష్టమైన మార్గం లేదు.

సౌదీ నిధులతో పాకిస్తాన్‌లోని మదరసాలలో విద్యనార్జించినవారు తాలిబన్. ఈ సంస్థను 1990వ

# తాలిబన్‌ను

దశకం మధ్యలో ఒంటికంటి ముల్లా మహ్మద్ ఒమర్ కాందహార్‌లో స్థాపించాడు. పాకిస్తాన్ వీరిని పెంచి పోషించడంలో కీలక పాత్రను పోషించింది. ముఖ్యంగా, 1980వ దశకంలో సోవియట్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడేందుకు తన శిక్షణా శిబిరాలు ఒకదానిలో మొల్లా ఒమర్‌కు శిక్షణను ఇచ్చింది. ఆ సంస్థ నాయకత్వానికి సురక్షితమైన ఆశ్రయాన్ని కల్పించడమే కాదు, సైనిక, దౌత్యపరమైన అంశాలపైనా, నిధుల సేకరణపైనా సలహాల నిస్తుండేది. అందుకే, తాలిబన్‌పై పాకిస్తాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్‌ఐ)కు ఉన్నంత పట్టు మరే సంస్థకు, దేశానికీ లేదు. అయితే, తాలిబన్ మాత్రం ఐఎస్‌ఐకు పూర్తిగా లొంగలేదు. 1990వ దశకం చివర్లో ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వాన్ని తాలిబన్లు ఏర్పాటు చేసినప్పుడు, దానిని చట్టబద్ధమైన దానిగా గుర్తించిన మూడు దేశాలలో పాక్ కూడా ఒకటి కాగా, మిగిలినవి సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్. అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్‌లాడెన్‌కు, తాలిబన్లకు మధ్య పొత్తును కుదిర్చింది కూడా ఐఎస్‌ఐ యేనంటూ 9/11 కమిషన్ పేర్కొన్నదంటే, ఆ సంస్థ ఏ స్థాయిలో తాలిబన్‌తో అనుబంధాన్ని కలిగి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

9/11 సంఘటన నేపథ్యంలో అమెరికా తీవ్రవాదంపై యుద్ధాన్ని ప్రకటించి, ఆఫ్గన్‌పై దాడులను ప్రారంభించినప్పుడు తాలిబన్ నాయకత్వం, కరుడుగట్టిన తాలిబన్ నాయకులు, కార్యకర్తలు కాందహార్ నుంచి పాకిస్తాన్ వైపు పారి పోయి, క్వెట్టా నగరం పరిసరాల్లో, బెలూచిస్తాన్‌లో



స్థిరపడ్డారు. 2004 నాటికి తాలిబన్‌ను ఏకం చేసి ఆఫ్ఘనిస్తాన్‌లో యుద్ధాన్ని ఒమర్ ప్రారంభించాడు. ఈ సమయంలో పాక్ వారికి కీలక సహాయాన్ని, తోడ్పాటును అందించింది. అప్పుడు పాక్ సహాయం లేకపోయి ఉంటే తాలిబన్ ఎన్నటికీ కోలుకునేవారు కాదు. తాలిబన్ ఉనికికి సంబంధించిన ప్రతి అంశంలోనూ పాక్ జోక్యం చేసుకుంటూ వచ్చింది. మూడేళ్ల కిందట అమెరికా ఆఫ్ఘన్‌ను ఖాళీచేసి వెళ్లిన వెంటనే తాలిబన్ తమ ప్రభుత్వాన్ని ప్రకటించు కున్నప్పుడు కూడా నాటి ఐఎస్ఐ అధిపతి హమీద్ ఫైజ్ ఆఫ్ఘన్‌లోని ఒక హోటల్‌లో కనిపించడం, అప్పటి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆఫ్ఘన్ – పాక్ భాయీ భాయీ అన్నట్టుగా వ్యాఖ్యానించడం, తాలిబన్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించడం అత్యంత సహజంగా జరిగిపోయాయి.

# రెచ్చగొడుతున్న పాక్



ఆఫ్ఘనిస్తాన్‌ను తమ ఐదవ ప్రావిన్సులాగా పాక్ భావిస్తూ వచ్చింది. ముఖ్యంగా, తొలి తాలిబన్ ప్రభుత్వ సమయంలోలా తాము హవా చెలాయించ వచ్చనుకుంది. కానీ, అది తొలి తాలిబన్ ప్రభుత్వం నుంచే వస్తున్న సంకేతాలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయిందా లేక విస్మరించిందా అన్నది పాక్‌కే తెలియాలి. 1990వ దశకం చివర్లో ముల్లా ఒమర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బ్రిటిష్ 1890ల్లో ఆఫ్ఘన్ – పాకిస్తాన్ మధ్య గీచిన సరిహద్దు, 'ద్యురాండ్ లైన్' చట్టబద్ధతను గుర్తించేందుకు తిరస్కరించాడు. పాకిస్తానీ నగరాలలో సైన్యం, ఐఎస్ఐలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ, డజన్ల కొద్దీ తీవ్రవాద దాడులకు పాల్పడిన పాకి స్తానీ తాలిబన్‌కు ఆఫ్ఘన్ తాలిబన్ కొంత సహాయాన్ని అందిస్తుంటుంది. పాకిస్తానీ తాలిబన్ కూడా ముల్లా ఒమర్‌ను తమ నాయకుడిగా గుర్తిస్తుంది, ఒమర్ కూడా దాడులకు పాల్పడుతున్న పాకిస్తానీ తాలిబన్‌ను బహిరంగంగా విమర్శించలేదు.

**పాక్ యూ టర్న్‌కి కారణం?**

తాలిబన్‌తో ఇంత సన్నిహిత సంబంధాలు ఉన్నా, పాక్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడానికి కారణం ఏమిటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. దీనికి సమాధానంగా రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. అందులో మొదటిది, ప్రస్తుతం పాక్ ఆర్థిక సంక్షోభంలో ఉండి, తన పౌరులకేసరైన ఆహారాన్ని, జీవనాన్ని అందించలేక పోతున్నది. ఈ సమయంలో అదనంగా దాదాపు 23 లక్షలమందికి ఆహారాన్ని అందించడం తేలికైన విషయం కాదు. ప్రధానంగా పాక్ ఈ వాదననే బయిట చెలామణి చేస్తోంది. అయితే, టిటిపి పాకిస్తాన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న దాడులు, వ్యక్తులను హననం చేస్తున్న తీరు, ఆఫ్ఘన్ ప్రభుత్వం వారిని నియంత్రించకపోవడం పాక్ నాయకత్వం సహనానికి పరీక్ష పెడుతున్నాయని, అందుకే ఏమీ చేయలేక, శరణార్థులపై పడ్డారని అనేవారు లేకపోలేదు. వీటన్నింటినీ మించిన కారణం మరొకటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే విదేశీ సంస్థలు ఇచ్చే నిధులు. అత్యంత వ్యూహాత్మక ప్రాంతంలో పాక్ నిలవడాన్ని ఆ దేశ సైన్యం, నాయకులు విపరీతంగా క్యాష్ చేసుకున్నారు. ఆఫ్ఘన్‌లో తీవ్రవాదంపై యుద్ధం పేరుతోనూ అమెరికా నుంచి ఇయు నుంచి డాలర్లను తీసుకున్నారు. అలాగే, యుద్ధం కారణంగా ఆఫ్ఘన్‌లో ఉండలేక పారిపోయి వచ్చిన శరణార్థులను చూపి, వారికి తామేదో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్న పేరుతో ఐక్యరాజ్య సంస్థ హక్కుల సంస్థ (యుఎన్‌సిఆర్) నుంచి, ఇయు నుంచి, మానవ హక్కుల సంస్థల నుంచి మిలియన్ల కొద్దీ డాలర్ల రూపంలో భారీ ఎత్తున నిధులు అందుకున్నారు. కొవిడ్ –19 అనంతర ప్రపంచం ఆర్థిక మాంద్య పరిస్థితులను ఎదుర్కొం టున్న నేపథ్యంలో ఈ నిధులు తగ్గడంతో పాటుగా, ఐఎంఎఫ్ కూడా అప్పు ఇచ్చేందుకు అనేక షరతులను పెడుతోంది. ఐఎంఎఫ్ నుంచి మరింత రుణాన్ని అందుకునేందుకే, టిటిపి చేత తమపై దాడులను ఐఎస్ఐ చేయించుకుని, తాము కూడా తీవ్రవాద బాధితులమే అని చూపేందుకు ప్రయత్నం చేస్తోందనే అనే వర్గం లేకపోలేదు.

**జాతీయతా భావాలకు ప్రాధాన్యమిస్తున్న తాలిబన్?**

పాకిస్తాన్‌కు, ఆఫ్ఘనిస్తాన్‌కు మధ్య ఎప్పుడూ ఉద్రిక్తభరితమైన సంబంధాలే ఉంటూ వచ్చాయి. పాకిస్తాన్ సృష్టిని, ఉనికిని ఐక్యరాజ్య సమితిలో గుర్తించడానికి ఈ ప్రపంచంలో నిరాకరించిన ఏకైక దేశం ఆఫ్ఘనిస్తానే! తాలిబన్‌కు, పాకిస్తాన్‌కు కేవలం టిటిపి విషయంలో మాత్రమే అభిప్రాయభేధాలు ఏర్పడలేదు. ఇందుకు మూలం వేరొకటి. ఎక్కువగా పష్తూన్లు ఉన్న సమూహంగా, పష్తూన్ జాతీయతా వాదాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశీయంగా ఆమోదయోగ్యతను పొందేందుకు తాలిబన్ ప్రయత్ని స్తోంది. పష్తూన్ ప్రజలు అత్యంతగా తిరస్కరించేది పాకిస్తాన్– ఆఫ్ఘనిస్తాన్ మధ్య బ్రిటిష్ వారు గీచిన సరిహద్దు రేఖ 'ద్యురాండ్ లైన్.' దీనిని 19వ శతాబ్దంలో ఏర్పరచినప్పటి నుంచీ తాలిబన్ ప్రభుత్వం సహా ఆఫ్ఘన్‌కు చెందిన ఏ ప్రభుత్వమూ గుర్తించలేదు. ఇది ఆఫ్ఘనీయులకు అత్యంత ఉద్వేగ పరమైన విషయం కూడా. వాస్తవంగా, ఆధునిక కాలంలో ఆఫ్ఘన్ నాయకులు అనేకమంది పాక్‌లో గల 35 మిలియన్లమంది పష్తూన్ మైనార్టీని కూడా కలుపుకుని 'పష్తూనిస్తాన్'ను ఏర్పాటు చేయాలని కలలు కన్నారు. పాకిస్తానీలతో కాకుండా కొత్త స్నేహితులను చేసుకునేందుకు, తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తొలి కాలంలో చైనా వైపు తిరిగారు. కాగా, ఇప్పటివరకూ చైనా తాలిబన్ ప్రధానంగా కోరుకునే అంతర్జాతీయ గుర్తింపును, విదేశీ పెట్టుబడులను అందించ లేదు. చైనాకు వ్యతిరేకంగా ఉన్న తీవ్రవాద గ్రూపుల నుంచి తమను కాపాడితే బదులుగా భారీ బెల్ట్ అండ్ రోడ్ పెట్టుబడులను పెట్టే అవకాశం గురించి మాట్లాడుతున్నప్పటికీ కొద్ది కాలం కిందట సెంట్రల్ ఏసియా పెట్రోలియం అండ్

గ్యాస్ (సిపిఇఐసి)కి సంబంధించి 540 మిలియన్ డాలర్ల చమురు ఒప్పందం ఒక్కటి మాత్రమే నిర్దిష్టంగా చేసుకున్నది. కాగా, 2011లో చేసుకున్న ఒప్పందమే ఇప్పటివరకూ అమలుకానప్పుడు ఇది ఎలా అవుతుందన్నది ప్రశ్నార్థకమే.

ఈ రకంగా చైనా నిరాశ పరచడంతో, తాలిబన్ సంప్రదాయ, సాపేక్షంగా సానుకూల కలిగిన భారత్–ఆఫ్గనిస్తాన్ సంబంధాలపై తన దృష్టిని మరల్చింది. ఒకప్పుడు భారతీయ లక్ష్యాలపై దాడులు చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొన్నవారు సహా తాలిబన్ అధికారులు, నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించవలసిందిగా కోరడం, అందుకు న్యూఢిల్లీ అంగీకరించడం జరిగాయి. మూసివేసిన దౌత్యకార్యాలయానికి సాంకేతిక బృందాన్ని పంపి, జూన్ 2022లో కాబూల్‌కు సీనియర్ అధికారుల బృందాన్ని భారత్ పంపింది.



తర్వాత విమాన వాణిజ్య కారిడార్లను పునఃప్రారంభించి, ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ద్వారా మానవీయ సహాయాన్ని అందించడాన్ని తిరిగి ప్రారంభించింది. చాబ హార్, ఆఫ్గనిస్తాన్‌ల ద్వారా మధ్య ఆసియా వాణిజ్యాన్ని పెంపొందించాలన్నది భారత ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యం. తాలిబన్ అధికారంలోకి రావడం అన్నది ఆఫ్ఘనిస్తాన్ ప్రాముఖ్యతను భారత్‌కు తగ్గించలేదు. నిదానంగా భారత్ తన స్నేహాన్ని తాలిబన్ ప్రభుత్వంతో పెంచుకుంటూ వస్తున్నది. సోవియట్ 1979లో ఆఫ్గన్‌పై దాడి చేసినప్పటి నుంచీ కాబూల్‌లో తమకు అనుకూలమైన పాలకులను గద్దెక్కించి, వ్యూహాత్మక గాఢతను పెంచుకునే విధానాన్ని ధ్వంసం చేసేందుకు భారత్‌కు ఇప్పుడు అవకాశం కలిగింది. అందుకే, స్వయంప్రతిపత్తిగల విదేశాంగ విధానానికి మద్దతు ఇచ్చే జాతీయవాద తాలిబన్ వర్గాలకు భారత్ ప్రాధాన్యతను ఇస్తున్నది. దక్షిణాసియాలో చైనా ప్రవేశించందన్న భావనతో ఉన్న భారత్, తాలి బన్ వ్యూహాత్మక విస్తరణకు ప్రధాన సహాయకారిగా చైనా ఉండడాన్ని ఇష్టపడక పోవడంతోనే ఈ ప్రాధాన్యతను ఇస్తున్నది.

వాస్తవానికి కాశ్మీర్‌లో దీర్ఘకాలం పాటు దాడులకు పాల్పడిన తీవ్రవాద ఇస్లామిస్టు సంస్థలు లష్కర్ ఎ తోయిబా (ఎల్ఇటి), జైష్ ఎ మహమ్మద్ (జెఇఎం)కు తాలిబన్ గతంలో ప్రోత్సహించింది. పాకిస్తాన్ భద్రతా వ్యవస్థతో సంప్రదాయంగా సంబంధాలు కలిగి ఉన్న హక్కానీ నెట్‌వర్క్ ప్రస్తుత తాలిబన్ ప్రభుత్వంలో ప్రముఖ పాత్రను పోషించడం కూడా భారత్‌కు ఆందోళన కలిగించే అంశమే. అయినప్పటికీ, భారత్ తన ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగిస్తూ ఉండవలసిందే. ఆటగాళ్లు వేరైనప్పటికీ, ఆఫ్గన్ కోసం గొప్ప క్రీడ కొనసాగుతోంది.

**డ్యురాండ్ లైన్ చరిత్ర**

ఆఫ్గన్, బ్రిటిష్ ఇండియా మధ్య 1893లో సర్ మోర్టిమర్ డ్యురాండ్ సరి హద్దు గీతను గీసినప్పుడు తమ సామ్రాజ్య ప్రయోజనాన్ని నెరవేర్చి ఉండవచ్చు, కానీ ఈ గీత ఆ ప్రాంత మూలవాసులైన పష్తూన్లు నివసించే ప్రాంతాన్ని నిట్ట నిలువుగా చీల్చడంతో, తర్వాతి కాలంలో వారు రెండు విరోధ శక్తుల మధ్య నలిగిపోయారు. దీనితో పాక్ ఏర్పడిన తర్వాత ఇరుదేశాల మధ్య గంభీరమైన సైనిక శత్రుత్వాలు, సామాజిక –ఆర్థిక విబేధాలు, భౌగోళిక – రాజకీయ ఘర్షణలకు తావిచ్చింది. ఈ ప్రాంతం తీవ్రవాద సంస్థలకు, హింసాత్మక విద్రోహకర శక్తులకు, నేర సంస్థలకు కేంద్రం అయ్యి, అస్థిరత్వాన్ని పెంచి పోషించడమే కాక, ఇరు దేశాల మధ్య ఆయుధాల సేకరణలో పోటీని ప్రోత్సహిస్తోంది.

ఉత్తరాన పామిర్ పర్వతాల నుంచి దక్షిణాన అరేబియా సముద్రం వరకు 2,430 కిమీలు డ్యురాండ్‌లైన్ విస్తరించి ఉంది. ఉత్తరంలోని మంచుకప్పిన పర్వతాల నుంచి మధ్యలో గల సారవంతమైన భూములలో నుంచి దక్షిణంలో ఉన్న పొడి, బంజరు భూముల వరకూ ఉంటుంది. అంతేకాదు, ఈ రేఖ పష్తూన్ గిరిజన ప్రాంతాల నుంచి, దక్షిణంగా ఉన్న బెలూచిస్తాన్ ప్రాంతం గుండా వెడుతూ, సరిహద్దుకు అటూ ఇటూ నివసించే పష్తూన్ జాతిని, బెలూచీలను, ఇతర తెగలను రాజకీయంగా విడదీస్తుంది. ఫెడరల్ పాలనలో ఉన్న గిరిజన ప్రాంతాలను, ఖైబర్ పఖ్తూన్‌క్వాను, బెలూచిస్తాన్, గిల్గిత్ బల్టిస్తాన్ (జమ్ము – కాశ్మీర్‌లో భాగం) గుండా వెడుతూ ఉత్తర, పశ్చిమ పాకిస్తాన్‌ను, ఆఫ్గన్‌కు చెందిన ఈశాన్య, దక్షిణ ప్రావిన్సుల నుంచి విడదీస్తుంది.

**రష్యా భయంతోనే నిర్ణయం**

19వ శతాబ్దంలో రష్యా శరవేగంగా మధ్య ఆసియాలోకి దూసుకు వస్తోం దంటూ ఆందోళన చెందిన బ్రిటిషర్లు ఈ చర్యకు ఒడిగట్టారు. పష్తూన్ తెగలను రష్యా తమపైకి ఉసిగొల్పుతుందేమోనన్న బ్రిటిషర్ల ఆందోళనగా మారడంతో, వారు ఒక సరిహద్దు రేఖను గీయాలని నిర్ణయించుకున్నారు. నేరుగా ఆఫ్గనిస్తాన్‌ను నియంత్రించాలన్న ఆతృతతో రెండుసార్లు ఆ దేశంతో యుద్ధానికి తలపడి ఓడి పోయారు. దీనితో ఈ ప్రాంతాన్ని బఫర్ స్టేట్‌గా మార్చాలని సంకల్పించి, రష్యన్ల నుంచి కాపాడు కునేందుకు అంటూ ఆఫ్గన్ అమీర్ అబ్దుర్ రెహమాన్‌కు బ్రిటిష్ ప్రభుత్వం సైనిక ఆయుధాలను సరఫరా చేసింది. అంతేకాదు, 1893లో సరిహద్దు ఒప్పందానికి తెరలేపే ముందు తమ ఆర్థిక, భౌగోళిక రాజకీయ, అవసరాలు నెరవేరేలా సాధ్యమైనంత ప్రాంతాన్ని కలుపుకోవాలని బ్రిటిష్ లక్ష్యంగా పెట్టుకుంది.

అసలు 'ఆఫ్గన్' అన్న భావనే పష్తూన్ జాతితో సంబంధాలను కలిగి ఉండడం అన్న భావన నుంచి పుట్టింది. సంస్కృతి, చరిత్ర, రక్తసంబంధం కారణంగా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న జనాభాలో సగాన్ని డ్యురాండ్ రేఖ విడ దీసింది. నిజానికి ఆఫ్గన్ అమీర్ కూడా పష్తూన్ ప్రాంతాలను విడదీయడానికి అంత తేలికగా ఇష్టపడలేదుట. ఆయన ఎందుకు అలా మొండిపట్టు పడుతున్నాడో కూడా తాడూ బొంగరం లేని బ్రిటిష్ అధికారులకు అర్థం కాలేదుట! సహజ వనరులు పెద్దగా లేకుండా, జనాభా కూడా తక్కువగా

**'ఆఫ్గన్' అన్న భావనే పష్తూన్ జాతితో సంబంధాలను కలిగి ఉండడం అన్న భావన నుంచి పుట్టింది. సంస్కృతి, చరిత్ర, రక్తసంబంధం కారణంగా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న జనాభాలో సగాన్ని డ్యురాండ్ రేఖ విడ దీసింది. నిజానికి ఆఫ్ఘన్ అమీర్ కూడా పష్తూన్ ప్రాంతాలను విడదీయడానికి అంత తేలికగా ఇష్టపడలేదుట.**

ఉన్న వజీరిస్తాన్‌ను ఎందుకు ఉంచుకోవాలను కుంటున్నావంటూ డ్యురాండ్ అమీర్ అబ్దుర్ రెహ్మాన్‌ను అడిగినప్పుడు అతడు ఒకే ఒక్క మాట చెప్పాడుట –'నామ్' (ప్రతిష్ఠ) కోసం అని. కానీ బ్రిటిషర్లకు అదేమిటో అర్థం కాక, దానిని అమీర్ కుళ్లుమోతుతనం, పిచ్చి అని భావించారు. వాస్తవంగా ఇది అధికార రాజకీయాలతో సన్నిహితంగా సంబంధం ఉన్న భావన. ఆఫ్గన్‌పై ఎప్పుడూ పష్తూన్ల ఆధిపత్యం ఉంటూ వచ్చింది, అమీర్ కూడా పష్తూనే, అటువంటప్పుడు పష్తూన్ ప్రాంతాలను వదులుకోవడం అంటే పష్తూన్ తెగల మద్దతును కోల్పోవడమే అవుతుంది. పైగా, పష్తూన్ తెగలు ఎప్పుడూ ఇతర తెగలు, ప్రభుత్వేతర, ఇతర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమీర్‌కు తోడ్పాటుగా ఉంటూ వచ్చాయి. ఈ తెగలకు కాబూల్‌కు సంబంధం లేదని బ్రిటిషర్లు భావించినా, బహిర్గత శత్రువుల నుంచి రక్షణకు, సంక్షేమానికి సంబంధించి వారు ఆఫ్గన్ ప్రభుత్వంపైనే వాస్తవంగా ఆధారపడి ఉన్నారు. అమీర్ మధ్యకాలానికి సంబంధించిన రాచరిక విలువల కోణం నుంచి ఆలోచించగా, బ్రిటిషర్లు ఆధునిక స్వతంత్ర ప్రతిపత్తి భావనతో అంతర్జాతీయ సరిహద్దు గురించి ఆలోచించారు.

**బ్రిటిష్ అహంకార ఫలితం**

ఈ సరిహద్దు రేఖను గీసే ముందే నా ప్రాంతాల నుంచి వారిని వేరు చేస్తే, వారు నాకూ ఉపయోగ పడరు, మీకూ పడరు. మీరు ఎప్పుడూ వారితో పోరాడుతూ ఉండడమో లేక, వారి వల్ల ఇతర సమస్యలను ఎదుర్కొంటూ ఉండడమో జరుగుతుంది. వారు ఎప్పుడూ దోపిడీ చేస్తూనే ఉంటారు అంటూ అమీర్ బ్రిటిషర్లను అప్పుడే హెచ్చరించాడుట. కానీ బ్రిటిషర్లు తమ అహంకారంతో గిరిజన జనాభాల, జాతిని, భాషను, విలువలను, కోరికలను అర్థం చేసుకోకుండా ఈ రేఖను గీశారు. ఒకరకంగా చెప్పాలంటే దక్షిణాసియాలో ఉన్న రెండు దేశాల మధ్య ప్రస్తుత సంఘర్షణలకు, పోరాటాలకు దోహదం చేసింది బ్రిటిష్ సామ్రాజ్యమే. పాకిస్తాన్ అవతరించిన తర్వాత, పష్తూన్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తమ ప్రజలు పాకిస్తాన్‌లో కలవడానికి ఇష్టపడడం లేదని, కనుక రిఫరెండం ద్వారా వారి నిర్ణయాన్ని తెలుసుకోవాలని ప్రతిపాదించాడు. ఫలితంగా చేసిన రిఫరెండం అటు పాక్‌లో లేదా భారత్‌లో చేరే ప్రత్యామ్నాయాన్ని ఇచ్చాయి తప్ప స్వాతంత్ర్యం లేదా ఆఫ్గనిస్తాన్‌లో చేరే అవకాశాన్ని ఇవ్వలేదు. కనుక ఖాన్ పార్టీ పష్తూన్లకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే, అటు బ్రిటిష్, మరోవైపు ముస్లిం లీగ్ తెచ్చిన బలమైన ఒత్తిడి కారణంగా స్వల్ప సంఖ్యలో పష్తూన్లకు ఓటు వేసే అవకాశం కల్పించడంతో, అత్యంత తక్కువ మార్జిన్‌తో పాకిస్తాన్ అనుకూల ఫలితం వచ్చింది.





**పష్తూన్ల ప్రత్యేక సంస్కృతి**

నేటి దక్షిణ ఆఫ్గనిస్తాన్‌కు చెందిన పష్తూన్లు ఉమ్మడి పూర్వీకులు, చారిత్రిక నేపథ్యం, విశిష్టమైన నైతిక నియమావళి, ప్రవర్తనా నియమాలు, ఆధ్యాత్మికత, మతపరమైన అస్తిత్వాన్ని కలిగిన ప్రపంచంలోనే అతిపెద్ద (పితృస్వామిక) ఖండ వంశ జాతి సమూహం. పష్తూన్ల పితృస్వామిక నైతిక నియమావళిని 'పష్తూన్‌వలీ' లేదా 'పఖ్తూన్‌వలీ' అంటారు. ఈ పాలనా వ్యవస్థను, న్యాయశాస్త్రాన్ని నేటివరకూ వారు పరిరక్షించుకుంటున్నారు. ముఖ్యంగా ఇది గ్రామీణ గిరిజన ప్రాంతాలలో అమలులో కనిపిస్తుంది. కేవలం పష్తూన్లే కాక ఆ ప్రాంతానికి సమీపంలో నివసించే జాతులు కూడా దీనిని అనుసరిస్తాయి.

ఆత్మ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం, ఆతిథ్యం, ప్రేమ, క్షమ, సాహసం, ధర్మం, ప్రతీకారం, అందరి పట్ల (ముఖ్యంగా అతిథులు, అజ్ఞాతవ్యక్తుల) సహనం, స్త్రీలు, గౌరవం, భూమిని కాపాడుకోవడాన్ని 'పష్తూన్‌వలీ' ప్రోత్సహిస్తుంది. ఇందులో అనేక విషయాలు మన సనాతన ధర్మానికి దగ్గరగా ఉన్నట్టు ఉం డడంలో ఆశ్చర్యం లేదు. ఆఫ్గన్ అంటే గాంధార దేశమే కదా? 'పష్తూన్‌వలీ' సారాన్ని, అర్థాన్ని ఆవిష్కరించడం అన్నది ప్రతి పష్తూన్ వ్యక్తిగత బాధ్యత. మొత్తంగా చెప్పాలంటే, డ్యురాండ్ రేఖ ఇద్దరు ఇరుగుపొరుగుల మధ్య అభద్రత, అసంపూర్ణత భావాలను పెంచడమే కాకుండా, తమకంటూ ఒక ప్రాంతం, గొంతుక లేని స్థానిక పష్తూన్ ప్రజల అస్తిత్వానికి సంబంధించి అనేక సంక్లిష్ట సమస్యలను తలెత్తేలా చేసింది.

ఒకవైపు ప్రపంచమంతా అనుమానంగా చూసిన తాలిబన్ తమ సంస్కృతిని విడవకుండా, ప్రధాన స్రవంతిలో కలిసేందుకు మార్గాలను అన్వేషిస్తున్న సమయం లో పాక్ రెచ్చగొట్టే చర్యకు వారు ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిన విష యం. ఏమైనా వ్యూహాత్మక భౌగోళిక ప్రదేశంలో ఉన్నామన్న పాక్ గర్వాన్ని చాబహార్ పోర్టు ద్వారా మార్గాన్ని కనుగొని భారత్ అణచివేస్తోందన్నది వాస్తవం. ఈ మొత్తం పరిణామాలు చిలికి చిలికి గాలివాన అయితే పరిణామాలు ఎలా ఉంటాయన్నది ఇరుగుపొరుగు దేశాలకు ఆందోళన కలిగించే విషయమే. ★






# 1 మానవాళికి అమూల్య కానుక రామాయణం

రామాయణంలో వాల్మీకి మహర్షి తన దివ్య ప్రతిభతో మానవత్వ వికాసం పరాకాష్ఠను అందుకొన్న ఒక భవ్య చిత్రాన్ని తీర్చిదిద్దారు. విశ్వసాహిత్యంలో నిరుపమానమై, విలక్షణమైన స్వర్గసృష్టి అది. భారతీయులు మానవాళికి ప్రసాదించిన ఒక అమూల్యమైన వరం రామాయణం. భౌతిక వైభవ చరమ సీమను అందుకుని, అణ్వస్త్రాలు, కాస్మిక్ కిరణాలు వంటి వినాశకర శక్తులను నిర్మించే పాశ్చాత్య జగత్తు ఎదుట నేడు సైతం భారతవర్షం ఆత్మగౌరవంతో తలయెత్తుకుని నిలబడగలుగుతోంది. దానికి ప్రముఖ కారణం ఇది. భారతవర్షంలో శ్రీరామచంద్రుని వంటి మర్యాదా పురుషోత్తముడు ఉదయించాడు. మహత్తరమైన సాంస్కృతిక పునరుజ్జీవన కార్యాన్ని చేయడానికి సమర్థమైన వాల్మీకి రామాయణం వంటి గ్రంథరాజం రచింపబడింది.

**రామాయణానికి వేదాలతో సమానమైన గౌరవం**

అతి ప్రాచీన కాలం నుండి రామాయణం గొప్పతనం భారతవర్షంలో గుర్తింపుపొందుతూ వచ్చింది. హిందువులకు వేదాలను మించి పూజ్యము, పవిత్రమైన గ్రంథం లేదు. ప్రాచీనకాలంలో వేదనిష్ఠ ఆర్యజాతిలో సభ్యత్వానికి ఒక అవిభాజ్యమైన లక్షణంగా పరిగణింపబడేది. 'భగవంతుడు లేడని వాదించినా పరవాలేదు. కాని వేదాలను అంగీకరించి తీరవలసిందే" అనేది ఆర్యజాతిలోని ఒక నియమంగా ఉండేది.

పురాణ వాఙ్మయంలో దీనికి సంబంధించి ఒక కథ ఉన్నది. కురువంశపు రాజు ప్రతీపునకు దేవాపి, శాంతను అనే ఇద్దరు కొడుకులు. దేవాపి పెద్దవాడు కావడంవల్ల రాజ్యం అతనికే సంక్రమించవలసి ఉంది. కాని అతడు వేదాలను నిందించిన కారణాన అతనికా అధికారం పోయింది. రాజ్యం శాంతనునికి దక్కింది. ఆర్యజాతిలో వేదాలకు ఇంతటి ప్రాముఖ్యం ఉండేది. అట్టి స్థితిలో ఒక గ్రంథాన్ని 'వేద'మని పిలిస్తే దానికి ఎంత ప్రాముఖ్యం కలుగుతుందో ఊహించవచ్చు. రామాయణంలోని మంగళాచరణ శ్లోకాలలో ఈ క్రిందిశ్లోకం ఉన్నది.

**'వేద వేద్యే పరే పుంసి**
**జాతే దశరతాత్మజే-**
**వేదః ప్రాచేతసా దాసీత్**
**సాక్షాత్ రామాయణాత్మ నా॥**

'వేదాల వల్ల మాత్రమే ఎవరికి జ్ఞానం కలుగుతుందో ఆ పరమేశ్వరుడు దశరథుని పుత్రుడుగా జన్మించాడు. వేదమే ప్రత్యక్షంగా రామాయణ రూపంలో వాల్మీకి ద్వారా అవతరించింది'.

ఈ మంగళా చరణం ఆ తర్వాతి కాలపుది కూడ అయి ఉండవచ్చు. కాని ప్రత్యక్షంగా వాల్మీకి రామాయణంలోనే ఇలా ఉంది.

**'ఇదమాఖ్యాన మాయుష్యం**
**సౌభాగ్యం పాపనాశనమ్॥**
**రామాయణం వేదసమం**
**శ్రాద్ధేషు శ్రావయేద్ బుధః॥**


ఈ కథ ఆయువును పెంచేది, శుభప్రదమైనది, పాపాలను నశింపజేసేది. ప్రత్యక్షంగా వేదాలతో సమానమైనది కావడంవల్ల శ్రాద్ధక్రియలలో పితరులను తృప్తిపరచడానికి దీన్ని పఠించాలి.

రామాయణం అమరత్వం దాని సర్వంకషత్వం, పుణ్యప్రదమైన దాని ధార్మిక మహత్త్వం ప్రత్యక్షంగా రామాయణంలోనే వర్ణితమై ఉండడం గమనార్హం. ప్రజాపతియైన బ్రహ్మ వాల్మీకికి కావ్యరచనకు ప్రేరణనిస్తూ ఇలా వరమిస్తాడు.

**'న తే వా గవృతా కావ్యే**
**కాచి దత్ర భవిష్యతి**
**కురూ రామకదాం పుణ్యాం**
**శ్లోక బద్ధా మనోరమామ్**
**యావత్ సాస్యంతి గిరయ॥**
**సరితశ్చ మహితలే**
**తావ ద్రామాయణ కథా**
**లోకేషు ప్రతరిష్యతి॥**
**యావద్రామస్యత కథా**
**త్వత్కృతా ప్రచరిష్యతి**
**తావ దూర్ధ్వమధశ్చ త్వం**
**ముల్లోకేషు నివత్స్యనీ ।**
**(35 నుండి 38 వరకు శ్లోకములు)**

**- బాలశాస్త్రి హరదాస్**

# జీవకారుణ్యాలు రమణ మహర్షి



శ్రీ రమణ భగవాన్‌ను కొన్ని తిర్యగ్జంతువులు కొన్ని సందర్భాలలో తమ అదృష్టం కొద్దీ దర్శించుకున్నాయి. అవి, ఆయన దయాంతకరుణకు పాత్రమైనాయి. భగవాన్‌ను దర్శించుకోవటానికి ఒకసారి ఒక సర్పం ఆయన సన్నిధికి వచ్చింది. అది శ్రీ రమణుని పరీక్షగా చూసింది. భగవాన్ శ్రీరమణులు కూడా ఆ సర్పం కళ్లలోకి (వీక్షణ దీక్ష) సూటిగా చూశారు. ఇక ఆ సర్పం ఆయనను వదలలేక పోయింది. అది ప్రతిరోజు భగవాన్ దగ్గరకు వచ్చేది. ఆయన మీదకు పాకేందుకు ప్రయత్నం చేసేది. ఈ సర్పం తాకిడికి భరించలేక , భగవాన్ వెనక్కు, వెనక్కు కదిలేవారు. ఆశ్రమంలో అప్పుడు రెండు నెమళ్లు ఉన్నా, అవి ఆ సర్పానికి ఎటువంటి హానీ తలపెట్టేవి కావు. ఒక నెమలి మరణిస్తే దానికి భగవాన్ రమణులు సమాధి నిర్మింపజేశారు.

సమస్త జీవరాశులు ఆ దివ్యపురుషుడి సన్నిధిలో అభయం పొందేవి. ఒక కాకి భగవాన్ రక్షణలో తన పిల్లలను వదిలి వెళ్లేది. అవి ఆకలితో కావు, కావు అని అరిస్తే భగవాన్ వాటిని కాచి ఆహారం పెట్టేవారు. ఒక కోతి మరణ యాతనను అనుభవిస్తుంటే భగవాన్ దానిని తమ ఒడిలో పెట్టుకొని

# మన జాతికి మణిదీపం మహాభారతం

1




అది ఒక సుందర ఉద్యానవనం. అందులో ఒక పెద్ద ఈతకొలను. వందలాది మంది అందమైన యువతీమణులు అక్కడ జలక్రీడలు సాగిస్తున్నారు. ఎందరు ఉన్నా ఈ కథకు ముఖ్యమైన వారు ఇద్దరు. ఒకరు దేవయాని.. రాక్షస గురువు శుక్రాచార్యుని గారాలపట్టి. మరొకరు శర్మిష్ఠ.. రాక్షసరాజు వృషపర్వుని ప్రియపుత్రిక.

ఇంతలో ఉవ్వెత్తున సుడిగాలి చెలరేగింది. జలక్రీడా నిమగ్న యువతుల బట్టలు కొలను గట్టుమీద ఉన్నాయి. సుడిగాలికి అవన్నీ కలగాపులగంగా కలసి పోయాయి. ఈత ముగించి గట్టెక్కిన యువతులు తమ బట్టలు వెతుక్కుంటూ హడావిడి పడుతున్నారు. ఈ గందరగోళంలో దేవయాని బట్టలను పొరపాటున శర్మిష్ఠ కట్టేసుకుంటుంది. గురుపుత్రిక దేవయానికి కోపం వస్తుంది. “నాకు శిష్యురాలవై ఉండి, నా వస్త్రాలు ఎలా తీసుకొన్నావు? రాక్షసీ! మంచి ప్రవర్తనలేని నీకు మేలు జరుగదు! ’ అని దేవయాని శర్మిష్ఠ మీద రుసరుసలాడింది (కస్మాత్ గృహ్ణాసి మే వస్త్రం శిష్యాభూత్వా మమాసురి? సముదాచార హీనాయాఃనతే సాధు భవిష్యతి!)

దీంతో ఇద్దరి మధ్య జగడం ఆరంభమైంది. ఈ జగడం యయాతి కథలోనిది. యయాతి కురుపాండవ వంశానికి మూలపురుషుడు. పాండవుల కథను చెప్పడానికై మహాభారతం (జయము) రచించిన వేదవ్యాసుడు వారి పూర్వుల చరిత్రను మొదట వివరించారు. వ్యక్తుల ఔన్నత్యాన్ని వివరించడానికి పూర్వం, వారి వంశకర్తల గుణగణాలను, చరిత్రను చెప్పడం భారతీయ సంప్రదాయం. మహాభారతం ఇతిహాసం మాత్రమే కాదు. మన జాతీయ సమగ్ర స్వరూపం. మహాభారతంలోని కథలు, విషయాలు అనేక చారిత్రక, భౌగోళిక, ధార్మిక అంశాలు వేదవ్యాసుని హృదయాన్ని విశిష్ట రీతిలో ఆవిష్కరిస్తాయి.

**‘జాగృతి’ 04.05.1964 (రామాయణం), 24.12.2001 (మహాభారతం) సంచికల నుంచి**

దేవయాని ఆగ్రహించగానే శర్మిష్ఠ అతి తీవ్రంగా ప్రతిస్పందించింది. “మీ తండ్రి శుక్రుడు మా తండ్రి వృషపర్వుని వద్ద యాచకుడు. నీవు యాచకివి, భిక్షుకివి, కుములు, విలపించు. నిన్ను నేను లెక్క పెట్టను. నీవు యాచించేవాని కూతురువు. నేను స్తుతింపబడేవాని దుహితను'' అంటూ శర్మిష్ఠ దేవయానిని దూషించింది. “మా తండ్రి వృషపర్వుడు కూర్చున్నప్పుడు, పడుకొన్నప్పుడు మీ తండ్రి శుక్రుడు బందీవలె కింద నిలుచుండి తలవంచుకొని మిక్కుటముగా పొగడుతాడు” అని కూడా శర్మిష్ఠ దేవయానిని దూషించింది. అంతటితో ఆగక దేవయానిని ఒక పాడుపడిన బావిలోకి నెట్టి, శర్మిష్ఠ సఖులతో, దాసీలతో కలిసి నగరంలోకి వెళ్లిపోయింది. ఇలా పాలకపుత్రిక పండిత పుత్రికను పరాభవించింది.

అటుగా వెడుతున్న యయాతి అనే రాజు బావిలో పడి ఉన్న దేవయానిని చూస్తాడు. ఆయన తపస్సంపన్నుడు, రాజర్షి, “నీవు ఋషివలె ఉన్నావు” అని ఆ రాజును దేవయాని ప్రశంసిస్తుంది. “ఏషమే దక్షిణో రాజన్ పాణిః తామ్ర నఖాంగులీ” “ఇది ఎర్రటి గోళ్లు కల వేళ్లున్న నా కుడి చేయి. దీన్ని పట్టుకొని నన్ను బావి నుండి పైకి లాగు” అని దేవయాని కోరుతుంది. యయాతి ఆమెను పైకి లాగుతాడు. కరగ్రహణం జరిగింది కాబట్టి తనను పెళ్లి చేసుకొమ్మని దేవయాని కోరుతుంది. యయాతి అంగీకరించకుండా వెళ్లిపోతాడు.

దేవయాని అంతకు పూర్వమే బృహస్పతి పుత్రుడు కచుడిని వలచింది. కచుడు శుక్రుని శిష్యుడు, మృత సంజీవని విద్య నేర్చుకున్నాడు. ఈ విద్య ద్వారా మరణించినవారిని బ్రతికించవచ్చు. రాక్షసులకు మాత్రమే పరిమితమైన ఈ విద్య కచుని వల్ల దేవతలకు కూడా దక్కింది. గురువు గారి కూతురు చెల్లెలు కనుక దేవయానిని పెళ్లి చేసుకొనడానికి కచుడు నిరాకరిస్తాడు. ఆగ్రహించిన దేవయాని ‘మృత సంజీవనీ విద్య’ కచునికి ఫలించదని శాపం పెడుతుంది. ఇలా అధర్మానికి ఒడిగట్టిన ఆమెను రుషి కుమారుడెవ్వడూ వివాహం చేసుకొనబోడని కచుడు కూడా శపిస్తాడు. కచునికి ఫలించకపోయినా మృత సంజీవని విద్య, కచుని వల్ల నేర్చుకొన్న వారికి ఫలించింది. దేవతలకు హితం జరిగింది.

– తెలకపల్లె విశ్వనాథశర్మ

---



అక్కిరాజు రమాపతిరావు

ఉపచరించారు. ఆ కోతి ఆయన ఒడిలోనే ప్రాణాలు వదిలింది. దానికి భగవాన్ ఒక సన్యాసికి మాదిరిగా సకల శాస్త్రోక్త విధులు నిర్వహించి సమాధి చేశారు. శ్రీ భగవాన్ రమణస్వామి సన్నిధిలో జీవించి, తరించిన శునకములు కొన్ని ఉన్నాయి. కమలా అనే కుక్క వంశం భగవాన్ పదాంక ఛాయలో వర్ధిల్లింది. కరు కరుప్పన్, జాక్–1, జాక్–2 ఇట్లా …ఆ కుక్కలు పేర్లు ఉండేవి. వాటిలో కొన్ని భక్తులను గిరి ప్రదక్షిణం చేయించి తీసుకొని వస్తూ ఉండేవి. పావురాలు, చిరుతపులి పిల్లలు, ఉడతలు మొదలైన అన్ని జీవులూ ఆయన కరస్పర్శతో ఆయన ఒడిలో శాంతిగా కళ్లు మూసుకొని పడుకునేవి. వీటి దినచర్య మన ప్రాచీన మహర్షుల దినచర్యతో పోలి ఉండేది. ఇవి తుది శ్వాస తీసుకున్నప్పుడు అవన్నీ విదేహముక్తి పొందేవన్నమాట! అవి మరణించినప్పుడు, మనుషులకు జరిపినట్లే అన్ని సంస్కారాలు భగవాన్ నిర్వహింపజేసే వారు. అంటే ఆయన కరస్పర్శ నోచుకొని చనిపోయే జీవులన్నీ విదేహముక్తిని పొందగలవని అర్థం. ఆ మహాప్రభువు కన్నా దయామయుడెవరు?

భగవాన్ రమణాశ్రమంలో ముందు అన్ని జీవరాశులకు, తరువాత పేదవారికి, చిట్టచివర ఆశ్రమవాసులకు ఆహారం పెడతారు. ఇప్పటికీ ఆశ్రమ నిర్వాహకులు ఇదే ఆచారాన్ని పాటిస్తున్నారు.

★

---

## వివేకానంద సూక్తిశతి

**Strength is life;
Weakness is Death**



**బలమె జీవితమ్ము బలహీనతే చావు
బలముగల్గువాడె బతుకనేర్చు
బలములేనివాడు భారమ్ము భువిపైన
వినుడు స్వామి సద్వివేకవాణి!!**



బండిరాజుల శంకర్

# కొచ్చి పేలుళ్ల వెనుక

**కేరళలోని కొచ్చిలో జరిగిన యెహోవాస్ విట్నెసెస్ ప్రార్థనా సమావేశాల్లో పేలుళ్లను దేశ ప్రజలు రెండు రోజుల్లోనే మర్చిపోయి ఉంటారు. అదే సమయంలో మలప్పురంలో పాలస్తీనాకు మద్దతుగా జరిగిన సభలో ఉగ్రవాద సంస్థ హమాస్ నాయకుడు వర్చువల్‌గా పాల్గొనడం దేశ ప్రజల దృష్టిని పెద్దగా ఆకర్షించలేదు. ఈ రెండు ఘటనలకు సంబంధం ఉందా? అసలు కేరళకు ఉగ్రవాద సంస్థలకు లింకులు ఏమిటి? పేలుళ్లకు ఒక వ్యక్తిని బాధ్యుడిని చేసి కేసును తప్పుదోవ పట్టించడానికి అక్కడి వామపక్ష ప్రభుత్వం ప్రయత్నిస్తోందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి.**

ప్రపంచంలో ఎక్కడ ఏ ఘటనలు జరిగినా దాని ప్రభావం మన దేశంలోని కేరళపై మొదట పడుతుంది. తాజాగా కొచ్చి నగర సమీపంలో జరిగిన పేలుళ్ల ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పాటు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. కలమస్సేరీలోని జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో అక్టోబర్ 29న ఉదయం 9.40కి ఓ పేలుడు సంభవించింది. కొద్దిసేపటికే మరికొన్ని పేలుళ్లు. ఈ ఘటనలో తొలుత ముగ్గురు మరణించారు. తర్వాత మృతుల సంఖ్య ఐదుకి చేరింది. 40మందికిపైగా గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. క్రైస్తవ మతానికి చెందిన 'యెహోవాస్ విట్నెసెస్' వర్గం నిర్వహించిన మూడు రోజుల ప్రార్థనా కార్యక్రమంలో దాదాపు 2,500 మంది పాల్గొన్నట్లు తెలుస్తోంది. వీరంతా చుట్టుపక్కల ప్రాంతాలైన వరపుజ, అంగమలి, ఎడప్పడి నుంచి వచ్చారు.

ప్రార్థన సమయంలో అందరూ కళ్లు మూసుకొని ఉండగా.. హాలు మధ్యలో భారీ పేలుడు జరిగింది. అనంతరం మరో రెండు చిన్న పేలుళ్లు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అక్కడ ఉన్నవారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏం జరిగిందో అర్థమయ్యేలోపే ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. చాలామంది రక్తమోడుతూ కనిపించారు. ఘటనా స్థలంలో భయానక వాతావరణం నెలకొంది. ఈ కన్వెన్షన్ సెంటర్ లోపలి వైపు నుంచి తాళం వేసి ఉండటంతో క్షతగాత్రులను తరలించడంలో కొంత జాప్యం చోటు చేసుకొంది. బాధితులను కలమస్సేరీ మెడికల్ కాలేజీ, ఎర్నాకులం జనరల్ హాస్పిటల్, కొట్టాయం మెడికల్ కాలేజీలకు తరలించారు

మొదటి రెండు పేలుళ్లు శక్తిమంతమైనవిగా, మూడోది తక్కువ తీవ్రత కలిగినదిగా పోలీసులు గుర్తించారు. పేలుళ్ల సమాచారం తెలియగానే కేరళ రాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్, జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు రంగంలోకి దిగారు. ఈ పేలుళ్లకు టిఫిన్ బాక్సుల్లో ఇంప్రూవైస్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) ఉపయోగించినట్లు ప్రాథమిక ఆధారాలు దొరికాయి. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), ఇంటెలిజెన్స్ బ్యూరో బృందాలు కూడా అక్కడికి చేరుకున్నాయి. మూడు రోజుల పాటు జరిగిన యెహోవాస్ విట్నెసెస్ ప్రార్థనా సమావేశాల్లో రెండో రోజున ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఓ తీర్మానం చేయడం గమనార్హం.

**కేంద్ర హోం మంత్రి ఆరా!**

ఇదో దురదృష్టకర ఘటనని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆయనకు ఫోన్ చేసి అక్కడి పరిస్థితులను ఆరా తీశారు. దర్యాప్తు కోసం కేంద్ర దర్యాప్తు బృందాలను పంపిస్తున్నట్లు చెప్పారు. సీఎం విజయన్ 20మంది సభ్యులతో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.

పేలుళ్లకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఇది ఉగ్రవాద చర్యా? లేక దీని వెనుక మరేదైనా కారణం ఉందా? అనేది ఇప్పుడే చెప్పలేమని రాష్ట్ర డీజీపీ షేక్ దార్వేశ్ సాహెబ్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే, ద్వేషపూరిత సందేశాలు పంపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పేలుళ్ల నేపథ్యంలో, 14 జిల్లాల్లోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో భద్రతను కట్టుదిట్టం చేశారు. దేశంలోని ప్రముఖ నగరాల్లో భద్రతాబలగాలు అప్రమత్తం అయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు ముంబయిలోనూ హై అలర్ట్ విధించారు.

**లొంగిపోయిన నిందితుడు**

కలమస్సేరీలో దుర్ఘటన జరిగిన కొద్ది గంటల తర్వాత తానే వరుస పేలుళ్లకు పాల్పడ్డానంటూ డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి త్రిసూర్ జిల్లా కొడాకర పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. తాను కూడా 'యెహోవాస్ విట్నెసెస్'గ్రూప్ సభ్యుడినేనని చెప్పారు. పేలుళ్లకు రెండు నెలల ముందు దుబాయ్ నుంచి తిరిగి వచ్చి పేలుళ్లకు పాల్పడ్డాడని మార్టిన్ చెప్పాడని పోలీసులు అంటున్నారు. మార్టిన్ కుటుంబం కొచ్చి సమీపంలో ఐదేళ్లుగా అద్దెకు ఉంటోంది.

గల్ఫ్‌లో ఫోర్‌మన్‌గా పనిచేస్తున్న సమయంలో ఇంటర్నెట్, యూట్యూబ్‌లో చూసి బాంబు తయారీ నేర్చుకున్న తాను, కేవలం 3 వేల రూపాయల ఖర్చుతో ఈ బాంబులను తయారు చేసినట్టు డొమినిక్ మార్టిన్ చెప్పాడు. బాణసంచా తయారీలో ఉపయోగించే తక్కువ గ్రేడ్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ)తో ఈ బాంబులు తయారు చేసినట్లు తెలిపాడు. దాదాపు ఎనిమిది లీటర్ల పెట్రోలును త్రిపుణితుర నుంచి కొనుగోలు చేశాననీ, ఇతర మెటీరియల్స్, మందుగుండు సామగ్రిని కొనుగోలుకు సంబంధించిన సమాచారాన్ని కూడా వెల్లడించాడు. తన ఇంట్లోనే ఎసెంబుల్ చేసి, అక్టోబర్ 29న ఉదయం 7 గంటలకు యెహోవా విట్నెస్ కన్వెన్షన్ సెంటర్‌లోని కుర్చీల కింద పెట్టాడు. ఇక్కడ ప్రార్థనలు చేస్తున్నవారే లక్ష్యంగా ప్లాస్టిక్ కవర్లలో పెట్రోల్ నింపిమొత్తం ఆరుచోట్ల ఉంచాడు. అనంతరం



క్రాంతి

# ఉగ్రవాద కోణం ?



వాటిని రిమోట్ కంట్రోల్‌తో పేల్చివేశాడు.

**ఎందుకు బాంబులు పెట్టానంటే..**

మార్టిన్ పోలీసులకు లొంగిపోయే ముందు సోషల్ మీడియాలో వీడియో సందేశాన్ని పోస్ట్ చేశాడు. 'యెహోవాస్ విట్నెసెస్' గ్రూప్‌లో తాను 16 ఏళ్ల పాటు పని చేశానని అందులో తెలిపాడు. ఈ సంస్థ దేశద్రోహ, విద్రోహ పూరిత బోధన చేస్తోందన్నాడు. సమాజానికి, పిల్లలకు తప్పుడు విలువలను ప్రచారం చేస్తోందని ఆరోపించాడు. పలుమార్లు హెచ్చరించినా ప్రయోజనం లేకపోవడంతో ఈ వరుస పేలుళ్లకు పాల్పడినట్టు మార్టిన్ పేర్కొన్నాడు. పేలుళ్లను అడ్డుకోవాలని తాను ముందుగానే సవాల్ చేస్తే.. ఎవరూ పట్టించుకోలేదని అన్నాడు.. మరోవైపు మార్టిన్ మానసిక పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ పేలుళ్లలో ఇతరుల ప్రమేయంపై కూడా పరిశీలిస్తున్నామని కొచ్చి పోలీసు కమిషనర్ అక్బర్ తెలిపారు.

డొమినిక్ మార్టిన్‌పై ఐపీసీలోని సెక్షన్ 302 (హత్యకు శిక్ష), పేలుడు పదార్థాల చట్టంలోని సెక్షన్ 3తో పాటు, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా)లోని సంబంధిత సెక్షన్లతో కేసులు నమోదు చేశారు. మార్టిన్‌కు నవంబర్ 6న ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు 10 రోజుల (నవంబర్ 15 వరకూ) పోలీసు కస్టడీ విధించింది. ప్రత్యేక దర్యాప్తు బృందం కొచ్చిలోని ఆయన్ని వివిధ ప్రాంతాలకు పట్టుకెళ్లింది. పలరివట్టంలోని ఎలక్ట్రికల్ షాప్‌కు తీసుకెళ్లగా.. ఇక్కడే ఐఈడీ తయారీకి ఉపయోగించే భాగాలను కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. కొనుగోలు చేసిన వస్తువుల బిల్లులు కూడా నిందితుడి వద్ద ఉన్నాయని పోలీసులు తెలిపారు. మార్టిన్ తమ్మనంలో అద్దెకు తీసుకున్న ఇంటితో పాటు త్రిసూర్ జిల్లాలోని లాడ్జి, తీసుకెళి ఆధారాలు సేకరించింది దర్యాప్తు బృందం. ఆయన ఆదాయ వనరులు, అంతర్జాతీయ సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**కేరళ సీఎం ఢిల్లీలో ఏం చేస్తున్నారు?**

కొచ్చి పేలుళ్ల సమయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఎక్కడున్నారు? అక్టోబర్ 29వ తేదీన ఢిల్లీలోని సీపీఎం ప్రధాన కార్యాలయం ముందు 'గాజాపై ఇజ్రాయెల్ దాడులకు' వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ప్రకాశ్ కరాత్‌తో పాటు అగ్రనాయకులు పాల్గొన్నారు. ఇజ్రాయెల్‌కు భారత ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ఏచూరి, పినరయి సహా సీపీఎం నాయకులందూ తప్పు పట్టారు. పాలస్తీనా ప్రజలపై దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కొచ్చిలో బాంబు పేలుడు జరిగింది. ఈ వార్త తెలియగానే విజయన్ హడావిడిగా తిరువనంతపురానికి తిరిగి వచ్చారు..

'కేరళలో క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే పినరయ్ విజయన్ ఢిల్లీలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నారు' అని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చేసిన ట్వీట్‌తో ఆయన ఇరకాటంలో పడ్డారు. కేరళలో జిహాద్ కోసం హమాస్ టెర్రరిస్టు సంస్థ బహిరంగంగా పిలుపునిచ్చినా పట్టించుకోకుండా సిగ్గుమాలిన, బుజ్జగింపు రాజకీయాలతో రాష్ట్రం పరువు తీస్తున్నారని రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు..

**హమాస్‌కు మద్దతుగా సభ**

కొచ్చి పేలుళ్లకు మూడు రోజుల ముందు కేరళలోని మలప్పురంలో జమాతే ఇస్లామీ సంస్థకు అనుబంధంగా ఉన్న సాలిడారిటీ యూత్ మూవ్‌మెంట్ పాలస్తీనాకు మద్దతు పేరుతో ఓ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హమాస్ అగ్రనాయకుడు, మాజీ అధ్యక్షుడు ఖలీద్ మషాద్ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగిం చారు. త్రిపుర ప్రభుత్వం 2021లో యూఏపీఏ చట్టం కింద అరెస్టు చేసిన మీర్ ఫైజల్ అనే వ్యక్తి ఇందులో పాల్గొన్నారు. 'సేవ్ పాలస్తీనా' ముసుగులో ఉగ్రవాద సంస్థ హమాస్‌ను కీర్తిస్తూ, ఇజ్రాయెల్‌ను హెచ్చరిస్తూ ఇంత బహిరంగంగా సభ నిర్వహించినా కేరళ పోలీసులు, అక్కడి ప్రభుత్వం మౌనం దాల్చడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ విషయంలో సీఎం పినరయ్ విజయన్ ఎందుకు పట్టించుకోవడంలేదని కేరళ బీజేపీ చీఫ్ కె.సురేంద్రన్ ట్వీట్ చేశారు. మలప్పురంలో హమాస్‌కు మద్దతుగా జరిగిన ఈ సమావేశం తర్వాత కొచ్చి పేలుళ్లు జరగడంపై అనుమానాలు రావడంతో పినరయ్ ఇరకాటంలో పడ్డారు.. ఈ సభపై ఇప్పటి వరకూ ఎలాంటి కేసును నమోదు చేయలేదు అక్కడి వామపక్ష ప్రభుత్వం.

**రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు**

మలప్పురంలో హమాస్‌కు మద్దతుగా సభ, కొచ్చి పేలుళ్ల ఘటనతో ఉక్కిరి బిక్కిరవుతున్న కేరళ ప్రభుత్వం ఈ కోపాన్ని పరోక్షంగా బీజేపీ మీద చూపిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదైంది. వివిధ వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తూ.. శాంతి భద్రతలను రెచ్చగొడుతున్నారని రాజీవ్ చంద్రశేఖర్‌పై ఆరోపణ.

"అవినీతి ఆరోపణలతో అపఖ్యాతి పాలైన సీఎం పినరయి విజయన్‌చే సిగ్గు లేకుండా బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఢిల్లీలో కూర్చుని ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు, కేరళలో జిహాద్‌కు టెర్రరిస్ట్ సంస్థ హమాస్ ఇచ్చిన బహిరంగ పిలుపులు.. అమాయక క్రైస్తవులపై దాడులు, బాంబు పేలుళ్లకు కారణమవుతున్నాయి" అంటూ రాజీవ్ చంద్రశేఖర్ చేసిన ట్వీట్ కలకలం రేపింది. కేరళలో సంఘ విద్రోహ శక్తులు బలపడుతున్నాయని, ముఖ్యమంత్రి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

అయితే రాజీవ్‌చంద్రశేఖర్ వ్యాఖ్యల్లో మతపరమైన ఎజెండా ఉందని సీఎం పినరయ్ ఎదురు దాడికి దిగారు. ప్రాథమిక దశలో ఉన్న దర్యాప్తుపై ఏమాత్రం గౌరవం లేదని విరుచుకుపడ్డారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఎవరు ప్రకటనలు చేసినా, కేంద్ర, రాష్ట్ర మంత్రులైనా వారిపై కేసులు నమోదు చేస్తామని సీఎం ప్రకటించారు.

మరోవైపు సామాజిక మాధ్యమాల్లో మతతత్వాన్ని రెచ్చగొట్టే సందేశాలను వ్యాప్తి చేస్తున్నారంటూ కేరళ ప్రభుత్వం 54 కేసులు నమోదు చేసింది. కొచ్చి పేలుళ్ల వెనుక పీపుల్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు అబ్దుల్ నజీర్ మౌదనీకి సంబంధం ఉందా? అనే అనుమానితులలో ఓ మహిళా వ్లాగర్ లసిత

పాలక్కల్, శ్రీరాజ్ ఆర్ అనే వ్యక్తిపై కూడా ఉన్నారు.

**కేరళ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి**

రాజీవ్ చంద్రశేఖర్‌పై పెట్టిన కేసును రాజకీయం గానూ, న్యాయపరంగానూ ఎదుర్కొంటామని బీజేపీ ప్రకటించింది. కొచ్చి పేలుళ్లను ఉగ్రవాద చర్యగా అభివర్ణించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవీ గోవిందన్‌తో పాటు హమాస్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చిన ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ ఎమ్మెల్యే ఎం.కే మునీర్, సీపీఎం నేత స్వరాజ్‌లపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని కేరళ బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ ఆరోపించారు. మలప్పురంలో హమాస్‌కు మద్దతుగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఇస్లామిస్ట్ గ్రూప్‌పై కేసు నమోదు చేయకపోవడాన్ని ఆయన ప్రస్తావించారు.

మరోవైపు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హమాస్‌ను బుజ్జగిస్తున్నారని ఆరోపిస్తూ ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసుకున్న ఇండీ కూటమి భాగస్వాములైన వీరిద్దరూ తనపై కేసు పెట్టారని.. కేరళలో దశాబ్దాలుగా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్‌డీపీఐ, పీఎఫ్ఐలకు వీరు అతిపెద్ద బుజ్జగింపుదారులని ఆరోపిస్తూ మరో ట్వీట్ చేశారు రాజీవ్ చంద్రశేఖర్. ఇలాంటి బుజ్జగింపుదారుల వల్లనే దేశంలో అనేకమంది అమాయకులు, భద్రతాదళాల సిబ్బంది ప్రాణాలు పోతున్నాయని ఆరోపించారు

**పేలుళ్ల వెనుక ఉగ్రకోణం ఉందా?**


కొచ్చి పేలుళ్ల వెనుక ఉగ్రకోణం ఉందా? కేరళ ప్రభుత్వం అసలు విషయాలను దాస్తోందా? మలప్పురంలో హమాస్ అనుకూల సభకు కొచ్చిలో యహోవాస్ విట్నెస్ ప్రార్థనా కార్యక్రమంలో పేలుళ్లకు ఎక్కడా లింకు కనిపించదు. కానీ ఈ మొత్తం వ్యవహారాన్ని జాగ్రత్తగా దర్యాప్తు చేస్తే అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. సాధారణంగా కేరళలో నాటు బాంబులు ఎక్కువగా వాడుతారు. కానీ కొచ్చి ఘటనలో ఐఈడీని ఉపయోగించారు. ఈ దాడిలో ఉగ్రవాద జాడలు స్పష్టంగా కనిపిస్తున్నాయి..

పేలుళ్లకు పాల్పడ్డానని ప్రకటించుకున్న డొమినిక్ మార్టిన్ విషయంలో ప్రాథమికంగా ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయి. యహోవాస్ విట్నెస్‌తో విభేదించి తాను పేలుళ్లకు కుట్ర పన్నానని, యహోవాస్ విట్నెస్ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని..వారిలో దేశభక్తి లేనందునే బయటకు వచ్చానని అతను చెప్పుకొచ్చాడు. సంస్థతో విభేదాలు ఉంటే బయటకు వచ్చే స్వేచ్ఛను కాదనలేం.. కానీ పేలుళ్లకు కుట్ర పన్నాల్సిన అవసరం ఏమిటి? మార్టిన్ చెప్తున్నది వాస్తవం కాదని తెలుస్తోంది..

## యహోవాస్ విట్నెసెస్ అంటే?

19వ శతాబ్దంలో అమెరికాలో అవిర్భవించిన ఉద్యమం ఇది.. 'యహోవాస్ విట్నెసెస్' (జోషువా విట్నెసెస్) క్రైస్తవ మతంలో ఒక విభిన్న సమూహం. భూమిపై దేవుని రాజ్య స్థాపన కోసం బైబిల్ సిద్ధాంతాలను ఆచరించే అసలైన క్రైస్తవులం తామేనని ఈ సంస్థ చెప్పుకుంటుంది. కానీ ఇతర క్రైస్తవులు ఈ గ్రూప్‌ను గుర్తించరు. యహోవాస్ విట్నెసెస్ సభ్యులు ఏసుక్రీస్తును దేవునిగా అంగీకరించరు. అంతేకాదు క్రిస్మస్, ఈస్టర్, పుట్టిన రోజులు, సెలవులు తదితర ఆచారాలను కూడా పాటించరు. యేసు, మేరీ మాత, పవిత్రాత్మ అనే త్రితత్వాన్ని గుర్తించరు. ఆత్మను, అమరత్వాన్ని, నరకాన్ని తిరస్కరిస్తారు. తమ విశ్వాసాలను "ది ట్రూత్" అని చెబుతారు. మానవ సమాజాన్ని నైతికంగా భ్రష్టుపట్టినట్లు, సైతాను ప్రభావంతో పరిగణిస్తారు. క్రైస్తవ మతానికి విరుద్ధంగా అన్యమత మూలాలు ఉన్నాయని భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 85 లక్షల మంది యహోవాస్ విట్నెసెస్‌లో సభ్యులుగా ఉన్నారు.

దేశభక్తి, జాతీయ గీతం, పతాకాలపై విముఖత ప్రదర్శిస్తారు.. ఈ కారణంగా ప్రపంచంలోని పలు దేశాలు వీరిని అనుమానంగా చూస్తాయి. మన దేశంలో కేరళలో కొన్ని దశాబ్దాలుగా ఈ యహోవాస్ విట్నెసెస్ ఉనికిలో ఉంది. వీరి సమావేశాలు కూడా కాస్త రహస్యంగా ఉంటాయి. 1986లో తొలిసారిగా కేరళలో ముగ్గురు విద్యార్థులు జనగణమన గీతాన్ని ఆలపించేందుకు, జాతీయ పతాకానికి వందనం చేసేందుకు తిరస్కరించారు. వీరిపై జరిపిన దర్యాప్తులో యహోవాస్ విట్నెసెస్ ఉనికి వెలుగులోకి వచ్చింది.




మార్టిన్ పేలుళ్లు జరిగిన కొచ్చి నుంచి 86 కిలోమీటర్ల దూరంలోని త్రిశూరు జిల్లాలో కడక్కర పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఇందు కోసం ఆయన నాలుగు గంటలపాటు ప్రయాణంచగా, ఈ వ్యవధిలో ఎందుకు కనిపెట్టలేక పోయారు? అంటే మార్టిన్ త్రిశూరులో ఉంటే, కొచ్చిలో ఇంకెవరైనా బాంబు పెట్టారా?

మన దేశంలో ఇప్పటి వరకూ జరిగి ఉగ్రవాద ఘటనలు, పేలుళ్ల వెనుక ఏదైనా సంస్థకానీ, కొందరు వ్యక్తులు కానీ ఉన్నట్లు తేలింది. కొచ్చి ఘటనను గమనిస్తే ఒక వ్యక్తి మాత్రమే ఇంత పెద్ద కుట్ర పన్నాడంటే నమ్మలేం.. ఇందుకు పకడ్బందీ ప్రణాళిక అవసరం. ఎంతో శిక్షణ పొందిన వారే ఈ పని చేయగలరు.. మార్టిన్‌కు ఎవరో శిక్షణ ఇచ్చి ఉండాలి. అంటే మార్టిన్‌ను ముందు పెట్టుకొని మరెవరో ఈ కుట్ర పన్నినట్లు అర్థమవుతోంది. ఆయన వాడిన 'దేశభక్తి' పదం జాతీయవాద సంస్థలను ఇరికించే కుట్రగా కనిపిస్తోంది. అసలు వ్యక్తులను కాపాడేందుకే డొమినిక్ మార్టిన్‌ను ముందు పెట్టి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందా?

**హమాస్‌తో కేరళకు లింకులు ఏమిటి?**

కొచ్చిలో జరిగిన యహోవాస్ విట్నెస్ ప్రార్థనా సమావేశాల్లో ఇజ్రాయెల్‌ను సమర్థించడం ఇక్కడ గమనించాలి. ఇందుకు పూర్తి వ్యతిరేకంగా మరోవైపు మలప్పురంలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా జమాతే ఇస్లామీ-సాలిడారిటీ యూత్ మూవ్‌మెంట్ సభ జరగడం కూడా గమనించాలి. ఎక్కడో ఖతార్‌లో దాగి ఉన్న హమాస్ అగ్రనాయకుడు ఖాలీద్ మషాద్ వీరికి ఎలా అందుబాటులోకి వచ్చారు?. వర్చువల్‌గా మాట్లాడేందుకు సాలిడారిటీ యూత్ మూవ్‌మెంట్ ఉపాధ్యక్షుడు సీటీ సుహైబ్ హమాస్ నాయకుడిని ఎలా సంప్రదించాడు? కేరళ వ్యక్తులకు హమాస్‌తో ఎలా లింకులు ఏర్పడ్డాయి?


ఐసిస్, అల్‌ఖైదా ఈ సంస్థల్లో పని చేసేందుకు కేరళ నుంచి పెద్ద సంఖ్యలో వెళ్లారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వంతో పాటు, విపక్ష కాంగ్రెస్ పార్టీ సంతుష్టీ కరణ విధానాలు పాటిస్తున్నాయి. తాజాగా ఈ రెండు పార్టీలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా కేరళ ప్రభుత్వం వాస్తవాలు దాస్తోందా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని ఐదు రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నిలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతు న్నాయి. ఈ దశలో పేలుళ్ల వెనుక ఉగ్రకోణం ఉందా? అనేది తేలాలంటే జాతీయ దర్యాప్తు సంస్థ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్‌లను రంగంలోకి దింపాల్సిందే..

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**


SURYA
MARCHING
—AHEAD WITH—
INDIA
Integrating India with state-of-the-art products. Adding bright colours to every Indian's life.
Spearheading the league of bringing a change. Setting new landmarks. Understanding global trends in business.
Anticipating challenges. Adopting faster. Upgrading business processes. And delivering.
Just like India, an ever-growing, ever-emerging nation, Surya has been scripting an awe-inspiring growth story for the last 5 decades. No wonder, it has come a long way since its incorporation back in 1973.
I am SURYA
CELEBRATING 50 YEARS OF TRUST
DURABLE PRODUCTS
ASSURED QUALITY
CONSUMER LIGHTING
PROFESSIONAL LIGHTING
APPLIANCES
FANS
PVC PIPES
STEEL PIPES
SURYA ROSHNI LIMITED
E-mail: consumercare@surya.in I www.surya.co.in I Tel.: +91-1147108000
Toll Free No.: 1800 102 5657
/suryalighting I /surya_roshni

ప్రత్యేక వ్యాసం

**నవంబర్ నెలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత ఉంది. బాలల దినోత్సవం, అంతర్జాతీయ బాలల చిత్రోత్సవం, అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఈ నెలలోనే నిర్వహిస్తారు. నవంబర్ 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.**




# బాలల హక్కుల రక్షణ అంటే భవిష్యత్తుకు భరోసా

నేటి బాలలే రేపటి నవ సమాజ నిర్మాతలు. ఈ ఆశయంతోనే నవంబర్ 20, 1959న బాలల హక్కుల ప్రకటనను ఐక్య రాజ్యసమితి సర్వ సభ్య సభ వెలువరించింది. ఆ రోజు నుంచి ప్రపంచ దేశాలు బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నాయి.

బాలల మనుగడకు అవసరమైన అంశాలు ఎన్నో ఉన్నాయి. భద్రత, గుర్తింపు, పోషకాహారం, ఆరోగ్యం, అభివృద్ధి, విద్య, వినోదం, కుటుంబం, సురక్షితమైన పర్యావరణం, బాలల పట్ల నిర్లక్ష్యం వైఖరి, బాలల అక్రమ రవాణా, లైంగిక దాడుల నుండి రక్షణ, బాలల మనోభావాలు పంచుకోవడం వంటివన్నీ అందుకు అవసరమే. బాలల హక్కుల రక్షణ అంటే వారి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కూడా. వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించడం, కాలాను గుణంగా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, చట్టాల అమలు చర్యల మీద అవగాహన, చైతన్యం కలిగించాలి. ఈ ఉద్దేశంతో పలు సదస్సులు, కార్యశాలలు, గోష్టులు ఆ రోజు నిర్వహిస్తారు.

ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ బాలల కోసం 1946లో యూనిసెఫ్‌ను స్థాపించింది. బాలల హక్కుల పరిరక్షణ కోసం, వారి పురోభివృద్ధి సమగ్ర వికాసాల కోసం మానవతా దృక్పథంతో ఈ సంస్థ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సమితి సభ్యదేశాలు అమలు చేయాలని కూడా సూచించింది. యూనిసెఫ్ 155 దేశాలలో విస్తరించింది. ఈ కృషిని గుర్తించిన స్వీడిష్ అకాడమి సంస్థకు 1965లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చింది.


ఐరాస ఆధ్వర్యంలోనే 1989లో బాలల హక్కుల కోసం చట్టబద్ధమైన ఒక అంతర్జాతీయ ఒప్పందం జరిగింది. అదే కన్వెన్షన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ ద చైల్డ్. కన్వెన్షన్ ఎప్పటికప్పుడు బాలల హక్కుల రక్షణ, సమగ్ర అభివృద్ధికి దోహదపడే చర్యలు చేపట్టింది. ఇంకా బాలల ఎదుగుదల, హక్కుల రక్షణకు 2007 మార్చిలో మరొక చట్టం చేసింది. ఇదే చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ నేషనల్ కమిషన్. చైల్డ్ రైట్ ఆర్గనైజేషన్ ప్రభుత్వ విభాగాలు, డ్వాక్రా గ్రూపులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు బాలల హక్కుల రక్షణ గురించి చైతన్యం, అవగాహన కలిగిస్తాయి.

బాలల హక్కులు కూడా మానవహక్కులే. బాలల సమగ్ర వికాసానికి బాలల హక్కులను మానవ హక్కులుగానే పరిగణించాలి. బాలల ఆత్మ గౌరవ రక్షణ కూడా సమాజం బాధ్యత. బాల్యానికి భరోసా కల్పించాలి. బాలల సృజనాత్మకతను వెలికితీసి మనోవికాసానికి దోహదపడే కార్యక్రమాలు చేపట్టాలి. వారి సామాజిక ఎదుగుదలకు అవకాశాలు కల్పించాలి. బాలల మీద లైంగిక దాడులు, అక్రమ రవాణాలను వ్యతిరేకించడం సామాజిక బాధ్యతగా గుర్తించే విధంగా చైతన్యం కలిగించాలి.

కానీ ఇంత కృషి జరుగుతున్నా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలల హక్కుల రక్షణ కలగానే మిగిలింది. భారతదేశం కూడా బాలల హక్కుల రక్షణకు మరింత పాటు పడవలసి ఉంది. ఫోక్స్ చట్టం, నిర్భయ చట్టం, ఉచిత నిర్బంధ విద్య, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం చేసినప్పటికి వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో విద్యా సంస్థల్లో బాలలను శారీరకంగా హింసించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఉల్లంఘించిన వారిని ఇండియన్ పీనల్ కోడ్ కింద కఠినంగా శిక్షించవచ్చు. శారీరక శిక్షలు బాలల లేత మనసులపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కఠిన శిక్షల వల్ల వారిలో ఆగ్రహం, ఆత్మన్యూనతా భావం పెరిగి, కుంగిపోతారు. ఆందోళనకు, ఒంటరి తనానికి గురై కుంగుబాటుతో కుదేలై నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతారు. ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని కోల్పోతారు. ఇది పగ, ప్రతీకారం పెరిగేలా చేస్తుంది. బాల్యదశలో హింసకు గురైన బాలలు పెరిగి పెద్దవారైన తరువాత తోటివారితో హింసా ప్రవృత్తితో వ్యవహరిస్తారు. పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన బాలలు, ఇంటి నుంచి పారిపోయి వచ్చి దిక్కూ మొక్కూ లేకుండా రోడ్లపై తిరిగే వీధి బాలలు, హోటళ్లలో పనిచేసే బాలలు ఆ స్థితికి చేరడానికి కారణం శారీరక హింసలేనని అనేక సర్వేలు వెల్లడించాయి.

బాలల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది. దేశ భవిష్యత్తు బాలల నైపుణ్యాల వృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. జీవన నైపుణ్యాల మీద బాలలకు బాల్యదశ నుండే అవగాహన కల్పించాలి. జీవన విలువలు గుర్తించే వీలు కల్పిస్తూ పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం ప్రవేశపెట్టాలి. సామాజిక విలువలు, సంబంధాలు, సంస్కృతి, సాంస్కృతిక విలువల పట్ల అవగాహన, చైతన్యం కలిగించాలి. రేపటి పౌరులని మరువకుండా భవిష్యత్తులో మానవ వనరులుగా గుర్తించాలి. వారి మెరుగైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం పౌర సమాజం స్వచ్ఛంద సంస్థలు వారి హక్కుల రక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ★



**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం, కరీంనగర్



# దీపాలయం

రెండు మాసాలలోనే భవ్య రామమందిరంలో ప్రతిష్ఠా కార్యక్రమం జరగబోతున్న అయోధ్యలో ఈ దీపావళికి కొత్త రికార్డు నమోదయింది. సరయూ నదీతీరంలోని 51 ఘాట్లలో 11వ తేదీ రాత్రి 22.23 లక్షల ప్రమిదలలో దీపాలు వెలిగాయి. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చోటు సంపాదించింది. క్రితం ఏడాది 17 లక్షల దీపాలు వెలిగించి రికార్డు సృష్టించారు. ఈ ఏడాది ఆ రికార్డును అధిగమించారు. 2017లో ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ దీపోత్సవ సంప్రదాయం ఆరంభించారు. మొదట 51,000 జ్యోతులకే పరిమితమయ్యారు. తరువాత క్రమంగా వాటి సంఖ్య పెంచారు. 2019లో 4.10 లక్షలు, 2020లో దాదాపు 6 లక్షలు, 2021లో 9 లక్షల దీపాలు వెలిగించారు. 2022లో 17 లక్షల దీపాలు వెలిగాయి.





రంగాహరి
(డిసెంబర్ 5, 1931-
అక్టోబర్ 29,2023)

**కరణీయమ్ కృతమ్ సర్వమ్ తజ్జన్మ సుకృతిమ్ మమ ధన్యోస్మి**
**కృతకృత్యోస్మి గచ్ఛామద్య చిరం గృహమ్ కార్యార్థమ్ పునరాయాదుమ్**
**తథాప్యా శాస్త్రిమే హృది మిత్రైః సహ కర్మకురువన్ స్వాంతః**
**సుఖమవాప్నుయాత్ ఏషాచేత్ ప్రార్థనమ్ దృష్ట్వా క్షమస్వ**
**కరుణానిధే కార్యమిదమ్ తవైవాస్తి తావకేచ్ఛా బలీయసి**
**(నేను చేయవలసిన కార్యం చేసి కృతకృత్యుడనై ఇంటి వెళ్లిపోతున్నాను. సంఘకార్యం కోసం ఈ కార్యకర్తల మధ్య మళ్లీ పుట్టించమని ప్రార్థిస్తున్నాను.)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మాణం ఒక మహాయజ్ఞం. అందుకు పాటుపడినవారంతా రుషితుల్యులు. రంగాహరి అలాంటివారిలో ఒకరు. నిరాడంబర జీవితం, నిండైన వ్యక్తిత్వం వారిది. ఆయన ఒక ఆర్షవిజ్ఞాన ఖని. ఆధునికతను మథించిన జ్ఞాని.ఆర్ఎస్ఎస్ సిద్ధాంతవేత్తలలో అగ్రగణ్యులు రంగాహరి. రంగాహరి, ఆర్. హరి, హరి... సంఘంలో ఆయనకు ఉన్న పేర్లు ఇవి. గాంధీజీ హత్య తరువాత దేశవ్యాప్తంగా అరెస్టయిన వారిలో ఆయన ఒకరు. అంటే 75 ఏళ్ల సంఘ ప్రస్థానానికి ఆయన ప్రత్యక్ష సాక్షి. సంఘం మీద నిషేధం ఎత్తివేయాలని కోరుతూ దేశమంతటా జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నందుకే డిసెంబర్ 1948లో ఆయనను అరెస్టు చేసి ఏప్రిల్ 1949 వరకు నిర్బంధంలో ఉంచారు. దీనితో ఆయన బీఏ చదువు ఆగిపోయింది. రాజనీతిశాస్త్రం, చరిత్ర, సంస్కృతం ఐచ్ఛికాంశాలుగా బీఏ చదువుతూ ఉండగానే ఆ సంక్షోభం తలెత్తింది. ఆర్ఎస్ఎస్ మీద నిషేధం ఎత్తివేసిన తరువాత మాత్రమే ఆయన విడుదలయ్యారు. తరువాత చదువు కొనసాగించారు. బీఏ తరువాత ప్రత్యేకంగా సంస్కృతం చదువుకున్నారాయన. ఆ తరువాతే మే 3, 1951న ఆయన తాలూక ప్రచారక్‌గా బాధ్యత స్వీకరించారు. సంవత్సరం తరువాత జిల్లా ప్రచారక్ అయ్యారు. ఆపై విభాగ్ బాధ్యతలు నిర్వహించారు. కేరళ 1950 దశకం నుంచి కమ్యూనిస్టు ప్రభావంలోనే ఉండేది. ఈఎంఎస్ నంబూద్రిపాద్ వంటివారి నాయకత్వంలో కమ్యూనిస్టులు ఇతర సంస్థల పట్ల జులుం ప్రదర్శించే వారు కూడా. అలాంటి నేపథ్యంలో అక్కడ సంఘ బాధ్యతలు నిర్వహించడం అసిధారావ్రతమే.

కొద్దిగా గమనించినా చాలు, ఒక వ్యక్తిలో, ఒక జీవితంలో ఇంత కృషి ఎలా సాధ్యమన్న ప్రశ్న వస్తుంది. దారుణమైన ప్రతికూలతల మధ్య కేరళ కార్యక్షేత్రంలో ఆయన సాహసోపేతంగా పనిచేశారు. భారతీయ పురాణాల మీద విలువైన వ్యాఖ్యానాలు రచించారు. సంఘ చరిత్ర అనదగిన సంపుటాలు వెలువరించారు. ఆర్ఎస్ఎస్ ప్రవాహశీలత అఖండంగా కొనసాగుతున్నదంటే రంగాహరి వంటి మహనీయులు ఇందుకోసం జీవితాలను త్యాగం చేయడమే కారణం. అందుకే ఆ జీవితం పరిపూర్ణమైనది. ఎప్పటికీ మార్గదర్శకమైనది.

ఆర్ఎస్ఎస్ ఎదుర్కొన్న అన్ని నిర్బంధాలు రంగాహరి అనుభవంలోనివే. అత్యవసర పరిస్థితి (జూన్ 25,1975–మార్చి 21,1977) స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం. ఆ సమయంలో కేరళలో ఆజ్ఞాతంలో ఉంటూ పనిచేసిన ముగ్గురు ప్రముఖ నాయకులలో రంగాహరి ఒకరు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఏర్పడిన లోక్‌సంఘర్ష సమితి కేరళ ప్రాంత బాధ్యతలు కూడా ఆయన నిర్వహించారు. మిగిలిన ఇద్దరు కె.భాస్కర రావు, పీఎం అథవ్‌జీ. కేరళలో జరిగిన ఆజ్ఞాత పోరాటంలో ఆ ముగ్గురే కీలకం. ఆ సమయంలో సంఘం తరపు రహస్య పక్ష పత్రిక 'కురుక్షేత్ర'ను ఆయనే మలయాళంలో వెలువరించేవారు. ఆ కాలంలో అజ్ఞాతంలో ఉండి పనిచేసిన వారికి నాలుగు మెతుకులు దొరకడమే దుర్లభంగా ఉండేది. అయినా రంగాహరిగారితో ప్రయాణం, ఆయన బైఠక్‌లు వింటే ఎలాంటి అతిశయోక్తి లేకుండా చెప్పాలంటే పంచభక్ష్య పరమాన్నాలను మరిపించేవి. ఆయనతో ప్రయాణాలు అలాంటి కాలంలో కూడా విహార యాత్రలను మరిపించేవి. అంత ఉక్కపోతలోనూ ఆయన సమక్షం మలయ మారుతంలా ఉండేది.

అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత కురుక్షేత్ర పత్రిక ప్రచురణను బాహాటంగా

## స్వయంసేవకులను తీవ్ర విచారంలో మిగిల్చి వెళ్లిపోయారు



ఆదర్శవంతమైన వ్యవహార సరళి, వాస్తవికత కలిగిన కార్యకర్త, గొప్ప చింతనాపరులు రంగాహరి మరణం మమ్మల్ని కలచివేసింది. మమ్మల్నందరినీ ప్రోత్సహిస్తూ ఉండే అనుభవజ్ఞులాయన. ఆయన పరిపూర్ణమైన, అర్థవంతమైన జీవితం గడిపారు. ఆయన అఖిల భారత బౌద్ధిక్ ప్రముఖ్‌గా ఉన్నప్పుడు ఆయన పరిచయంలోకి వచ్చిన ఎందరో స్వయంసేవకులు ఈ రోజు తీవ్ర విచారంలో మునిగిపోయారు. అంత్యదశలో కూడా శరీరం సహకరించడం లేదన్న సంగతి తెలిసి కూడా ఆయన తన అధ్యయనం, రచనా వ్యాసంగాలను విరమించుకోలేదు. తనను కలుసుకోవడానికి వచ్చిన స్వయంసేవకులను కూడా ప్రశాంతవదనంతో పలకరించేవారు. 'పృథ్వీస్తూకం' మీద ఆయన రాసిన వ్యాఖ్యానం ఈ అక్టోబర్ 11న ఢిల్లీలో విడుదలైంది. తను పెద్దగా మాట్లాడలేకపోయినా, మిగిలిన వక్తల ఉపన్యాసాలను ఆస్వాదిస్తున్నట్టు ముఖకవళికలతో వ్యక్తీకరించారు. వ్యక్తిగతంగా, సంఘం తరపున ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని కోరుకుంటున్నాను.

**(సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్‌భాగవత్ సంతాప సందేశం/ఎక్స్ ద్వారా)**

ప్రారంభించి, ఆ బాధ్యతను రంగాహరిగారికి అప్పగించారు. కేరళ వంటి చోట ఆయన 1983 నుంచి 1994 వరకు ప్రాంత ప్రచారక్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1991లో బౌద్ధిక్ ప్రముఖ్‌గా ఎంపికై 2005 వరకు కొనసాగారు. తరువాత ఆసియా, ఆస్ట్రేలియాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిందూ స్వయంసేవక్ సంఘ్‌కు ప్రభారిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కాలంలోనే ఆయన 22 దేశాలలో పర్యటించారు. సంఘ క్రియాశీలక బాధ్యతల నుంచి పూర్తిగా విరమించుకున్న ఖరీదును కూడా రాసి పెట్టేవారు. ఒకసారి రంగాహరి గారు ఒకరితో సరదాగా అన్నారట, 'గురూజీ ఉత్తరాలు పరిశీలిస్తే భారతీయ తపాల వారి ధరవరల చరిత్ర బాగా తెలుస్తుంది' అని. ఆ ఉత్తరాలన్నింటిని పూర్తిగా చదవడం వల్ల సంఘ చరిత్ర ఆయనకు పరిపూర్ణంగా తెలిసింది.

కేరళలోని కోజికోడ్‌లో 1942లో తొలిశాఖను స్థాపించినవారు దత్తోపంత్ ఠేంగ్డీ అని చెప్పుకోవడం పరిపాటి. కానీ గురూజీ ఉత్తరాలను పరిశీలించిన తరువాత తెలిసిన విషయం మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన ప్రచారక్ థెలక్‌జీ కేరళలో శాఖను ప్రారంభించారు. 1941లోనే ఆయన కేరళలో తిరువనంతపురం, కొల్లాం జిల్లాలలో శాఖలు ప్రారంభించడమే కాదు, నాగపూర్‌లో జరిగే శిక్షావర్గలకు కూడా కేరళ నుంచి స్వయంసేవకులను ఆయన తీసుకువెళ్లారు. ఈ సమాచారం తెలిసిన మరుసటి సంవత్సరమే రంగాహరి మధ్యప్రదేశ్‌లో పర్యటించవలసి వచ్చింది. అప్పుడు థెలక్‌జీ ఆచూకీ తెలుసుకుని వెళ్లి ఆయనను

# ఈ కార్యకర్తల మధ్యనే నన్ను మళ్లీ పుట్టించు భగవంతుడా!

తరువాత ఆయన అధ్యయనానికి, ఆరోగ్యం సహకరించిన మేర ఉపన్యాసాలు, రచనా వ్యాసంగాలకే అంకితమయ్యారు.

రంగాహరి బహు భాషా పండితులు. మలయాళం, సంస్కృతం, హిందీ, కొంకణి, మరాఠీ, తమిళం, ఆంగ్ల భాషలలో ఆయన ప్రావీణ్యం లోతైనది. మలయాళం, హిందీ, ఇంగ్లిష్, కొంకణి భాషలలో పుస్తకాలు రాశారు. 'శ్రీగురూజీ సమగ్ర' పేరుతో హిందీలో వెలువడిన12 సంపుటాలు ఆయన చేతుల మీదుగానే రూపొందాయి. హిందీలో గురూజీ జీవితచరిత్రను కూడా ఆయనే రాశారు. ఇందులో శ్రీగురూజీ సమగ్ర సంకలనాల పని ఒక వ్యక్తి చేయగలిగినది కాదు. అది వారికే సాధ్యమైంది. రెండవ సర్‌సంఘచాలక్‌గా గురూజీ ప్రయాణం, ఆయన రాసిన వేలాది లేఖల నుంచి సమాచారం తీసుకున్నారు. ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం (నాగపూర్) నుంచి గురూజీ రాసిన ప్రతిలేఖకు ఆయన సహాయకుడు ఒకరు నకలు తీసేవారు. గురూజీ హిందీ, ఇంగ్లిష్, మరాఠీలలో లేఖలు రాసేవారు. ఆ సహాయకుడు కార్డు, కవరు, స్టాంప్‌ల



బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాళి

కలుసుకున్నారు. అఖిల భారత బౌద్ధిక్ ప్రముఖ్ తనను చూడడానికి రావడంతో థెలక్‌జీ విస్తుపోయారు. ఈ బౌద్ధిక్ ప్రముఖ్ తాను శాఖలు ప్రారంభించిన చోటు నుంచి వచ్చినవారని తెలిసి మరింత ఆనందించారాయన.

గురూజీ శతజయంతికి గురూజీ సమగ్ర 12 సంపుటాల పని మొదలుపెట్టారు. 2004-2006 మధ్య ఒక బృందం సహకారంతో ఆయన పని పూర్తి చేశారు. తరువాత అదే మిగిలిన భారతీయ భాషలలోకి అనువదించారు. అయితే ఏ సంపుటిలోను కూడా తన పేరును వేయడానికి ఆయన ససేమిరా అంగీకరించలేదు. ఆఖరికి ఉపోద్ఘాతంలో కూడా పేరును ప్రచురించలేదు. అందుకు ఆయన చెప్పిన కారణం విశిష్టమైనది. స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ జీవిత, రచనల సంకలనాలు చేసిన వారి పేరు కనిపించదని, తాను కూడా వారి బాటలోనే నడుస్తానని రంగాహరి చెప్పారు. ఆయన జీవితంలో అనేక అద్భుత గ్రంథాలను రచించారు.

కానీ ఎక్కడా రచయిత పేరుకు ప్రాముఖ్యం ఇవ్వలేదు. తరువాత ఆయన గ్రంథాలలో ఒకదానికి పురస్కారం ఇవ్వదలుచుకున్న ఒక సంస్థ సహాయకుల ద్వారా ఆయనకు సమాచారం ఇచ్చింది. అప్పుడు కూడా ఆయన ఒక ప్రచారక్‌గా తాను పురస్కారాలకు దూరమని చెప్పారు.

గురూజీ మంత్రదీక్ష తీసుకున్న సంగతి కూడా గురూజీ రచనల సంకలనం సమయంలో రంగాహరి తెలుసుకున్నారు. స్వామి అఖండానంద గురూజీకి మంత్రదీక్ష ఇచ్చారు. అఖండానంద అంటే స్వామి వివేకానందుల 15 మంది అంతేవాసులలో ఒకరు. రంగాహరి జ్ఞాపకశక్తి అమోఘం. డిసెంబర్ 2021లో ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వచ్చి పరామర్శిం చారు. ఆ ఇద్దరు కలుసుకోవడం అది రెండోసారి మాత్రమే. తరువాత గోవా గవర్నర్ పిఎస్ శ్రీధరన్ పిళ్లై పరామర్శకు వచ్చారు. ఆయన రచయిత కూడా. అందుకే రంగాహరి అంటే విశేషమైన గౌరవం. ఈ గవర్నర్ తన సహాయకుడిని (ఏడీసీ) పరిచయం చేశారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు అని అడిగితే కర్ణాటక అని చెప్పారాయన. తరువాత తండ్రి పేరు అడిగారు. ఆ పేరు వినగానే రంగాహరి ఆయన ఫలానా సంవత్సరంలో ఫలానా చోట జరిగిన 20 రోజుల సంఘ శిక్షావర్గలో పాల్గొన్నారని చెప్పారు. తరువాత అది అక్షరాలా నిజమని తేలింది. కేరళ సీపీఎం ప్రముఖుడు ఎంఎం లారెన్స్, రంగాహరి సెయింట్ అల్బర్ట్ పాఠశాలలో సహాధ్యాయులు. వారిది ఎర్నాకులం. తరువాత కూడా ఆ ఇద్దరి మధ్య స్నేహం కొనసాగింది. లారెన్స్ సంతానం కూడా రంగాహరిని చూసి వెళ్లేవారు.

రంగాహరి క్రీయాశీలకంగా లేకపోయినప్పటికి సంఘ పెద్దలు ఆయన సలహాలను స్వీకరించేవారు. పూజనీయ కేఎస్ సుదర్శన్‌జీ సంఘ నిర్ణయాల విషయంలో రంగాహరిని తన మార్గదర్శకునిగా భావించేవారు. డాక్టర్ మోహన్ భాగవత్ కూడా ఇదే సంప్రదాయం కొనసాగించారు. రంగాహరి మరణం ఆర్ఎస్ఎస్ ప్రేరణతో నడిచే సంస్థలు, వ్యక్తులకే కాదు, దేశంలోని జాతీయవాద శక్తులన్నింటికీ అశనిపాతం వంటిదే. ఆయన గురించి ఎక్కువ మందికి తెలిసి ఉండదు. ఆయనను తక్కువ మంది మాత్రమే గుర్తు పడతారు. కానీ ఒక జ్ఞానిగా, మేధావిగా, ఆధునిక జాతీయవాదం మీద ఆయన వేసిన ముద్ర దృఢమైనది. ఆయన ఉపన్యాసం ఒక్కసారి విన్నా అది బోధపడుతుంది. ఆధునిక సాంస్కృతిక జాతీయవాదానికి ఆయన సరికొత్త భాష్యం చెప్పారు. ఆయన ఎంత తాత్త్వికుడో అంత సంఘటనా శక్తిసంపన్నులు కూడా. కేరళ వంటి భూమిలో ఆర్ఎస్ఎస్, అనుబంధ సంస్థలు నిలదొక్కుకుని నడుస్తున్నాయంటే దాని వెనుక ఉన్నది రంగాహరి వ్యక్తిత్వం, జీవితకాల కృషి.

కార్యక్షేత్రంలో ఇంత సమున్నత విజయం సాధించిన రంగాహరి కలానికి కూడా ఎంతో శక్తిసామర్థ్యాలు ఉన్నాయి. రామాయణ, భారతాల గురించి ఆయన కొన్ని వ్యాఖ్యానాలు రాశారు. 'మహాభారతంలో యుధిష్టిరుడు' అన్న పుస్తకంలో అలాంటివాటిలో ఒకటి. మహా భారతంలో కర్ణుడు అనే పుస్తకంలో అసలు కర్ణుడి పాత్రకు కొత్త భాష్యం ఇచ్చారాయన. విదురుడు, ద్రౌపది, భీష్ముడు, వ్యాసుడి నారదుడు, వ్యాసుడి కృష్ణభగవానుడు వంటి పుస్తకాలు ఆయన రాశారు. రామాయణ అంతర్ బహిర్ చిత్రం అన్న వ్యాఖ్యానం కూడా ఎంతో విలువైనది. భద్రకాళి చరితమ్ మరొక అమూల్య భాష్యం. శ్రీపాద్ దామోదర్ సాత్వేత్కర్ హిందీలో రాసిన 'వేదాలలో జాతీయత భావన'ను రంగాహరి మలయాళంలోకి అనువదించారు. డాక్టర్ హెడ్గెవార్ ఎంపిక చేసిన ఉత్తరాలు, సంఘ పరిణామ చరిత్ర, హిందూ సంస్కృతిపై పండిత్ ఎస్‌డి సాత్వేత్కర్ వ్యాసాల సంకలనం ఆయన రచించారు. సంస్కృతం నుంచి శంకరాచార్య ప్రశ్నోత్తరిని ఆయన అనువదించారు. ఏ విధంగా చూసినా యాభయ్ వరకు పుస్తకాలను ఆయన కలం వెలువరించింది.


రంగాహరి ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థిద్దాం! ★



**ఆంధ్రప్రదేశ్‌లో మద్యం, ఇసుక అవినీతిపరుల ఆదాయ వనరులుగా మారాయి. వాటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడినట్లు ప్రచారం జరుగుతోంది. ఎలాగోలా అధికారం సాధిస్తే చాలు రాష్ట్రం మొత్తం తమ సొంతమైనట్లు, అయిదేళ్లలో యథేచ్ఛగా దోచుకోవచ్చనేది రాజకీయ పార్టీల ఆలోచనగా కనిపిస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో ఇసుక, మద్యం ద్వారా రూ. వేల కోట్లు దోపిడీ జరిగినట్లు తెలుస్తోంది. ఏడాదికి కనీసం రూ.50 వేల కోట్ల చొప్పున అయిదేళ్లలో 2.50 లక్షల కోట్ల మద్యం వ్యాపారం జరిగిందని, ఈ ఆదాయంలో 70 నుంచి 75 శాతం అవినీతి చోటు చేసుకుందని వివిధ వర్గాల ఆరోపణ. అలాగే ఇసుక సరఫరాలో కూడా ప్రతి నెలా వందల కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.**

వైసీపీ అధికారంలోకి రావడమే తడవు మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తుందని ప్రకటించింది. ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు డిస్టిలరీల యాజమానులను బెదిరించి వాటిని తాము తీసుకుని ప్రభుత్వానికి మద్యం సరఫరా చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. తమ మద్యం అలవాటును అవకాశంగా తీసుకుని నాసిరకమైన మద్యం తయారు చేసి, దానినే 3 రెట్లు ధరలు పెంచి ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇది తమను ఆరోగ్యపరంగానూ, ఆర్థికంగానూ దెబ్బతీస్తోందని వారు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. పైగా మద్యం అమ్మకాల్లో ఏ మాత్రం పారదర్శకత లేదని, పావు వంతు మాత్రమే వాస్తవ అమ్మకాలుగా చూపి మిగతా ముప్పావు వంతు అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మొత్తం ఏడాదికి రూ.35 వేల కోట్లకు పైగా ఉన్నట్లు ప్రచారం కావడంతో ప్రజల్లో పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విపక్షాల ఆరోపణల ప్రకారం, ఏడాదికి రూ.55 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే అందులో రూ. 25 వేల కోట్లు మాత్రమేనని ప్రభుత్వం లెక్కలు చెబుతోందని, మిగతా మొత్తం పెద్దల జేబుల్లోకి వెళ్లిపోతుందనేది ఆరోపణ. ఇదిలాఉంటే చంద్రబాబు హయాంలో మద్యం కంపెనీలకు అక్రమంగా అనుమతులు ఇచ్చారంటూ సీఐడీ కేసు పెట్టి ఆయనను ఎ-3గా ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

రాష్ట్రంలో ఇసుక దోపిడీ వ్యవహారం ప్రజలను నిశ్చేష్టులను చేస్తోంది. భవన నిర్మాణాలకు మూలాధారమైన ఇసుక ద్వారా ప్రభుత్వానికి నెలకు రూ.188 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా రూ. 63 కోట్లు మాత్రమేనని లెక్క చెబుతున్నారు. మిగిలిన మొత్తం (రూ. 125 కోట్లు) తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతోందని ఆరోపణ. ఈ లెక్కన 16 మాసాల్లో రూ.రెండు వేల కోట్ల ఇసుక నగదు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని బీజేపీ బహిరంగ విమర్శలు చేసింది.



టి.ఎన్. భూషణ్

# విస్తుగొలిపే సహజ వనరుల లెక్కలు



వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇసుక నూతన విధానం పేరుతో కొన్ని నెలల పాటు ఇసుక సరఫరాను నిలిపివేసింది. ఆ సమయంలో బ్లాక్ మార్కెట్‌లో అత్యధిక రేట్లకు అమ్మారు. తర్వాత కొత్త పాలసీ ప్రకటించారు. తర్వాత మరోటి. కాని ఇసుక మాత్రం అందుబాటులోకి రాలేదు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, 2021 మే 3న కొత్త విధానం తీసుకొచ్చారు. ఆయా జోన్లను కలిపి ఇసుక తవ్వకాల్లో ఏ మాత్రం అనుభవం లేని ఢిల్లీకి చెందిన జయ ప్రకాష్ పవర్ వెంచర్స్‌కు కాంట్రాక్టు కట్టబెట్టారు. పోటీదారులు లేకుండా చేసి కేవలం రూ.760 కోట్లు ఏటా రాయల్టీ చెల్లించేలా అప్పగించారనేది ఆరోపణ. సబ్ లీజుకు ఇవ్వరాదనే నిబంధనను తోసిరాజంటూ ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడైన శేఖర్ రెడ్డికి చెందిన టర్న్‌కీ ఎంటర్ ప్రైజెస్‌కు సబ్ లీజుకు ఇచ్చారంటున్నారు. ఆ తర్వాత ఆయన బయటకు వెళ్లిపోయారు.

అధికారికంగా 110 రీచ్‌లల్లో ఇసుక తవ్వకాలు అని చెబుతూ 500కు పైగా రీచ్‌లల్లో ఇసుక దోచేసినట్లు ప్రతిపక్షాల ఆరోపణ. నిబంధనల ప్రకారం కలెక్టర్, మైనింగ్ ఏడీ అనుమతులతో ఇసుక తవ్వకాలు జరగాల్సి ఉండగా జేపీ వెంచర్స్ గుమాస్తా ఇచ్చే అనుమతులతోనే తవ్వకాలు జరుగుతున్నాయంటున్నారు. ఇసుక తవ్వకాల్లో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిబంధనలు కూడా పాటించడం లేదట. రాష్ట్రంలో అత్యధిక శాతం బీ1 కేటగిరీ రీచ్‌లు ఉన్నట్లు చెపుతూ నదీ గర్భంలో సైతం రహదార్లు నిర్మించి భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం. జేపీ వెంచర్స్‌కు ఈ ఏడాది మే నెలలో ఒప్పందం పూర్తయినా, అధికారపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు అనధి కారికంగా ఇసుకను తరలించుకుంటూ వైసీపీ ప్రభుత్వ పెద్దలకు నెలవారీగా సొమ్ము ముట్ట చెప్పారనేది ఆరోపణ. దీనిపై ప్రచారం జరగడంతో ఇప్పుడు అధినేత బంధువులకు ఇసుక కాంట్రాక్టు కట్టబెట్టేందుకు కొత్త నాటకానికి తెరలేపారంటున్నారు. ఇసుక టెండర్లు తమ వారికి కట్టబెట్టేందుకు టెండర్ నిబంధనలను మార్చేసి డాక్యుమెంట్ ధరను రూ.29.5 లక్షలుగా నిర్ధారించారట. వైసీపీ ప్రభుత్వం ఉన్న ఆరునెలల్లో రాష్ట్రంలో ఉన్న ఇసుకంతా దోచేయాలన్నదే ప్లాన్‌గా విమర్శలొస్తున్నాయి. ప్రకృతి ప్రసాదించిన సహజవనరుల్లో వీరు దేనిని వదలడం లేదు. ఇసుకతో పాటు బైరైటీస్, బాక్సైట్, లేటరైట్, రాక్సీ గ్రానైట్, సిలికా అన్నింటిని దోచేస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే చంద్రబాబుపై ప్రభుత్వం మరో కేసుపెట్టింది. ఉచిత ఇసుక పాలసీ ద్వారా అవినీతికి పాల్పడ్డారంటూ రాష్ట్ర భూగర్భ, గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ నవంబర్ ఒకటో తేదీన ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది.

వైసీపీ సర్కారు అమలు చేసిన మద్యం, ఇసుకల విధానం పేదలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఈ రెండు అంశాలు పేదలను తీవ్ర ఇబ్బందులకు పాలుచేశాయి. ముఖ్యంగా ఇసుక అందుబాటులో లేకపోవడం, బ్లాక్ మార్కెట్‌లో ధర ఎక్కువగానే ఉండటంతో నిర్మాణరంగం కుదేలైంది. నిర్మాణ రంగంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. కొందరు అప్పులపాలైతే కొందరు ఆకలికి తట్టుకోలేక మరణించారు. అదే సమయంలో మద్యాన్ని రెండు రెట్లు అధిక ధరలకు విక్రయించడంతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ అయిపోయాయి. దానికి తోడు అనారోగ్యం పీడించడంతో ప్రభుత్వం అమ్మే మద్యం నాణ్యతపై అనుమానాలు కలిగాయి. ఈ మద్యాన్ని చెన్నైలోని లేబ్‌లో కూడా పరిశీలించగా ఇది నాసిరకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

మద్యాన్ని రెండు రెట్లు అధిక ధరలకు విక్రయించడంతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ అయిపోయాయి. దానికి తోడు అనారోగ్యం పీడించడంతో ప్రభుత్వం అమ్మే మద్యం నాణ్యతపై అనుమానాలు కలిగాయి. ఈ మద్యాన్ని చెన్నైలోని లేబ్‌లో కూడా పరిశీలించగా ఇది నాసిరకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

ఇసుక, మట్టి అక్రమ సరఫరా మద్యం దోపిడి చేస్తున్నట్లు ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు కూడా ప్రభుత్వ కేంద్రీకృత దోపిడీని విమర్శిస్తూ గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదుచేస్తూ ఈ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. 2024 ఎన్నికల్లో మరో ప్రభుత్వం వస్తే, అప్పుడు వైసీపీపై కూడా ఇసుక, మద్యం విక్రయాలపై కేసులు నమోదు కావచ్చు. మొత్తం మీద ఇసుక, మద్యంపై భారీగా అవినీతి జరిగిందనేది వాస్తవంగా కనిపిస్తోంది. 'మీరెక్కువ తిన్నారంటే మీరెక్కువ తిన్నారం'టూ ప్రభుత్వం గత ప్రభుత్వం పరస్పరం విమర్శించుకుంటూ ప్రజల దృష్టిలో దోషులుగా నిలబడ్డాయి. రూ. వేల కోట్లు దోచుకుపోతున్న పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. 2024 ఎన్నికల్లో ఈ పార్టీలకు గుణపాఠం బుద్ధిచెప్పాలని నిర్ణయించుకున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

## 'జాగృతి'.. అమృతోత్సవ భారతి

# 'ఆత్మప్రబోధం'

**భా**రత ఇతిహాసాల్లో 'ఆత్మప్రబోధం' కొత్త కాకపోవచ్చు కానీ నవీన రాజకీయ తెరపై విశేష ప్రాచుర్యం పొందిన నినాదం అది. ఇష్టంలేని స్వపక్ష నేతను ఓడించడానికి ఇచ్చిన పిలుపు. 1960 దశకం ఉత్తరార్ధంలో ఈ నినాదం అప్పటికి విజయవంత మైందనే చెప్పాలి.

అప్పటి వరకు జరిగిన రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ వేరు. 1969 ఎన్నికల తీరు వేరు. 'వివిధ రాజకీయ పక్షముల భావములు సమన్వయింపబడి ఏకగ్రీవం జరుగదగిన రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారం కుక్కలు చింపిన విస్తరి వంతుగా తయారైంది. లోగడ ఎన్నికలో పోటీ అన్యపక్షములనే ప్రాతిపదికల మీద జరిగింది. ఈసారి అలాకూడ లేదు. కాంగ్రెస్‌లోనే ఏకాభిప్రాయం లేక పోయింది.' (రాష్ట్రపతి ఎన్నిక/ సంపాదకీయం/21.7.1969) వాక్యాలు ఆ విషయాన్ని పట్టి చెబుతున్నాయి. అది స్వపక్షంలోనే విపక్ష పరిణామం.

తాను నిలిపిన అభ్యర్థికి విజయావ కాశాలు ఎక్కువనే ఉద్దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే, ప్రతిపక్షాల నవైక్యంగా ఒకరిని ప్రతిపాదిస్తే వారికి విజయావకాశాలు ఎక్కువని, గట్టి పోటీ ఇచ్చిన ట్లుంటుందని రెండవ పక్క ఆలోచన. అయితే తాత్కాలిక రాష్ట్రపతిగా ఉన్న వీవీగిరి తనకు తానుగా రంగంలో దిగడంతో పోటీ సంగతి అటుంచి ఓట్లు చీలేం దుకు ఆస్కారం కలిగినట్లయింది. 'ఈ స్థితిలో శ్రీ రాజాజీ గిరిని తప్పుకొన వలసిందిగా సూచించారు. శ్రీ గిరి తప్పుకొనడం వల్ల ఆయన పేరును ఇతరులు పరిశీలించరని భావించనక్కర లేదు. వివిధ పక్షాలు తమకు తామై శ్రీ గిరిని ప్రతిపాదించినా ప్రతిపాదించవచ్చు' అని మారుతున్న రాజకీయ పరిణామాలను 'జాగృతి' (సంపాదకీయం/ 21.7.1969) విశ్లేషించింది.


'కాంగ్రెస్ నిలిపిన అభ్యర్థిని కాంగ్రెసు చిత్తుచేసిన అద్భుత సంఘటన' అంటూ ఆ పార్టీ అధిష్ఠానంలోని విభేదాలను 'జాగృతి' (25.8.1969) విశ్లేషణా త్మకంగా పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిలిపిన నీలం సంజీవరెడ్డిపై పోటీ చేసిన తాత్కాలిక రాష్ట్రపతి వరహాగిరి వెంకటగిరి విజయం సాధించారు. నీలం అభ్యర్థిత్వం ఇష్టంలేని ప్రధాని ఇందిరాగాంధీ తెచ్చిన 'ఆత్మప్రబోధం' ఓటు నినాదం ఇక్కడ కీలకంగా పని చేసింది. 'రాష్ట్రపతి స్థానానికి మీ పార్టీ నిలిపిన అభ్యర్థిని ఓడించడంలో మీ పార్టీ తరపున ఉన్న ప్రధాని గెలిచింది. మీ పార్టీ ప్రధాని మీ పార్టీ మాజీ అధ్యక్షుని అభ్యర్థిగా స్వహస్తాలతో నామినేషన్ వేసి నిర్విరామ స్వయంకృషితో చిత్తుచిత్తుగా ఓడించింది. మీరు నిలిపిన ప్రధాని మీ పార్టీనే గాక, ఈ దేశ క్షేమాన్ని కాంక్షించే అందరినీ కంగారుపెడ్తున్నది' అని 'కాంగ్రెస్‌వాదులకు బహిరంగ లేఖ' శీర్షికన వ్యాఖ్యానించింది. 'స్వీయ పార్టీ పరాజయం తమ విజయంగా ఊరేగుతున్నారు మీ పార్టీ వారు కొందరు. ఓహ్...అద్భుతమైన చరిత్ర సృష్టించారు మీరంతా' అనీ పేర్కొంది.

రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణంతో అనివార్యమైన ఎన్నికలకు కాంగ్రెస్‌లో ప్రధాని ఇందిరాగాంధీ వ్యతిరేకవర్గం నీలం సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని బల పరిచింది. అది నచ్చని ఇందిరా గాంధీ 'ఆత్మప్రబోధం' మేరకు ఓటు వేయాలనే పరోక్షంగా వి.వి.గిరికి మద్దతు ప్రకటించారు.

'తనను (నిర్ణయాన్ని) కాదంటే లోకసభ రద్దుకు, కాంగ్రెస్ విచ్ఛిత్తికి కమ్యూనిష్టులతో మిశ్రమ మంత్రివర్గానికి అన్నిటికీ సిద్ధమ(ట)'నే స్థాయిలో 'ఇందిరాగాంధీ తెంపరి రాజకీయాలకు సిద్ధమైనట్లు వార్తలు స్పష్టం చేస్తున్నాయి' అంటూ రాజకీయంగా ఆమె 'పట్టుదల'ను 'జాగృతి' పట్టి చూపింది. రాజకీయ రంగాన్ని 'తీన్ తేరా' చేసేందుకు ఇందిర సంసిద్ధత? వ్యక్తపరుస్తున్నారంటూ 'తన తండ్రి వలెనే ఆమెకూ తన చేతి క్రింద ఉండే రాష్ట్రపతి కావాలి. తాను తెచ్చిన బిల్లులపై ప్రతిపాదనలపై మారు మాట్లాడకుండా సంతకాలు చేసేవారు కావాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో బిల్లులు తెప్పించి నెగ్గించుకొనలేక పోతే ఆర్డినెన్స్‌లపై సంతకాలు పొంది పార్టీ ముందు 'ఫియల్ ఎకొంప్లీలు' పెట్టి అధికారం చెలా యించడంపై తన రాజకీయాలను వెూహరించింది' అంటూ ఆమె రాజకీయ ఎత్తుగడలను 'జాగృతి' (రాజకీయ రంగాన్ని 'తీన్ తేరా' చేసేందుకు ఇందిర సంసిద్ధత/4.8.1969) విశ్లేషించింది. ఆమె లక్ష్యం నెరవేరేందుకు నీలం సంజీవరెడ్డి కొరుకుడు పడే మనిషి కాదని తన భావన. అందుకే 'ఆత్మప్రబోధ' ఓటు పిలుపుతో వి.వి.గిరి అభ్యర్థిత్వానికి మద్దతు ఇచ్చారు. ఆ విషయం దేశ ప్రజల్లోకి చొచ్చుకు పోయింది. వి.వి.గిరి ప్రధాని ఇందిరాగాంధీకి రహస్య అభ్యర్థి అని స్వతంత్ర పార్టీ నాయకుడు మసాని వ్యాఖ్యానించడంతో, ఇందిరాగాంధీ దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. సొంత పార్టీ అభ్యర్థిని కాదని, తనకు తానుగా ఎన్నికల బరిలో దిగిన వీవీగిరికి మద్దతు ఇస్తున్నారనే అప్రదిష్ట నుంచి తప్పించు కోవడానికి తన పార్టీ ప్రతిపాదించిన నీలం సంజీవరెడ్డినే బలపరుస్తానని ఆమె ప్రకటించారు.



సంజీవరెడ్డి


దేశ్‌ముఖ్


ఎం. సుందరరామిరెడ్డి
న్యాయవాది

# ఆపద్ధర్మ నినాదం


ఇందిర


నిజలింగప్ప

అయితే 'ఆమె రాజకీయాలు నమ్మదగినవిగా లేవు. ఇదంతా ఒక విచిత్ర వాతావరణంలో పడింది' అని 'జాగృతి' చేసిన వ్యాఖ్య (సంపాదకీయం/21.7.1969) ఎన్నికల ఫలితాల్లో నిజమైంది.

'ఆమె ఆ రాజకీయాలు వ్యక్తిగతమైన అధికార పిపాసతో ఉండడం మాత్రమేగాక, దేశ విద్రోహశక్తులతో చేతులు కలిపి వ్యవహరించడాలుగా కూడా తయారవడం ఆర్థిక విధానాలను రాజకీయ వ్యూహాలకు బలి చేయడం జాతికి తీవ్రాతితీవ్రమైన హెచ్చరిక అవుతున్నది' (జాతికి తీవ్ర హెచ్చరిక/4.8.1969) అని ఆందోళనతో, అప్రమత్తం చేసింది.

ఇక, 'శ్రీ సంజీవరెడ్డిని నిలిపిన కాంగ్రెస్‌గాని, తనకుతానై నిలిచానన్న శ్రీ గిరిగాని– అన్యులెవరిని సంప్రదించకుండా' వ్యహరించారు (రాష్ట్రపతి ఎన్నిక/సంపాదకీయం/21.7.1969) అనడంలో ప్రధానంగా రెండు అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పవచ్చు. సంజీవరెడ్డి ఓటమిని కోరుకునే సొంత పార్టీలోని ఒక వర్గం మిన్నకున్నట్లే, తాను ఇందిరకు 'పరోక్ష అభ్యర్థి' కనుక విజయం తథ్యమనే ధీమా గిరిలో ఉండవచ్చు. అంతిమగా అదే నిజమైంది.

సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప, రాష్ట్రపతిగా ఎంపిక కావడానికి రెండవ ఓటు అవసరమనే విషయాన్ని అప్పటికి విస్మరించారు (4.8.1969). 'మొదటి ఓట్లతోనే రాష్ట్రపతి ఎన్నిక పూర్తయి పోతుందని భావించిన వారు (నీలం మద్దతుదారులు) రెండవ ఓట్లు తప్పనిసరిగా పరిగణనకొస్తాయని ఆలస్యంగా గుర్తించి, జాతీయ ప్రజాస్వామిక శక్తుల రెండవ ఓటును అభ్యర్థిస్తున్నారు' అని 'జాగృతి' రాసింది.


మరోవంక మూడవ అభ్యర్థిగా 'శ్రీ దేశ్‌ముఖ్ ప్రవేశంతో రాష్ట్రపతి ఎన్నికల రంగంలో సరికొత్త పరిణామాలు' (28.7.1969) తప్పకపోవచ్చునని 'జాగృతి' అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. 'శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ పేరును రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి ప్రతిపాదించడంలో కాంగ్రెసేతర జాతీయ ప్రజాస్వామిక పక్షాలు రాష్ట్రపతి ఎన్నికలలో సరికొత్త చురుకుదనాన్ని కల్గించినట్లయింది. ఇది కాంగ్రెసేతర జాతీయ ప్రజాస్వామిక శక్తి యొక్క అస్తిత్వమును ప్రతిబింబి స్తుందనాలి' అని పేర్కొంది. ఏమైనా ఆత్మ ప్రబోధం దేశ రాజకీయాలను తీవ్ర పరిణామాలవైపు నడిపించింది.

ముగ్గురు అభ్యర్థులు సంజీవరెడ్డి, శ్రీ గిరి, చింతామణి దేశ్‌ముఖ్‌ల విజయావకాశాలప రకరరాల అంచనాలు, విశ్లేషణలువినిపించాయి. 'కమ్యూనిస్టులు, సోషలిస్టులు, కాంగ్రెసులోని క్రిష్టోలు ఓట్లేస్తారు గనుక శ్రీ గిరి విజయం ఖాయమన్నారు కమ్యూనిస్టు రాజేశ్వరరావు. కాంగ్రెస్‌లోని నాన్ క్రిస్టోలు, బయటనున్న జాతీయ ప్రజా ప్రజాస్వామిక వర్గాలు వోటు చేస్తారు గనుక సంజీవరెడ్డి ఎన్నిక ఖాయమని విశ్వసిస్తున్నారు కాంగ్రెస్ నేతలు. జాతీయ ప్రజాస్వామిక వర్గాలు నేషనల్ సోషటిస్టులు,నాన్ క్రిష్టో కాంగ్రెస్ వర్గాలు–శ్రీ దేశ్‌ముఖ్‌కు ఒకటవ లేదా రెండ రెండవ వోట్టు వేసే అవకాశం ఉంది గనుక శ్రీ దేశ్‌ముఖ్: ఎన్నికయ్యే అవకాశం ఉందని ఆశిస్తున్నారు జాతీయ ప్రజాస్వామ్య పక్షాల వారు' (రాష్ట్రపతి ఎన్నిక ప్రయత్నాలు.. పార్టీల తీరుతెన్నులు/11.8.1969). కానీ ఆ అంచనాలు, విశ్లేషణలు తారుమారయ్యాయి. కాంగ్రెస్‌లో భాగంగా చెలామణి అవుతున్న క్రిష్టోలు తమ మొదటి వోట్ల విషయమే ఎటూ తేల్చలేదు. పైగా సంజీవరెడ్డికి వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని పార్టీ అధ్యక్షుడు నిజలింగప్ప, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీకి సమాచారం అందింది. ఈ 'వ్యతిరేక ప్రచార' పరిణామం పార్టీ అధ్యక్షుడికి సహజంగానే కలవరం కలిగించినా, ప్రధానిపై అంతగా ప్రభావం చూపి ఉండదు. ఇందిరాగాంధీ ఆది నుంచి సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నందున ఆమెకు అది ఆహ్వానించదగిన రిణామంగానే రాజకీయనిపుణులు విశ్లేషించారు. పైగా ఆ ప్రచారం వెనుక ఆమె ప్రమేయం లేకపోలేదనే కొన్ని సందేహాలూ లేకపోలేదు. 'ప్రధాని స్థానం లో ఉన్న ఇందిర కాంగ్రెస్ తరుపున అన్ని పక్షములతో సంప్రదిస్తున్నాననే పేరుతో ఎవరితోనే ఏమీ చెప్పకుండా, వారు వారు వ్యక్తం చేసిన భావాలను తనకు అనుకూలంగా మలచి తన భావమే అందరి భావమనే భ్రమలు కల్గించే ప్రయత్నంచేసి విఫలమైంది. ఈమెను హద్దులో ఉంచాలనే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ అన్య పక్షాలతో నిమిత్తం లేకుండా నిర్ణయం తీసుకున్నది. కథ ఇలా ఎదురుతిరగగనే ఈమె మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి తలవంచుతాను అన్నది.. అలా ఇందిర పైకి ఒకటిగాను, ఆంతరంగికంగా మరియొకటిగాను రెండు పరస్పర విరుద్ధరంగాలకు చెందినదై కూర్చున్నది'అని 'జాగృతి' సంపాదకీయం (21.7.1969)లో ఆక్షేపించింది.




'మొట్టమొదటి భారత రాష్ట్రపతి డా.రాజేంద్ర ప్రసాద్ ప్రముఖ సంఘసేవకుడు. రెండవవారు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ వేదాంత విషయం పండితుడు. మూడవ వారు శ్రీ జకీర్ హుస్సేన్ విద్యావేత్త. నాల్గవవారు... శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక అయితే ఒక రాజకీయవేత్త, శ్రీ గిరి ఎన్నిక అయితే ఒక కార్మిక కార్యకర్త, శ్రీ దేశ్‌ముఖ్ ఎన్నికయితే ఒక పరిపాలన దక్షుడు రాష్ట్రపతి అవుతారు'(12.5.1969) అని 'జాగృతి' అభిప్రాయడడం బట్టి వారంతా తమ రంగాలలో నిష్ణాతులే. ★

# అమర్‌నాథ్ ప్రయాణం మరింత సులభం



కశ్మీర్‌లోయలోని అమర్‌నాథ్ యాత్ర భారతీయులకి ఒక కల. ప్రయాణం మాత్రం మంచుకొండలలో. ఇప్పుడు దుమెయిల్ నుంచి అమర్‌నాథ్ గుహ వరకు రోడ్డును నిర్మించారు. ఇది త్వరలో భక్తుల ఉపయోగం కోసం అందు బాటులోకి రానున్నది. ప్రస్తుతం పెహెల్‌గాంవ్ నుంచి వెళ్లే మార్గం మొదటిది. ఇదే సంప్రదాయ బద్ధంగా భక్తులు వెళ్లేమార్గం. తరువాత కొంత సైనికావసరాల కోసం, కొంత భక్తుల అవసరం కూడా తీరేవిధంగా బాల్తాల్ మార్గాన్ని నిర్మించారు. ఈ రెండూ కూడా పూర్తిస్థాయి రోడ్డు మార్గాలు కావు. కాబట్టి దుమెయిల్– అమర్‌నాథ్ గుహ మధ్య నిర్మించిన ఈ మార్గమే ఇంతకాలానికి ఏర్పడిన రోడ్డు సౌకర్యం. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌ఓ) దీనిని నిర్మించింది. దీనితో అమర్‌నాథ్ గుహయాత్ర చాలావరకు సుఖవంతమైనట్టే. ఆ రోడ్డు మీద తొలి వాహన శ్రేణి ప్రయాణించిన ఒక వీడియోను ఎక్స్‌లో బీఆర్‌ఓ విడుదల చేసింది. అయితే ఈ రోడ్డు నిర్మాణాన్ని మెహబూబా ముఫ్తి నాయకత్వంలోని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) విమర్శించింది. ఇది ప్రళయానికి దారి తీసే చర్య అనీ, హిందువులకు వ్యతిరేకంగా జరిగిన అతి పెద్ద నేరమని ఆ పార్టీ వ్యాఖ్యానించింది. ఇలాంటి రోడ్డు నిర్మించినట్టయితే ఇక అమర్‌నాథ్‌కు ఉన్న పుణ్యక్షేత్రం భావం పోయి, విలాసయాత్ర మాదిరిగా అంతా భావించే పరిస్థితి ఎదురవు తుందని పీడీపీ ప్రతినిధి మోహిత్ భన్ ఆరోపించారు. ఇది ఎంత మాత్రం చరిత్రను సృష్టించడం కాదని కూడా భన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టినందుకు జోషిమఠ్ దైవాగ్రహానికి గురైన సంగతి చూసి కూడా మన గుణ పాఠాలు నేర్చుకోవడం లేదని భన్ అన్నారు. అయితే పర్యావరణకు సంబంధించి అన్ని సానుకూలతలు ఉన్నాయని నిపుణులు తేల్చిన తరువాత అమర్‌నాథ్ రోడ్డు పథకం ఆరంభించామని బీజేపీ వివరణ ఇచ్చింది. అయినా హిందువుల భక్తి గురించి, హిందూ దేవుళ్ల ఆగ్రహావేశాల గురించి మెహబూబాకు, ఆమె పార్టీకి ఎప్పటి నుంచి తెలిసిందో మరి! ★

# అలీఘడ్ హరిఘడ్ అవుతుందా?

అలీఘడ్ మునిసిపల్ కార్పొరేషన్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అదే– అలీఘడ్ పేరును హరిఘఢ్‌గా మార్చాలని కార్పోరేషన్ పాలక మండలి ఒక ప్రతిపాదన తీసుకువచ్చింది. ఇది ఉత్తరప్రదేశ్‌లోనిది. ఇక్కడి విశ్వవిద్యాలయం ఎంత చరిత్రాత్మకమో, అంత వివాదాస్పదం. పాలకమండలిలో బీజేపీ సభ్యుడు సంజయ్ పండిత్ ఈ ప్రతిపాదన ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే పేరు మారుతుంది. అయితే కార్పొరేషన్ పాలకమండలి




మాత్రం పేరు మార్పు ఈ ప్రతిపాదనకు నవంబర్ 6న ఆమోద ముద్ర వేసింది. మేయర్ ప్రశాంత్ సింఘాల్ ఈ సంగతి చెప్పారు. పైగా ఈ ప్రతిపాద నకు సంబంధించి పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. తమ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నామని మేయర్ చెప్పారు. ★



జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఛత్రపతి శివాజీ ప్రతిమను నవంబర్ 8న ఆవిష్కరించారు. రాష్ట్ర గవర్నర్ మనోజ్ సిన్హా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. 41వ రాష్ట్రీయ రైఫిల్స్ మరాఠా లైట్ ఇన్‌ఫాంటరీ రెజిమెంట్ వద్ద ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇది పాకిస్తాన్‌కు సరిహద్దుకు అత్యంత సమీపంగా ఉంటుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శివాజీ మహారాజ్ ప్రతిమ ఎంతో సాహసికులైన

# నరేంద్ర మోదీపై పరిశోధన

ఇదేం పెద్ద వింత కాదు. నరేంద్ర మోదీ జీవితం, రాజకీయాలు, విధానాలు ఏ రాజనీతిశాస్త్ర శాఖకైనా పరిశోధనాంశమే. అయితే 'నరేంద్ర మోదీ రాజకీయ నాయకత్వం, ఒక విశ్లేషణాత్మక అధ్యయనం' పేరుతో ఇప్పుడు నజ్మా పర్వీన్ అనే ముస్లిం యువతి ఈ పరిశోధన పూర్తి చేశారు. అది కూడా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేశారు. ఇంకొక విశేషం ఈమె కాశీ వాసి. దేశంలో మోదీ రాజకీయ జీవితం మీద పరిశోధన చేసిన తొలి ముస్లిం మహిళ నజ్మా అవుతారు. తన పరిశోధనలో ఆమె మోదీని 'భారత రాజకీయాలలో మెగాస్టార్' అని అభివర్ణిం చారు. బీహెచ్‌యూ రాజనీతిశాస్త్ర శాఖలో సంజయ్ శ్రీవాస్తవ దగ్గర ఆమె 2014లో పరిశోధన ఆరంభించి ఎనిమిదేళ్లకు పూర్తి చేశారు. ఈ పరిశోధనా వ్యాసం బయటి పరిశీలకులు ఢిల్లీ జామియా మిల్లియా విశ్వవిద్యాలయం ఆచార్యులు కావడం మరొక విశేషం. పరిశోధకురాలు నజ్మా నేపథ్యం కూడా చెప్పుకోదగినదే. ఆమె కాశీలోనే చేనేత కుటుంబం నుంచి వచ్చారు. అయితే చాలా కాలం క్రితమే తల్లిదండ్రులను కోల్పోయారు. విశాల్ భారతి సంస్థాన్ వ్యవస్థాపకుడు రాజీవ్ శ్రీవాస్తవ సహాయ సహకారాలతో ఆమె అనేక విద్య పూర్తి చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ అభివృద్ధి పంథాకు నమూనాగా నిలిచినందున తాను ఆయన విధానాలను పరిశోధన అంశంగా తీసుకు న్నానని నజ్మా చెప్పారు. అలాగే 2014 ఎన్నికలు

# పెరియార్ బొమ్మలు పెరికేస్తాం





శ్రీరంగంలోని (తమిళనాడు) రంగనాథస్వామి ఆలయం ఎదురుగా ఉన్న పెరియార్ రామస్వామి నాయకర్ విగ్రహాన్ని తాము అధికారంలోకి వస్తే వెంటనే కూల్చేస్తామని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ప్రజలకు హామీ ఇచ్చారు. ఒక్క శ్రీరంగంలోనే కాదు, రాష్ట్రంలో ఆలయాల ముందు ప్రతిష్టించిన ప్రతి పెరియార్ విగ్రహాన్ని తొలగిస్తామని ఆయన చెప్పారు. 'దేవుడిని నమ్మేవాడు మూఢుడు. దేవుడిని నమ్మేవాడు మోసగాడు. కాబట్టి దేవుడిని నమ్మవద్దు' అని చెప్పే చాలా ఫలకాలను 1967లో డీఎంకే అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయాల ముందు వేయించారు. పెరియార్ విగ్రహాలు, డీఎంకే ఫలకాలు తొలగించి ఆళ్వార్లు, నాయనార్ల విగ్రహాలు ప్రతిష్టిస్తామని ఆయన చెప్పారు. 'ఎన్ మన్, ఎన్ మక్కల్ ' పేరుతో ప్రస్తుతం ఆయన జరుపుతున్న రాష్ట్ర పర్యటన 8వ తేదీన శ్రీరంగం చేరుకుంది. ఆలయానికీ, పెరియార్ విగ్రహానికి మధ్య ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు అక్కడి దేవాదాయ శాఖకు ఆఖరి రోజవుతుందని, రాష్ట్రంలో నాస్తికత్వ ప్రచారం కోసం ఏర్పాటు చేసిన అన్ని ఫలకాలను తొలగిస్తామని కూడా అన్నామలై హామీ ఇచ్చారు. ప్రస్తుతం తమిళనాడులో ఉన్న దేవాదాయ శాఖ పూర్తిగా సనాతన ధర్మానికి ద్రోహం చేసేదేనని ఆయన అన్నారు. అసలు మొగలులే సనాతన ధర్మాన్ని ఏమీ చేయలేకపోయారని, ఉదయనిధి ఏమి చేయగలడని అన్నామలై ఎద్దేవా చేశారు. ★

# కశ్మీర్‌లో శివాజీ విగ్రహం

మన సైన్యాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అన్నారు. శివాజీ ప్రతిమతో పాటే 41వ రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన అమరజవాను కల్నల్ సంతోష్ మహాదిక్ జీవితం కూడా మన సైనికులకు ప్రేరణగా నిలుస్తుందని షిండే అన్నారు. అధీనరేఖ వద్ద హాజీనాకా కాల్పులలో 2015 నవంబర్‌లో కల్నల్ సంతోష్ వీర మరణం పొందారు. మహాదిక్ సతీమణి స్వాతి కూడా సైన్యంలో చేరారు. తాను, మహాదిక్ సతారా జిల్లాకు చెందిన వారమేనని, మహాదిక్ త్యాగాన్ని తాము ఏనాడూ విస్మరించబోమని షిండే అన్నారు. సైన్యం సరిహద్దులలో నిరంతరం గస్తీ ఉన్నందువల్ల మనం ఇలాంటి ఉత్సవాలను స్వేచ్ఛగా చేసుకుంటున్నామని షిండే గుర్తు చేశారు. మహారాష్ట్ర, కశ్మీర్‌ల మధ్య బంధం పురాతనమైనదని, ఇది బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడే కాక, గొప్ప నైతిక విలువలకు ఖ్యాతి గాంచారని గవర్నర్ సిన్హా అన్నారు. అన్ని మతాలను సమంగా గౌరవించిన ఆ వీరుడు ఎప్పటికీ అందరికీ ప్రేరణదాయకమేనని అన్నారు. ★




దేశ రాజకీయ స్వరూపాన్ని మార్చాయని ఆమె అన్నారు. బీజేపీ విజయం జాతీయ రాజకీయాల మీద ప్రాంతీయ పార్టీల ప్రభావానికి అడ్డుకట్ట వేసిందని కూడా చెప్పారామె. పేద ప్రజల కోసం మోదీ ప్రవేశపెట్టిన విధానాలు, పథకాలు చూసి తాను ఆయన రాజకీయాల మీద పరిశోధనకు పూనుకున్నానని నజ్మా చెప్పారు. ఆమె ఈ అంశం మీద పరిశోధనకు పూనుకుంటున్న సంగతి తెలిసి కొందరు నిరుత్సాహపరిచినా ఆమె వెనక్కి తగ్గకుండా పూర్తి చేశారు. తాను కూడా మోదీ తరహా రాజకీయవేత్తను కావాలని అనుకుంటున్నానని, అందుకే భారతీయ అవామీ పార్టీని కూడా స్థాపించానని నజ్మా చెప్పారు. ఈ పార్టీకి ఆమె అధ్యక్షురాలు కూడా.

పరిశోధనలో భాగంగా నజ్మా, నరేంద్రమోదీ సోదరుడు పంకజ్‌ను, ఆర్ఎస్ఎస్ నాయకుడు ఇంద్రేశ్ కుమార్‌ను కలుసుకున్నారు. మోదీ తలాక్‌ను రద్దు చేసినప్పుడు పలువురు ముస్లిం మహిళలు కాశీ నుంచి ఆయనకు రాఖీలు పంపించిన సంగతిని నజ్మా గుర్తు చేశారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చి 2014 ఎన్నికలలో మోదీ సాధించిన ఘన విజయం చరిత్రాత్మకమని ఈ పరిశోధనకు సంచాలకులుగా వ్యవహరించిన రాజీవ్ శ్రీవాస్తవ గుర్తు చేశారు. నజ్మా కూడా తలాక్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా వ్యవహరించారు. ★

# కృష్ణుడు, చాణక్యుల పాఠాలు

ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న అలహాబాద్ విశ్వవిద్యాలయం ఒక కొత్త ప్రయోగం చేసింది. కృష్ణ భగవానుడి గీతను, చాణక్యుడి రాజనీతి సూత్రాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టింది. అది కూడా మేనేజ్‌మెంట్ పాఠ్యాంశంగా పరిచయం చేసింది. కామర్స్ విభాగం బీబీఏ–ఎంబీఏ కోర్సులో ఈ విద్యా సంవత్సరం నుంచే వీటిని బోధిస్తున్నదని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' వెల్లడించింది. అక్టోబర్‌లో ఈ కోర్సులు మొదలయ్యాయి. కృష్ణుడు, చాణక్యుల సూత్రాలే కాదు, రామాయణం, ఉపనిషత్తులలో ఉండే వాణిజ్య సూత్రాలను కూడా బోధిస్తున్నారు. వీటితో పాటు భారతదేశంలో మొదటి సారిగా మన దేశంలోనే గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఖ్యాతిగాంచిన జేఆర్‌డీ టాటా, అజిం ప్రేమ్‌జీ, ధీరూభాయ్ అంబానీ, ఎన్ఆర్ నారాయణమూర్తి, సునీల్ మిత్తల్, బిర్లాల విజయాలకు మూలమైన నిర్ణయాలను కూడా బోధిస్తున్నారు. పారిశ్రామిక వేత్తలుగా ప్రయాణం ఒడుదొడుకులతో కూడినదే. ఇలాంటివి ఎదురైనపుడు సంయమనంతో వ్యవహరించేటట్టు చేయడానికి అష్టాంగయోగను కూడా ఆ విశ్వవిద్యాలయంలో బోధించడం ఆరంభించారు. 26 మంది విద్యార్థులను చేర్చుకున్నారు. పది సెమిస్టర్లలో కోర్సు పూర్తవుతుంది. అయితే కోర్సును పూర్తి చేయకుండా మధ్య వెళ్లిపోయిన వారి చదువు కూడా వృథా కాకుండా ఏర్పాట్లు ఉన్నాయి. ★

# జయ జయ

ఝాన్సీ ఈ పేరు విన్నారా? ఝాన్సీ లక్ష్మీబాయి తెలుసు మనకు. ఝాన్సీకీ రాణీ, తొలి స్వాతంత్ర్య సమరంలో ఆమెదే కీలక భూమిక. పర పాలకుల పనిపట్టిన 'మణికర్ణిక'. ఉత్తరప్రదేశ్‌లోని ఒక ప్రాంతం ఝాన్సీ. అంతకు ముందు పేరు బల్వంత్‌నగర్. చరిత్రాత్మకత సంతరించుకున్న కోట స్థలం. సమరం, కోట అనగానే... వెంటనే మన మదిలో మెదలాల్సిన వనిత ఝల్కారీబాయి. ఝాన్సీ లక్ష్మీబాయికి చెందిన సేనాదళంలో మహిళా విభాగ సభ్యురాలు. ఆమెది నాయికతో సరిసమాన పాత్ర, విశిష్టత. ఝల్కారీ జీవితకాలం ఇరవై ఏడు సంవత్సరాలు! తను పుట్టిన తేదీ నవంబరు 22, 1830. అస్తమయం 1858లో. అంత చిన్న వయసులో ఎంతో పేరూ ఖ్యాతీ సాధించిన ఝల్కారీ గురించి ఎంత మాట్లాడుకున్నా, చదివినా, విన్నా.. ఇంకా ఎంతో కొంత మిగిలే ఉంటుంది. అంతటి ఘనత ఆమెది.

భారత విప్లవం చరిత్రాత్మకం, చరితార్థం.
అది యొక భవ్యభారత మహాద్భుత విప్లవవీరశక్తి
దుర్మద రిపుకోటి నోర్చి అభిమానము మానము నిల్పుకొన్న పు
ణ్యద శుభవాసరంబు, దురితాత్ముల నిల్వున నీరుసేయ భూ
విదిత పరాక్రముల్ భరతవీరులు సాగిన జైత్రయాత్ర
అని పలికింది కవిగళం. కొనసాగింపుగా
భారత భారతీ ప్రగతి భాగ్యము పండెను, ఝాన్సి శత్రుసం
హార మొనర్పసాగె మహిషాసుర మర్దినియై, రణాంగణ
స్వైర విహారమున్ సలుపు సాహసమూర్తి యపార శౌర్యసం
చరాకథల్ పవళ్ళును నిశల్ దిశలెల్ల ప్రతిధ్వనించె... అంటూ



ముక్తాయించింది దశాబ్దాలనాడే.

**1857 లో సిపాయిల తిరుగుబాటు సందర్భం**

బ్రిటిషర్ల దమననీతికి ప్రతిఘటనగా తలెత్తిన మొట్టమొదటి అభివ్యక్తి. సేన తిరగబడటంలో పౌర భాగస్వామ్యమూ ఉంది. ఆంగ్లేయుల విస్తరణ విధానానికి తీవ్రస్థాయి నిరసన.

ఝాన్సీ ప్రాంతంతో పాటు నాగ్‌పూర్, సతారాపై కూడా పాలకుల కళ్లు పడ్డాయి. విలీనక్రమంలో ఉదయ్‌పూర్, సంబల్‌పూర్ సైతం. ఇలా అనేకానేక కారణాలు జతచేరి, తిరుగుబాటుకు మూలమయ్యాయి. ఝాన్సీ దత్తపుత్రుడి సింహాసన అర్హతను ఆంగ్లేయులు తిరస్కరించారు. సరిగ్గా అప్పుడే రాణీ లక్ష్మీబాయి సమరశంఖం పూరించింది. ఆమె సైనిక దళంలోని వ్యక్తే ఝల్కారీ.

అప్పుడు ఝాన్సీబాయికి ఇరవై రెండేళ్లే! ఆమే నేతృత్వం వహించింది.

పోరాటాన్ని సాగించింది. వ్యతిరేక ఫలితాలు వచ్చినా ఆగలేదు.

వ్యక్తిలా కాదు–శక్తిలా పోరాడింది ఝాన్సీ. ఆ నాయకురాలి నుంచీ స్ఫూర్తి అందుకుంది ఝల్కారీ.

తిరుగుబాటు ఎంతకాలం అంటే ఏడాదిపైగా.

అందులో ఝల్కారీ మెరిసింది. కాళికలా విజృంభించింది.

ఆమెది పేద కుటుంబం. తల్లి ఆమె చిన్నతనంలోనే మరణించింది. అప్పటి నుంచే తండ్రే ఝల్కారీ ఆలనా పాలనా చూసుకున్నాడు. బతుకు విద్యతోపాటు యుద్ధ విద్యనీ నేర్చుకుంది. కత్తిసాము చేయడం, గుర్రపు స్వారీ, వేట వంటివి. యువతిగా ఉన్న సమయంలో ఒకరోజు అడవి బాటగుండా సాగుతోంది ఆమె. అంతలో ఎక్కడినుంచి వచ్చిందో కానీ ఓ చిరుత!

ఒక్కసారిగా వణికిందామె. అది క్షణంసేపే. మరుక్షణంలోనే ఎక్కడాలేనంత ధైర్యం తెచ్చుకుంది. తన ప్రాణం తాను కాపాడుకోవాలి. ఆ మృగం బారి నుంచి ఎలాగైనా తప్పించుకోవాలి.

అందుకే తన చేతి కర్రనే ఆయుధం చేసుకుంది. ఎదిరించింది. బెదిరించింది. అదిలించింది. చివరికి మృగం బెడదను వదిలించుకుంది.

అదీ ఆమె సాహస ప్రవృత్తి. తిరుగులేని రీతి.

ఆమె స్వస్థలం ఝాన్సీ ప్రాంతంలోని భోజ్‌లా. చాలా చిన్న ఊరు. బహు చిన్నపాటి ఇల్లు. అక్కడే ఝల్కారీ పెరిగింది. ధైర్య సాహసాలనే తన చిరునామాగా మార్చుకుంది. చిరుతను 'తప్పించడం' అందులో ఒక భాగం. ఝల్కారీకి ఒక పూరన్ అనే యువకుడితో పరిచయమైంది.తను కూడా ఝాన్సీ లక్ష్మీబాయి దళంలోనివాడే. ఆయుధ విభాగంలో పని. వారి మధ్య ప్రేమ చిగిర్చి, పెళ్లికి దారి తీసింది. ఆ పెళ్లి ఝల్కారీ జీవితాన్ని మలుపు తిప్పింది. ఆమె లక్ష్మీబాయికి దగ్గరయ్యేలా చేసింది. ఫలితంగా, ఆ సేనలో తనూ భాగస్తురాలైంది.

ధైర్యం, సమయస్ఫూర్తి, వేగం మూర్తీభవించిన మూర్తిమత్త్వం ఝల్కారీది. అందువల్లనే సైనికురాలి నుంచి పదోన్నతి పొందింది. 'దుర్గావాహిని' అనేది సాయుధ



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# ఝల్కారీ!

బృందం. శిక్షణ, రక్షణలతో దూసుకెళ్లే విభాగం. అదే విభాగ నాయకురాలిగా రూపాంతరం చెందిందామె. అయినా, తనను తాను సైనికురాలిగానే భావించుకునేది.

నాయకత్వం, సైనికతత్వం –రెండు తనవే.

నాటి స్థితిగతులు మారుతూ వచ్చాయి.

*'భారతదేశ గౌరవము పాడొనరించు పిశాచి మూక త*
*ద్వీర విజృంభణమ్మును రవిప్రభ వల్లద తల్లడయ్యె, త*
*ద్దారుణ విప్లవోజ్వాల కథల్ వినిపించు నిరంకుశత్వ దు*
*ద్వార దురంత దుర్మద దురాక్రమణంబుల గుండె జీల్చుచున్'*

అది సంగతి. అంతటి సమరంలో ప్రసిద్ధ పాత్ర వహించింది ఝల్కారీ.

ఆంగ్ల సేనలు ఝాన్సీ ప్రాంతాన్ని ముట్టడించాయి. ఆ మెరుపుదాడి నుంచి విజయవంతంగా తప్పించుకుంది ఝాన్సీ లక్ష్మీబాయి.

తానే లక్ష్మీబాయిలా ప్రత్యక్షమైంది ఝల్కారీ.

కోట ముందు మోహరించి నిలిచింది.

ప్రత్యర్థి సేనమీద వీరోచితంగా విరుచుకుపడింది.

ఆ ధాటికి వాళ్లు ఉక్కిరి బిక్కిరయ్యారు.

లక్ష్మీబాయి ఎవరో, ఎక్కడ ఉందో తేల్చుకోలేకపోయారు.

వాళ్లంతా గడబిడగా ఉండగానే, దుర్గలా విజృంభించిందామె.

పోరాటం సాగిపోతోంది.

వ్యూహం మార్చుకున్న ఆంగ్లేయసేన నానాపాట్లూ పడిన తర్వాతే ఆమెను బందీగా పట్టుకోగలిగింది.

అటు తర్వాత ఏమైందో ఎవరికీ ఏమీ తెలియదు.

నిర్బంధం నుంచి ఆ నాయకురాలు తప్పించుకుందా? లేక.. వాళ్ల చేతుల్లో వీర మరణం పొందిందా? అన్నది స్పష్టత లేదు.

వీరవనిత ఆమె

ఇప్పటికీ తనను అక్కడివారంతా స్మరించుకుంటూ ఉంటారు. భూమి పుత్రికగా సంభావించుకుంటారు.

బుందేల్‌ఖండ్ పరిసర ప్రాంతాల్లోనైతే, ఆ పేరే ధ్వనిస్తుంటుంది.

ఆక్కడి ప్రజల మాటల్లో, పాటల్లో ఆమే ఉంటుంది. ఇక ముందు కూడా జానపద రీతిలో గీతికలు వినవస్తూనే ఉంటాయి.

ఝల్కారీ జీవితాన్ని కథలుగా చెప్తుంటారు. నాటకంగా మలచి ప్రదర్శిస్తుంటారు.నాటి పోరాట సంఘటనలు ఎన్నెన్నో. అన్నింటికీ కేంద్రంగా ఝల్కారీబాయి పేరే వినవస్తుంటుంది ఈ నాటికీ.

స్వాతంత్ర్యం అనంతరం ఆమె స్మృత్యర్థం రెండు దశాబ్దాల క్రితం ప్రత్యేక తపాలా బిళ్ల విడుదలైంది.

భారతీయ భావి భాగ్య
భానుదీప్తి ఆమె
నవజీవన మార్గాంకిత
యువజన విస్ఫూర్తిగీతి

అందుకనీ ఎందరెందరో ఈ నాటికీ ఝల్కారీని తలచుకొంటున్నారు. తన జీవితాన్నే సందేశంగా మలచుకున్న ఆ ధీరురాలికి చేతులు జోడించి నమస్కరిస్తున్నారు.

జయజయహో ఝల్కారీ!

★





# గురజాడ కథానికలు సంఘ సంస్కరణ దీపికలు

**నన్నయ నుండి ఆరంభమైన ఆంధ్ర సాహిత్యం 19వ శతాబ్ది వరకు పౌరాణిక కథలతో, పద్యాలతో సాహితీయానం సాగించింది. సాహితీ సంస్కరణ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం నవల, ప్రహసనం వంటి ప్రక్రియలను అందించాడు. తన రచనల ద్వారా సమాజంలో రచయితల బాధ్యతను గుర్తు చేశాడు. తెలుగు సాహిత్యాన్ని సంకుచితత్వం నుండి విశాల ప్రపంచంలోకి విస్తరించాడు. అద్భుతత్వం నుండి వాస్తవికతలోకి తీసుకొచ్చాడు. అను పూర్వికత నుండి ఆధునికత్వంలోకి మళ్లించాడు. దేవుళ్ల నుండి రాజుల నుండి ప్రజల దగ్గరకు రచనను చేరవేశాడు. శ్రోతను పాఠకుణ్ణి చేసి, పాఠకుల అభిరుచినీ, దృష్టినీ తీర్చిదిద్దాడు. గురజాడ తెలుగు సాహిత్యం స్వరూపాలను మార్చేశాడు. సమకాలీన సామాజిక వాస్తవికతను విమర్శనాత్మకంగా చిత్రించి, కందుకూరితో పాటు ఆధునిక సాహితీ రథసారథి అయ్యాడు. "సమాజం ద్వారా తాను ప్రభావితుడై రచనలు చేసి తన రచనల ద్వారా సమాజాన్ని ఉత్తేజితం చేసిన గురజాడ అగ్రగామి రచయిత" అని చెప్పిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయం సముచితంగా ఉంది.**



**డా॥పి.వి.సుబ్బారావు**
**9849177594,**
**విశ్రాంత అధ్యాపకుడు**

గురజాడ తెలుగులో తొలి కథానికకు ఆద్యుడు. ఆయన 'దిద్దుబాటు' కథానికతో 'కథానిక' ప్రక్రియ రూపుదిద్దుకొంది. దిద్దుబాటు కథానిక 1909 ఫిబ్రవరిలో 'ఆంధ్రభారతి' పత్రికలో ప్రచురితమైంది. ఆయన మొత్తం ఐదు కథలు రాశాడు. 'మీ పేరేమిటి' 'పెద్ద మసీదు' సంస్కర్త హృదయం, మెటిల్డా వంటి కథలన్నీ సమాజ సంబంధాలే. వీటిలో 'సంస్కర్త హృదయం' గురజాడ

ఇంగ్లీషులో రాసిన Stooping to raise అనే కథకు అవసరాల సూర్యారావు గారి అనువాదం. వీటిలో ఒక్క 'పెద్ద మసీదు' కథ తప్ప, మిగిలిన కథలన్నీ సమకాలీన ఇతివృత్తాలే. 'పెద్దమసీదు' కథలో హిందూ ముస్లిం మతాల మధ్య సంఘర్షణను చిత్రించాడు. 'మీ పేరేమిటి' కథలో మతాభిమానానికి హేతు వాదానికి మధ్య సంఘర్షణను చిత్రించాడు. 'మీ పేరేమిటి' కథానిక, మతంలో ఆధ్యాత్మికత లోపించి స్వార్థపర శక్తుల చేతుల్లో మతం భౌతిక కర్మకాండగా మిగిలిపోయిన స్థితిని తెలియ జేస్తుంది. ఇందులో దేవుని పేరు మీదున్న ఆస్తి మీదనే తప్ప, దేవుని మీద నమ్మకంలేని స్థితిని చిత్రించాడు. మతం కంటే పొట్టకూటికి ప్రాధాన్యమిచ్చే పాత్రలిందులో ఉన్నాయి.

'పెద్ద మసీదు' కథలో స్వస్థల, స్వమతాభిమానం మిన్నగా ఉండే పాత్రలున్నాయి. గురజాడ కథల్లో 'దిద్దుబాటు' 'మెటిల్డా' సంస్కర్త హృదయం సాంఘిక సమకాలీన సమస్యలను చిత్రించిన కథానికలు. ఈ మూడు కథల్లో స్త్రీ ప్రాధాన్య పాత్రలున్నాయి. స్త్రీలను హింసించే మోసగాళ్లు, దుర్మార్గులైన మగవాళ్లను మార్చగలిగిన స్త్రీలు వీటిలో కనిపిస్తారు. మగవాళ్లు చెప్పే నీతికీ, చేసే చేతకీ సంబంధంలేనివాళ్లు. "అప్పారావు కథలన్నీ జీవితాన్నీ, జీవిత వాస్తవాన్నీ ఆశ్రయించుకున్న సామాజిక చిత్రణలు'' అని కె.వి.రమణారెడ్డి మహోదయంలో సముచితంగా వ్యాఖ్యానించారు.

'దిద్దుబాటు' కథలో చదువుకున్న భార్య ప్రియుల్ని ఆకర్షించడానికి ఉత్తరాలు రాస్తుందదోయ్" అన్న వాదాన్ని తిరస్కరిస్తుంది. స్త్రీ చదువుకుంటే దొడ్డి దారులు తొక్కే మగవాళ్లని సంస్కరిస్తుందని నిరూపిస్తుంది. దారితప్పిన భర్తను బెదిరించి సరిదిద్దడం ఇందులోని ఇతివృత్తం. కమలినీ, గోపాలరావు చదువుకున్న భార్యాభర్తలు. గోపాలరావు




వేశ్యా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంటున్నానని భార్యకు చెప్పి సాని దగ్గర కాలం గడిపేస్తుంటాడు. అది తెలుసుకున్న కమలినీ ఒకరోజు తాను పుట్టింటికి పోతున్నట్లు ఉత్తరం రాసి పెట్టి మంచం కింద దాక్కుంటుంది. అర్ధరాత్రికి ఇంటికి వచ్చిన గోపాల రావు పరిస్థితిని గమనించి, తన తప్పు తెలుసుకొని రాముడనే నౌఖరుని మామగారి ఊరికి ప్రయాణం కమ్మంటుంటే కమలినీ నవ్వుతూ మంచం క్రింది నుండి బయటికి వస్తుంది.

గురజాడ కథలో 'మెటిల్డా' గొప్ప సౌందర్యవతి. ఒక వంటలక్క చెప్పిన యథార్థ గాథను మెటిల్డా కథగా గురజాడ మలిచాడు. ఆమె భర్త ఒక ముసలిపులి. వాళ్లింటికి ఎవరూ వెళ్లరు. ఆమె ఇంటి గుమ్మంలోకి ఎవ్వరూ రాకూడదని శాసనం. ఒక కాలేజి విద్యార్థి దారినపోతూ వాళ్ల గుమ్మం దగ్గర ఆగినందుకు అతణ్ణి పిలిచి 'మెటిల్డా'ను తీసుకుపో శని విరగడౌతుంది' అంటాడు ముసలిపులి. మెటిల్డా తన జోలికి రావద్దంటూ ఆ విద్యార్థికి ఉత్తరం రాస్తుంది. ముసలిపులి కొన్నాళ్లకు మళ్లీ ఆ విద్యార్థిని పిలిచి, అతని స్నేహితుల వల్ల తాను చాలా తెలుసు కున్నట్లు చెపుతాడు.

గురజాడ సమకాలీన జీవన పరిస్థితులనే కాక, సమకాలీన ఉద్యమాలను కూడా విమర్శనాత్మక దృష్టితో పరిశీలించాడు. సంఘ సంస్కరణోద్యమాన్ని సమర్థిస్తూనే, సంస్కర్తల అశాస్త్రీయ ధోరణులను ఎండగట్టటం ఆయన విశిష్టత. తన సమకాలీన రచయితల కంటే ఆయన ఎంతో ముందున్నాడు. "సానిపిల్లలో ఉండే మానవత్వాన్ని మరచిపోకు. ఆమె సైతం ఒక మానవ వ్యక్తి అనే మాటను విస్మరించకు. ఆమె విచారం, కన్నీళ్లు, సంతోషం, ఆనంద బాష్పాలూ, నీ, నా సుఖ దుఃఖాలవంటివే" అని ఆయన మిత్రుడు ఒంగోలు ముని సుబ్రహ్మణ్యంకు రాసిన ఉత్తరంలో అన్నాడు. గురజాడ ఆదర్శవాదే కాని, ఆచరణ సాధ్యం కాని ఆదర్శాలను అధిక్షే పించేందుకు వెనుకాడడు. అందుకు ఉదాహరణగా 'సంస్కర్త హృదయం' కథానిక నిలుస్తుంది. రంగ నాథయ్యర్ సీతాపూర్ కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఉన్నత భావోద్రేకి.

అన్యాయం, బలహీనత ఏ రూపంలో ఉన్నా నిర్మూలించాలంటాడు. వేశ్యా వ్యతిరేక ఉద్యమ నాయకుడిగా మునిసిపల్ కౌన్సిల్, దేవస్థానం బోర్డు, క్లబ్‌లను యాంటి, ప్రోనాచ్ వర్గాలుగా చీల్చగలిగాడు. క్లాస్‌రూంలో సైన్స్‌పాఠం చెబుతున్నా, అవకాశం కల్పించుకొని పడుపు ప్రవృత్తిని దుయ్యబట్టేవాడు. ఇలాంటి రంగనాథయ్యర్ ఒకరోజు దేవాలయానికి వెళుతున్న సరళ అనే వేశ్యా బాలికను చూసి "ఓహ్... ఏమా సౌందర్య రాశి'' అనుకుంటాడు. ఆమె వివరాలను తెలుసుకుంటాడు. ''సరళ సునాయాసంగా లభిస్తే" అనుకుంటాడు. ఇంకో రోజు గుడిలో సరళ ప్రక్కనే నిలబడి ఆమె సాహచర్యం లభించాలని తపిస్తాడు. సరళకు అయ్యర్ అంటే గొప్ప ఆరాధనాభావం. ఆయన వేశ్యా సమస్య నిర్మూలనోద్యమకారుడు కావటమే కారణం. ఒకరోజు ఆమె ఆహ్వానాన్ని అందుకొని ఆమె ఇంటికి వెళతాడు. సరళను చూడగానే పడుపు ప్రవృత్తికి వ్యతిరేకంగా రాసిన తన భావాలను మరచిపోయి ఆమె ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోతాడు. ఆమె వీణమీటుతూ జావళీ పాడుతుంటే అయ్యర్ గబుక్కున లేచిపోయి ఆమె పెదవులను ముద్దు పెట్టుకొని దగాలో పడ్డాను' అని అరుస్తూ పరుగెత్తివెళ్లిపోయి మర్నాడు ఉద్యోగానికి రాజీనామా చేస్తాడు. ఒకరిని లేవనెత్తబోయి తానే కిందపడే సంస్కర్తం తత్వానికి ఈ కథ నిదర్శనం.

గురజాడవారి కథానికలు సంఘ సంస్కరణ దీపికలుగా పాఠకుల్లో ఆలోచనరేకెత్తించాయి. తదనంతర కథానిక రచయితలకు మార్గదర్శకాలుగా నిలిచాయి. ★



రవి పాడి

# జై జానపద చిత్రం... జై విఠలాచార్య!

నవరస సమ్మిళితం సినిమా! అయితే సినీ ప్రేక్షకులు అగ్రతాంబూలం ఇచ్చేది మాత్రం 'అద్భుత' రసానికే! ఎందుకంటే అలాంటి సినిమాలే జనాలను ఎక్కువగా ఆకట్టు కుంటాయి. అచ్చెరువొందే కథ, కథనం, ఉత్సుకత కలిగించే సన్నివేశాలు... ప్రేక్షకులను మళ్లీమళ్లీ థియేటర్‌కు రప్పిస్తాయి. దాంతో 'అద్భుత రస' ప్రధానంగా తెరకెక్కిన చిత్రాలు రిపీట్ రన్‌లతో ఆయా చిత్రాల నిర్మాతలకు, పంపిణీదారులకు కాసుల వర్షం కురిపించేవి. అవే జానపద చిత్రాలు! మూడు దశాబ్దాల క్రితం వరకూ తెలుగునాట ఆ తరహా చిత్రాలకు తిరుగులేదు. లెజెండరీ నటుడు ఎన్టీఆర్‌కు మాస్ ఇమేజ్‌తో పాటు గ్రామీణ ప్రాంతాలలో విపరీతమైన క్రేజ్ రావడానికి ఈ జానపద చిత్రాలూ ఒక కారణం.

మంత్రాలు, మంత్రాంగాలు, పరకాయ ప్రవేశాలు, గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధాలు, పుర్రెలు, అస్థిపంజరాలు, జంతువులతో విన్యాసాలు ... వీటితో ఒక కొత్త, వింత అనుభూతికి లోనుచేసేవి జానపద చిత్రాలే. వీటిని చూస్తున్నంత సేపు ఒక టైమ్ మెషీన్‌లో ఆయా కాల పరిస్థితులలోకి, ఒక ట్రాన్స్‌లోకి తీసుకెళ్లి పోతుండేవారు జనం. అలాంటి 'బందిపోటు, లక్ష్మీ కటాక్షం, కదలడు – వదలడు, చిక్కడు–దొరకడు, ఆలీబాబా 40 దొంగలు, జగన్మోహిని" వంటి సినిమాలను రూపొందించిన దర్శకుడు, జానపద బ్రహ్మ బి.విఠలాచార్య. సినిమాను దైవికంగా, ఒక పరిశ్రమగా భావించిన ఆయన జీవిత విశేషాలతోపాటు, తెరకెక్కించిన 39 తెలుగు చిత్రాల తెరవెనుక విషయాలు, నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలతో వచ్చిన పుస్తకం 'జై విఠలాచార్య'. ఆయన సినిమాలలో నటించిన కైకాల సత్యనారాయణ, జమున, షావుకారు జానకి, వాణిశ్రీ, జయమాలిని, రాజశ్రీ, సారథి, నరసింహరాజు లాంటి వారి ఇంటర్వ్యూలు ఈ పుస్తకంలో పొందు పరిచారు. జానపదాలంటే గుర్తుకు వచ్చే ట్రిక్ ఫోటోగ్రఫీకి సంబంధించిన హెచ్.ఎస్. వేణు, రవికాంత్ నగాయిచ్, ఎస్.డి.లాల్ లాంటి వారి గురించి, వారితో తొలినాళ్లలో పనిచేసి ఆ తర్వాత రోజులలో ప్రసిద్ధి గాంచిన ప్రముఖ నిర్మాత ఎడిటర్ మోహన్, దర్శకుడు రోసిరాజు, జర్నలిస్ట్, నటుడు ఏచూరి లాంటి వారి అనుభవాలెన్నింటికో ఇందులో చోటు కల్పించారు. సీనియర్ పాత్రికేయులు బి.కె. ఈశ్వర్, తోట ప్రసాద్, ప్రసన్న ప్రదీప్, సినీ చరిత్ర కారుడు, నిర్మాత కొమ్మినేని వెంకటేశ్వరరావు తది తరుల వ్యాసాలు ఈ పుస్తకం విలువ పెంచాయి.

బి.విఠలాచార్య దర్శకత్వం వహించిన 'ఇద్దరు మొనగాళ్ళు' చిత్రంలో కాంతారావుతో కలిసి కృష్ణ టైటిల్ రోల్ పోషించారు. ఆయన దర్శకత్వంలో కృష్ణ నటించిన ఏకైక చిత్రం ఇది. మరో విశేషం ఏమంటే... ఇది కృష్ణకు తొలి మల్టీస్టారర్ మూవీ. అదే సూపర్‌స్టార్ కృష్ణ చేతుల మీదుగా 'జై విఠలాచార్య' పుస్తకం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరింప చేశారు. ఇక తాజాగా మాటల 'మాంత్రికుడు' త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడంతో మరింత వన్నె చేకూర్చినట్టు అయ్యింది.




**జై విఠలాచార్య**

**రచన:** పులగం చిన్నారాయణ

**ప్రచురణ:** మూవీ వాల్యూమ్ మీడియా హైదరాబాద్ – 73; **ఫోన్:** 9640254786

**ప్రతులు:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో లభ్యం

**పే.** 528, **వెల:** రూ. 650/-

---

తొలిరోజుల్లో సాంఘికాలు తీసి చేతులు కాల్చు కున్న విఠలాచార్య ఆ తర్వాత జానపద చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. జన్మతః తెలుగు వాడు కానప్పటికీ చందమామ, కాశీమజిలీ కథలు, పెదరాశి పెద్దమ్మ కథలలోని వింతలూ విడ్డూరాలను తెరమీద చూపించి ఆబాలగోపాలాన్ని అబ్బురపరిచిన విఠలాచార్య గురించి వచ్చిన తొలి సమగ్ర గ్రంథం ఇది. ఆయన కుటుంబ సభ్యులెవరూ ఇప్పుడు చిత్ర పరిశ్రమలో లేకపోవడం, వారితో పనిచేసినవారు కూడా సక్రియాత్మకంగా లేకపోవడం వలన వారి గురించి ఎవరికీ... ముఖ్యంగా ఈతరం వారికి తెలియదు. అయితే ఆయన జీవిత విశేషాలు, సినిమా కబుర్లు అక్షరబద్ధం చేశారు రచయిత. సాంఘికాలు, పౌరాణికాలు ఎక్కువగా విడుదలవుతున్న కాలంలో తనకంటూ ఒక సొంత బృందాన్ని ఏర్పరచుకుని అతి తక్కువ వ్యయంతో 30 నుండి 45 రోజులలోనే చాలా వరకూ ఒకే సెట్‌లో తన సినిమాలన్నింటినీ తెరకెక్కించి, ఘనవిజయాలను అందుకున్న విఠలాచార్య నిజంగా 'జానపద బ్రహ్మ'!

ఎన్టీ రామారావు నటించిన, డీవీయస్ రాజు, శ్రీకాంత్ నహతాలాంటి వారి సినిమాలకు/నిర్మాణ సంస్థలకు కూడా తన ఆస్థాన మాటల రచయిత జీకే మూర్తి, కెమెరామ్యాన్ హెచ్. ఎస్. వేణు, ట్రిక్ షాట్లకు రవికాంత్ నగాయిచ్‌లనే ఉపయోగించు కున్నారు. బలమైన స్టూడియో, పంపిణీ వ్యవస్థలు ఉన్న కాలంలోనే తన సొంత నిర్మాణంలో ఇరవైకిపైగా చిత్రాలను నిర్మించిన ఘనత ఆయనది. ఈ పుస్తకం చదువు తున్నంతసేపు ఆయా సినిమాలు కళ్లకు కట్టినట్టే ఉంటాయి. అంతేకాదు... వాటిని యూ ట్యూబ్‌లో మరోసారి వెతికి చూసే విధంగా ఈ పుస్తకం ఉంది. తెలుగు సినీచరిత్రలో మైలురాయి లాంటి జానపద చిత్రాలు 1960లలో వచ్చాయి. ఆ కాలానికి చెందిన చిత్రాలు, నటీనటుల నటనా వైభవం, సాంకేతిక నిపుణుల పనితీరు, సినీ నిర్మాణ శైలి... ఇవన్నీ ఈ పుస్తకంలో మనకు గోచరిస్తాయి. బడ్జెట్ మీద పూర్తి నియంత్రణ, కథలోకి నేరుగా వెళ్లిపోవడం లాంటి విశేషాలతో తనకంటూ తరగని, చెరగని ఇమేజ్‌ను సంపాదించుకున్న విఠలాచార్య గురించి ఇంతవరకూ ఇలాంటి పరిశోధన గ్రంథం ఏదీ రాలేదని కచ్చితంగా చెప్పొచ్చు.

'Don't Judge a book by its Cover'అనే నానుడి 'జై విఠలాచార్య' పుస్తకానికి వర్తించదు. ఎందుకంటే... అందుకు భిన్నంగా రఘుపతి వెంకయ్య నాయుడు పురస్కార గ్రహీత, నంది అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ పబ్లిసిటీ డిజైనర్ ఈశ్వర్ కవర్ పేజీని ఎంతో అర్థవంతంగా తీర్చిదిద్దారు. కవర్ పేజీని చూడగానే పుస్తకం కొనాలనిపిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. "మాయాబజార్, జంధ్యా మారుతం, స్వర్ణయుగ సంగీత దర్శకులు, సినీ కళా పూర్ణోదయం, ఆనాటి ఆనవాళ్లు" వంటి పరిశోధ నాత్మక గ్రంథాలు రాసి, మూడు నంది అవార్డులు అందుకున్నారు సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్; సినీ మాటల, పాటల రచయిత పులగం చిన్నారాయణ. ఆయనే ఈ 'జై విఠలాచార్య' పుస్తకాన్ని రచించారు. 500 పైగా పేజీలు ఉన్న ఈ పుస్తకం పాఠకులను ఏకబిగిన చదివేలా చేస్తుంది. అది పులగం కలం బలం. ప్రతి సినీ ప్రేమికుడు, పుస్తకాభిమాని విధిగా కొని చదవాల్సిన పుస్తకం 'జై విఠలాచార్య'. మంచి క్వాలిటీతో ఈ పుస్తకాన్ని ప్రచురించిన పబ్లిషర్ జీలాన్ కూడా అభినందనీయుడు. ★

## కథ

**చీ**కటి.. గదినిండా దట్టంగా అల్లుకున్న చీకటి.. నా మనసులో కూడా చీకటి.. ఆనందాల హరివి ల్లులు విరిసిన నా జీవితాకాశంలో ఒక్కసారిగా వొలికిపోయిన చీకటి.. నా నరనరాల్లో పాకుతూ విషాదం..అయాన్‌కి ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉందని ఉదయం డాక్టర్ చెప్పగానే భళ్లున పగిలి, వేయి ముక్కలైన నా మాతృ హృదయం.. అయాన్ కిపుడు రెండున్నరేళ్లు. వాడు పుట్టిన క్షణం నుంచి డాక్టర్ ఆ మాట చెప్పేక్షణం వరకు ఎన్ని స్వర్గాలు నా ఒళ్లో వాలిన ఆనందాన్ని అనుభవించానో..

వాడు పుట్టిన రోజు.. ఎంత తీయటి జ్ఞాపకమో.. ఓ బిడ్డకు జన్మనివ్వడం ఎంతటి మధురమైన అనుభూతినిస్తుందో అనుభవంలోకి వచ్చిన రోజది. నా పక్కలో పడుకోబెట్టిన బాబుని చూసుకోగానే, స్వర్గం దిగొచ్చి మంచం మీద వాలినట్టనిపించింది. వాడెంత ముద్దుగా ఉన్నాడో.. ఎంతందంగా ఉన్నాడో.. వాడి కళ్లు చూశారా? విచ్చుకున్న తెల్ల కలువల్లా ఉన్నాయి కదూ.. అచ్చం నాపోలికే.. పెదవులు చూశారా.. లేత గులాబీపూల మృదువైన రెక్కల్లా ఉన్నాయి కదా!అంటూ మురిసిపోతుంటే నా భర్త కూడా ఆ ఆనందంలో పాలు పంచుకున్నాడు.

బాబుని చూసుకోవడం కోసం నేను చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి యేడాదిపాటు శెలవు పెట్టాను. నాకు తోడుగా అమ్మను పిలిపించుకున్నాను. పేరు పెట్టే విషయంలో నాకూ మాఆయనకు మధ్య పెద్ద గొడవైంది. అతను పెద్దామన్న పేర్లేవి నాకు నచ్చలేదు. నా కొడుకు అందానికి తగ్గట్టు ఉండాలి కదా పేరు.. కొన్ని వందల పేర్లు వెతికి, చివరికి అయాన్ అని పెట్టాము.

మొదటి పుట్టినరోజుని ఎంత ఘనంగా జరిపామో.. ఫంక్షన్‌కి వచ్చిన నా సహోద్యోగులు అయాన్ని ఎత్తుకుని ముద్దుచేస్తూ "అయాన్! అయాన్! అని ఎంత పిలిచినా పక్కకు తిరిగి చూడడేమిటి? అందంగా ఉన్నాడని పొగరా? ఈ విషయంలో కూడా అచ్చం నీపోలికే" అంటూ నవ్వారు.

అయాన్‌కి మూడో నెలలోనే దేశంలో కరోనా సంక్షోభం మొదలైంది. నా శెలవు ముగిసిపోయాక, వర్క్ ఫ్రం హోం చేయసాగాను. అయాన్ ఎంత బుద్ధిమంతుడో.. అల్లరి చేసేవాడు కాదు. తన పాటికి తను ఆడుకునేవాడు. వాడి కోసం యూట్యూబ్‌లో రైమ్స్ పెడితేచాలు.. వాడి మొహం వింత తేజస్సుతో వెలిగిపోయేది. వాడి మొహంలో విచ్చుకునే ఆనందం చూడటం కోసమైనా టీవీ పెట్టాలనిపించేది..

వాడికి బంతుల్తో ఆడుకోవడం ఇష్టమని, అమెజాన్ నుంచి పాతిక బంతులు తెప్పించాను. వాటిని వరసగా పేర్చి, నా వైపు ఏదో ఘనకార్యం చేసినట్టు చూస్తాడు. నేను చప్పట్లు కొడుతూ "వావ్ అయాన్.. గ్రేట్" అనగానే వెన్నెల కురిసినట్టు నవ్వేవాడు. నా వర్క్ ఫ్రం హోంకి అడ్డురాకుండా ఉన్నందుకు ఎంత ముచ్చటేసేదో..

వాడి రెండో పుట్టిన రోజుకి అమ్మ ఊర్నుంచి వచ్చింది. "రెండేళ్లు నిండుతున్నా మాట్లాడటం లేదేమిటమ్మా.. అమ్మా, తాతా అని కూడా పలకడం లేదేందుకు" అని అమ్మ నడిగాను.

"నీ తమ్ముడికి నాలుగో యేడు నిండాకే మాట లొచ్చిన విషయం మర్చిపోయావా? మేనమామ పోలిక వచ్చి ఉంటుంది" అంది అమ్మ.

అలా అనడంతో అప్పటివరకు మనసులో ఉన్న బెంగ కొద్దిగా ఉపశమించింది. వాడి వయసున్న పిల్లలు మాట్లాడుతుంటే చూసి ఎంత దిగులేసేదో..



# చీకటి చివర్న వెల్తురు

**సలీం**



వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన

ఆడపిల్లల్తో పోలిస్తే మగపిల్లలకు మాటలు కాస్త ఆలస్యంగా వస్తాయి కదా! అనుకుని మొదట్లో సమాధానపడేదాన్ని. కానీ మా కొలీగ్స్ వాళ్ల మగపిల్లలు ఏడాదిన్నరకే మాట్లాడటం చూసి, అయాన్ని తల్చుకుని భయమేసేది. వాళ్లు అమ్మానాన్నల్తో బైబై చెప్పేవాళ్లు. అయాన్ చేత బైబై చెప్పించడానికి ఎంత ప్రయత్నించానో.. చేతిని పట్టుకుని వూపుతూ "బై బై అను" అని నేర్పబోతుంటే చేతిని బలంగా లాక్కుని, వెళ్లిపోయి తన ఆట వస్తువుల్ని వరసగా పేర్చడంలో నిమగ్నమైపోయేవాడు. బంతుల్నే కాదు బొమ్మకార్లు, బొమ్మ బస్సులు..ఏవి కొనిచ్చినా వాటిని వరసగా పేరుస్తాడు

ఒకానొక సమయంలో వాడికి వినికిడి సమస్య ఏమైనా ఉందేమోననే అనుమానం వచ్చింది. మాటలు రావాలంటే మొదట శబ్దాలు విన్పించాలి కదా. ఎన్నిసార్లు "అమ్మా అను.. తాతా అను" అంటూ వాడికికన్పించేలా నోరు పెద్దగా తెరిచి పలికినా లాభం ఉండేది కాదు. వాడు తల తిప్పేసుకుని, పక్క గదిలోకెళ్లి ఒంటరిగా కూచుని ఆడుకునేవాడు. వాడికి విన్పిస్తుందో లేదో తెల్సుకోవడం కోసం వాడి వెనక స్టీల్‌గ్లాసుని కింద పడేశాను. వాడు చప్పున తల తిప్పి చూసి, మళ్లా తన ముందున్న వస్తువుల్ని ఒక వరసలో పెట్టడంలో మునిగిపోయాడు.

ఎంత రిలీఫ్‌గా అన్పించిందో.. హమ్మయ్య.. వాడికి చెవులు బాగానే పని చేస్తున్నాయి. ఇప్పుడు కాకున్నా ఎప్పటికైనా మాట్లాడతాడన్న నమ్మకం ఏర్పడింది. ప్రతి ఆదివారం నేనూ మాఆయన కలిసి వాణ్ణి పార్కులకు తీసుకెళ్లి ఆడించే వాళ్లం. వాడు మిగతా పిల్లల్తో కలిసి ఆడేవాడు కాదు. వాళ్లకు దూరంగా వెళ్లి ఆడుకునేవాడు. "నా కొడుక్కి చూశారా ఎంతటి ఇండివిడ్యువాలిటీనో.. వాడికి నాలానే మనుషుల్తో కలవడం ఇష్టం ఉండదనుకుంటా. ఇప్పటి నుంచే ఏకాంతాన్ని ప్రేమిస్తున్నాడన్మాట" అంటూ మురిసిపోయేదాన్ని.

మరో ఆర్నెల్లు గడిచిపోయాయి. అయాన్‌లో ఎటువంటి మార్పూ లేదు. ఈ మధ్య ముంగాళ్లమీద నడవడం నేర్చుకున్నాడు. వాడికదో సరదా అనుకున్నాను. వాడికెంత తెలివో.. అన్నం తినాలంటే టీవీలో యూట్యూబ్ పెడితే సరిపోదు. అందులో వాడికి ఇష్టమైన రైమ్సే పెట్టాలి. లేకపోతే నోరు

తెరవడు. ఇష్టం లేని రైమ్స్ పెడ్తే చాలు, వాడి మొహంలో కోపం, చిరాకు కన్పిస్తాయి. వాడికి నచ్చిన రైమ్ తెరమీద కన్పించగానే మొహం ప్రశాంతంగా మారిపోతుంది. లేచి నిలబడి గాల్లో చేతులూపుతూ తన సంతోషాన్ని వ్యక్తపరుస్తాడు. ఏదేమైనా నా కొడుకు అందరిలాంటి వాడు కాదు. వాడు స్పెషల్ కిడ్ అనుకున్నాను తప్ప ఆ ప్రవర్తనలో ఏదో జబ్బు దాగుందన్న విషయం అప్పుడు నాకు తెలియలేదు.

అయాన్‌కి జలుబూ దగ్గు... డాక్టర్ నర్సింగరావు క్లినిక్‌కి తీసుకెళ్లాం .చిన్నప్పటి నుంచి అయాన్‌కి ఏ అనారోగ్యం వచ్చినా మేము ఆ డాక్టర్ దగ్గరకే వెళు తుంటాం. ఆయన వెయిటింగ్ లాంజ్‌లో చాలామంది తల్లులు తమ వంతు కోసం ఎదురు చూస్తున్నారు. నెలల పిల్లలు తల్లుల ఒళ్లల్లో ఉంటే, రెండు మూడేళ్ల వయసున్న పిల్లలు లాంజ్‌లో పరుగెత్తుతూ ఆడుకుంటున్నారు. అయాన్ని నాకు కూడా కిందకు దింపాను. వాడి దగ్గరకు మూడేళ్ల పాప వచ్చి నిలబడింది. వాడు వెనక్కి తిరిగి పరుగెత్తాడు. ఆ పాప కూడా వాడి వెనకే పరుగెత్తింది. వాడు నిలబడగానే నవ్వుతూ వాణ్ణి ముట్టుకోబోయింది. అయాన్ ఆ పాపను నెట్టేసి, దూరంగా వెళ్లి నిలబడ్డాడు.

ఇదంతా తన ముందున్న సీసీ టీవీలో డాక్టర్ గారు గమనిస్తున్నారన్న విషయం మాకు తెలియదు. మా వంతు రాగానే అయాన్ని ఎత్తుకుని, నేనూ నా భర్తా లోపలికెళ్లాం. ఎప్పుడూ నవ్వుతూ కన్పించే డాక్టర్‌గారు ఎందుకో ముభావంగా కన్పించారు.

''మా బాబుకి నిన్నటి నుంచి జలుబు డాక్టర్‌గారూ. దగ్గు కూడా విపరీతంగా ఉంది" అన్నాను.

"వర్షాకాలం మొదలైంది కదమ్మా. జలుబులు జ్వరాలు మామూలే" అంటూ స్టెత్‌తో బాబుని పరీక్షించాడు. డాక్టర్ స్టెత్‌ని బాబు ఛాతీ మీద పెట్టబోతుంటే, వాడు భయంతో పెద్దపెద్దగా కేకలు పెట్టసాగాడు.

"హలో అయాన్.. ఇంతకు ముందు చాలాసార్లు వచ్చావుగా. ఇప్పుడు కొత్తగా ఎందుకు భయపడ్తున్నావు?" అంటూనే డాక్టర్ పరీక్ష చేయడం పూర్తి చేశాడు.

మందులు రాసిస్తూ మధ్యలో తలయెత్తి, "బాబుకి ఆటిజం అనే సమస్య ఉందనిపిస్తోందమ్మా. ఓసారి ఆటిజం ఎవాల్యుయేషన్ టెస్ట్ చేయించండి" అన్నాడు.

ఆ మాట వినగానే గుండెల్లో శతఘ్ని పేలినట్టు భయపడిపోయాను. ఆటిజమా? నా కొడుక్కి ఆటిజం సమస్య ఉందా? చాలా ఆరోగ్యంగా ఉన్నాడు కదా. అసలీ ఆటిజం ఏమిటి? ఎప్పుడూ వినలేదే..

"ఆ జబ్బు నా కొడుక్కి ఉందని ఎలా చెప్తున్నారు డాక్టర్? మీరేమీ టెస్టులు చేయలేదే. నా కొడుకు చాలా ఆరోగ్యంగా ఉన్నాడు కదా" కళ్లలో నీళ్లు పొంగుకొస్తుండగా అడిగాను.

"ఆటిజం అనేది జబ్బు కాదమ్మా. అదొక డిజార్డర్. దాన్ని నిర్ధారించడానికి రక్తపరీక్షల్లాంటివి ఏవీ లేవమ్మా. పిల్లల ప్రవర్తనని పరిశీలించడం ద్వారా గుర్తించ వచ్చు. ఇందాక మీ అబ్బాయి పిల్లల్తో కలవకుండా ఒంటరిగా ఆడుకోవడాన్ని సీసీ టీవీలో గమనించాను. ఐ కాంటాక్ట్ కూడా తక్కువగా ఉంది. నేను 'హల్లో అయాన్' అని ఎన్నిసార్లు పిలిచినా నా వైపు చూడలేదు. స్టెత్‌ని గుండెల మీద పెట్టబోతుంటే మిగతా పిల్లలు దానివైపు కుతూహలంతో చూస్తారు. దాన్ని ముట్టుకుంటారు. దాంతో ఆడుకోడానికి ప్రయత్నిస్తారు. కానీ వీడు నన్ను చూసి భయపడి ఏడ్చాడు గమనించారా? ఇవన్నీ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్లో కన్పించే లక్షణాలే" అన్నాడు డాక్టర్.

నాకు కన్నీళ్లు బొటబొటా కారిపోతున్నాయి. "ఈ ఆటిజం ఎందుకొస్తుంది డాక్టర్?'' ఏడుస్తూనే అడిగాను.

"చాలా కారణాల వల్ల రావొచ్చమ్మా. జెనెటికల్‌గా రావొచ్చు. కడుపుతో ఉన్న సమయంలో వచ్చిన జబ్బులు, వాడిన మందులు కారణం కావొచ్చు. గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల వయసు ఎక్కువగా ఉండటం వల్ల కావొచ్చు. ఎన్విరాన్మెంటల్ కారణాలు కూడా కావొచ్చు."

"మీరు రెండు తప్పులు చేశారమ్మా. పిల్లవాడితో గడపాల్సింది పోయి ఉద్యోగం చేశారు. ఎన్ని లక్షలు సంపాయించారు చెప్పండి? డబ్బులు ముఖ్యమా పిల్లవాడి ఆరోగ్యం, ఆనందం ముఖ్యమా? మీరిద్దరూ చదువుకున్నవాళ్లేగా. ఏడాది రెండేళ్ల పిల్లలకు టీవీ చూపించకూడదన్న విషయం కూడా తెలియదా? పిల్లవాడి బ్రెయిన్ ఎదిగే వయసది. వాణ్ణి టీవీకి అలవాటు చేస్తే, బయటి ప్రపంచం గురించి ఏం తెలుస్తుంది?" కొద్దిగా కోపంగా అన్నాడు.



''మా అబ్బాయికి ఏ కారణం వల్ల వచ్చిందంటారు?" నా భర్త అడిగాడు.

"ఇదీ కారణమని కచ్చితంగా చెప్పలేం" అంటూ నా వైపు తిరిగి "మీరు ఉద్యోగం చేస్తున్నారా?" అని అడిగాడు.

"చేస్తున్నాను డాక్టర్. కాగ్నిజెంట్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్ని. డెలివరీ సమయంలో శెలవు పెట్టాను. బాబుకి ఏడాది వయసొచ్చేవరకు ఇంట్లోనే ఉన్నాను. ఆ తర్వాత నుంచి వర్క్ ఫ్రం హోం చేస్తున్నాను."

"ఆ సమయంలో బాబుని చూసుకోడానికి ఇంట్లో మీ అత్తగానీ, అమ్మగానీ ఉన్నారా?"

"లేరు డాక్టర్."

"మరి ఎలా మేనేజ్ చేశారు?"

"మా ఇంట్లో స్మార్ట్ టీవీ ఉంది డాక్టర్. అందులో బాబుకి యూట్యూబ్‌లో వచ్చే రైమ్స్ పెడ్తే చాలు. వాడు నన్ను ఇబ్బంది పెట్టేవాడు కాదు. టీవీ చూసినంత సేపు చూసి, పక్క గదిలోకెళ్లి వాడిపాటికి వాడు ఆడుకునేవాడు. మా అబ్బాయి చాలా బుద్ధిమంతుడు డాక్టర్" అన్నాను.

"మీ అబ్బాయికి ఆటిజం డిజార్డర్ రావడానికి మీరే కారణమనిపిస్తోందమ్మా. మీరు చేసిన తప్పుల వల్ల వీడిలో వర్చువల్ ఆటిజం డిజార్డర్ లక్షణాలు ఏర్పడ్డాయనిపిస్తోంది."

"నేనేం తప్పు చేశాను డాక్టర్? నాకు నా కొడుకంటే ప్రాణం" వెక్కి వెక్కి ఏడుస్తూ అన్నాను.

"మీరు రెండు తప్పులు చేశారమ్మా. పిల్లవాడితో గడపాల్సింది పోయి ఉద్యోగం చేశారు. ఎన్ని లక్షలు సంపాయించారు చెప్పండి? డబ్బులు ముఖ్యమా పిల్లవాడి ఆరోగ్యం, ఆనందం ముఖ్యమా? మీరిద్దరూ చదువుకున్నవాళ్లేగా. ఏడాది రెండేళ్ల పిల్లలకు టీవీ చూపించకూడదన్న విషయం కూడా తెలియదా? పిల్లవాడి బ్రెయిన్ ఎదిగే వయసది. వాణ్ణి టీవీకి అలవాటు చేస్తే, బయటి ప్రపంచం గురించి ఏం తెలుస్తుంది?" కొద్దిగా కోపంగా అన్నాడు.

"పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వకూడదని కదా అంటారు. దాన్నుంచి వచ్చే రేడియేషన్ పిల్లల మెదడుకు ప్రమాదకరమని నాకు తెలుసు. టీవీ చూపిస్తే ఏమౌతుంది డాక్టర్? ఏడెనిమిది అడుగుల దూరంలో కదా టీవీ ఉంటుంది. అందులో రైమ్స్ చూపించడంలో తప్పేముంది? రేపు స్కూల్లో చేర్పిస్తే వాళ్లు కూడా ఇవే రైమ్స్ నేర్పిస్తారు కదా" అన్నాను.

"చాలా తప్పు ఆలోచనమ్మా. ఎదిగే వయసులో పిల్లలకు ఏ గ్యాడ్జెట్స్ కూడా ఇవ్వకూడదు. పిల్లల మెదడులోని న్యూరాన్స్, వాళ్లకు ఐదారేళ్లు వచ్చే వరకు పెరుగుతుంటాయి. మొబైల్‌ఫోన్, టీవీ, నోట్‌ప్యాడ్స్, ల్యాప్‌టాప్, కంప్యూటర్స్... ఇవన్నీ పిల్లలకు ప్రమాదకరమే. గంటలు గంటలు టీవీలో రైమ్స్ చూడటంవల్ల పిల్లల్లో మెలటోనిన్ అనే హార్మోన్ అణచివేయబడుతుంది. దానివల్ల పిల్లలు నిద్రకు

దూరమౌతారు. కళ్లు, చెవులు తప్ప మిగతా సెన్సరీ ఆర్గాన్స్ వాడటం మర్చిపోతారు. ఆ రంగు రంగుల ప్రపంచంలోనే ఆనందం దొరుకుతూ ఉండటం వల్ల దానికోసం బయట వెతకాల్సిన అవసరం ఉండదు. మీరు పిల్చినా మాట్లాడినా మీ వైపు చూడరు. చుట్టుపక్కల ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఉద్యోగంవల్ల వచ్చే కాసిని డబ్బుల కోసం పిల్లవాడి జీవితంతో ఆడుకున్నారు కదమ్మా. నా ఉద్దేశంలో పిల్లలకు ఐదేళ్ళు వచ్చే వరకు తల్లులు ఉద్యోగాలు చేయకూడదు. వాళ్ల సమయమంతా పిల్లలకోసమే వెచ్చించాలి. ఇంతకూ మీ బాబు మాట్లాడు తున్నాడా?"

"లేదు డాక్టర్" అన్నాను. మనసంతా దిగులు నిండిపోయింది. అపరాధ భావన కార్చిచ్చులా నరాల్లోకి పాకుతోంది.

"మాటలు రావమ్మా. ఎలా వస్తాయి? మీరు పగలంతా కంప్యూటర్ ముందు కూచుంటే వాడితో మాట్లాడే సమయం ఎక్కడ దొరుకుతుంది? సరే. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు పిల్లవాడికి రెండున్నరేళ్లే కాబట్టి దిద్దుబాటు చర్యలు చేపట్టండి. ఉద్యోగం మానేయండి. వాడిని ఆటిజం నుంచి బయటికి తీసుకు రావడానికి ఏం చేయాలో చెప్తాను" అన్నాడు.

ఇంటికి రావడం ఆలస్యం నా భర్త తీవ్ర పదజాలంతో నన్ను నిందించసాగాడు. "నీవల్లనే నా కొడుక్కి ఆటిజం వచ్చింది. నీలా ఉద్యోగాలే ముఖ్యమనుకుంటూ పిల్లల్ని నిర్లక్ష్యం చేసేవాళ్లకు పిల్లలెందుకు" అన్నాడు.

వాడు అతని కొడుకేనా? నా కొడుక్కూడా కదా. తొమ్మిది నెలలు మోసి, కనింది నేను కదా. వాడు పుట్టాక 'నా జీవితంలో జరిగిన అద్భుతం అయాన్' అని కదా మురిసిపోయాను. నేనెందుకు వాడికి ఆటిజం డిజార్డర్ వచ్చేలా ప్రవర్తిస్తాను? తప్పు చేశాను నిజమే. వాడికి టీవీని అలవాటు చేసింది నేనే. అది తెలియక చేసిన తప్పు. దానివల్ల వర్చువల్ ఆటిజం వస్తుందని నాకు తెలియదు. అసలు ఆటిజం అంటే ఏమిటో, ఎలా వస్తుందో, లక్షణాలేమిటో తెలిస్తే కదా జాగ్రత్త పడటానికి. ఐనా తప్పు తప్పే. నేను చేసిన తప్పు వల్ల నా కొడుకు శిక్ష అనుభవించడమే విషాదం. అది నాకు దుస్సహంగా ఉంది.

ఉద్యోగానికి రాజీనామా చేశాను. అయాన్ నా కళ్ల ముందు తిరుగుతుంటే నేను చేసిన అపరాధం ప్రాణం పోసుకుని కదుల్తున్నట్టే ఉంది. వాడి మొహం వైపు చూస్తే చాలు ఏడుపు తన్నుకుంటూ వస్తోంది. ఎంత ముద్దుగా ఉంటాడో.. వాడి నోటినుండి 'అమ్మా' అనే పిలుపు కోసం ఎంత తహతహలాడేదాన్నో.. వాడుమాట్లాడకపోవడానికి కూడా కారణం నేనే.. నా కొడుకు ఎప్పటికైనా మాట్లాడతాడా? అమ్మా అని పిలుస్తాడా? దానికోసం ఎన్నాళ్లు ఎదురుచూడాలో.. గుండెల్లో పదునుగా గుచ్చుకుంటూ అపరాధభావన..

బాబుకి ఆటిజం ఉందని డాక్టర్ చెప్పిన మరునాడు, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో ఎవాల్యుయేషన్ చేయించాం. చైల్డ్ సైకియాట్రిస్ట్ 'మైల్డ్ టు మోడరేట్ ఆటిజం' అని రిపోర్ట్ యిచ్చింది.

"మా బాబుకుంది వర్చువల్ ఆటిజమా లేకపోతే క్లాసిక్ ఆటిజమా మేడం?" అని అడిగాను. అయాన్‌కి ఆటిజం అని తెల్సినప్పటినుంచి గూగుల్‌లో దానికి సంబంధించిన సమాచారం కోసం ఎన్ని వెబ్‌సైట్‌లు వెతికానో.. ఎన్నెన్ని వీడియోలు చూశానో.. వర్చువల్ ఆటిజం ఐతే స్క్రీన్ చూడకుండా చేస్తే చాలు ఆరు నెలల్లో పిల్లలు పూర్తిగా ఆ డిజార్డర్ నుంచి బైటపడ్తారు అని చదివాను. క్లాసిక్ ఆటిజం ఐతే ఆ లక్షణాల్ని కొద్దిగా తగ్గించగలం తప్ప పూర్తిగా బాగుచేయలేమని, జీవితాంతం ఆటిజంతో బతకాలని రాసి ఉండటంతో భయం పట్టుకుంది. నా కొడుక్కి వర్చువల్ ఆటిజమే ఉండేలా చూడు దేవుడా! అని ఎంతమంది దేవుళ్లకు మొక్కుకున్నానో. అందుకే ఆ విషయం నిర్ధారించు కుందామని అడిగాను.

"అలా చెప్పలేమండి. రెండింటిలో కన్పించే లక్షణాలు ఒకేలా ఉంటాయి" అందావిడ. "మీరు థెరపీలు ఇప్పించండి. ప్రయోజనం ఉంటుంది. ఇలాంటి పిల్లలకు స్పీచ్ థెరపీ, బిహేవియరల్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీలు ఇచ్చే సెంటర్ అడ్రస్ ఇస్తాను. వాళ్లను కల్సుకుని మాట్లాడండి" అని సలహా ఇచ్చింది.


నా భర్త థెరపీ సెంటర్‌కి వెళ్దామన్నాడు. నేను ఇష్టపడలేదు. ఆ విషయంలో మా ఇద్దరి మధ్య పెద్ద గొడవ కూడా అయింది. బాబుకి ఆటిజం అని తెల్సినప్పటి నుంచి తరచూ మా మధ్య పోట్లాటలు జరుగుతున్నాయి. డాక్టర్ నర్సింగరావు మాత్రం థెరపీలు ఇప్పించమని చెప్పలేదు. 'ఆరు నెలలు ఆగాక అప్పుడు థెరపీ అవసరమో లేదో చెప్తాను' అన్నాడు. నేను ఆయన సలహాని పాటించడానికే నిర్ణయించు కున్నాను. ఆరు నెలల్లో తగ్గకపోతే, అది వర్చువల్ ఆటిజం కాదని నిర్ధారించుకున్నాక, థెరపీల అవసరం వస్తుందని అతని ఉద్దేశం కావొచ్చు.

'బాబుని ప్రకృతికి దగ్గరగా పెంచండి. మట్టిలో ఆడుకోనివ్వండి. వాడికి వర్షం అంటే ఏమిటో, ఎండ ఎలా ఉంటుందో తెలిసేలా పెంచండి. రఫ్‌గా పెంచండి. మొదట స్కూల్లో జాయిన్ చేయండి. ఇక్కడి కార్పొరేట్ స్కూళ్లు వద్దు. ప్లే స్కూళ్లలో పిల్లల కోసం రెండు మూడు గంటలు టీవీ పెడ్తారు. మీ ఊరెళ్లిపోండి. లేదా మీ అత్తగారి ఊరెళ్లండి. అక్కడి అంగన్‌వాడీ స్కూల్లో చేర్పించండి. చాలామంది పిల్లలుంటారు కాబట్టి బాబుకి సోషలైజేషన్ అలవాటౌతుంది. మాటలు కూడా తొందరగా వస్తాయి' అన్నాడు డాక్టర్.

"మా అమ్మానాన్న దగ్గరకెళ్దాం. అక్కడి స్కూల్లో చేర్పిద్దాం. ఓ ఆరు నెలలు నువ్వు అక్కడే ఉండు. నేను మధ్య మధ్యలో వచ్చి చూసిపోతుంటాను" అన్నాడు నా భర్త.

అత్తామామల ఇంట్లో ఉండటం నాకిష్టం లేదు. నాకు ఊపిరాడనట్టు, కళ్లకు కన్పించని తాళ్లతో బంధించినట్టు ఉంటుంది. బాబు గురించి స్వేచ్ఛగా శ్రద్ధ తీసుకోలేను. అందుకే మా ఊరు వెళ్తానని చెప్పాను. మా ఊరు ఒంగోలు. ఇంటికి దగ్గరగానే అంగన్‌వాడీ స్కూల్ ఉంది. అక్కడ పనిచేస్తున్న టీచర్లు అమ్మకు బాగా తెల్సినవాళ్లే.

చాలా కష్టపడి నా భర్తను ఒప్పించాను. అలా ఒప్పించడానికి కూడా ఎన్ని గొడవలు పడాల్సి వచ్చిందో.. ఎన్ని తిట్లు తిన్నానో.. ఎన్నిసార్లు నిందని శిలువలా మోశానో... నా కొడుకును ఆటిజం నుంచి



బయటికి తీసుకురావడం కోసం ఎన్ని కష్టాలైనా భరించడానికి, ఎన్ని అవమానాలెదురైనా సహించడానికి సిద్ధపడ్డాను.

ఒంగోల్లో మా ఇంటి దగ్గరున్న అంగన్‌వాడీ స్కూల్లో బాబుని చేర్పించాను. ఓ ఇరవై మంది పిల్లలవరకు ఉన్నారక్కడ. ఇద్దరు టీచర్లు.. ఒక ఆయా.. వాళ్లతో మా వాడికి ఆటిజం అని చెప్పలేదు. ఇంజనీరింగ్ డిగ్రీ నాకే దాని గురించి సరైన అవగాహన లేకుండా పోయింది కదా. మరి వీళ్లకేం అర్థమౌతుంది? అదేదో మానసిక జబ్బని అనుకుంటే నాకొడుకుని చిన్నచూపు చూస్తారన్న భయం.. అందుకే "వీడికి మనుషుల్తో కలవడం ఇష్టం ఉండదు. ఒంటరిగా ఆడుకుంటాడు. పిల్లల్తో కలిపి ఆడించండి. సోషల్ బిహేవియర్ డెవలప్ అయ్యేలా చేయడం ముఖ్యం" అని చెప్పాను.

మొదటి రోజు ఓ అరగంట నేను కూడా వాడితో పాటు స్కూల్లో కూచోడానికి అనుమతి ఇచ్చారు. అరగంట తర్వాత మెల్లగా జారుకుని ఇంటికొచ్చాను. పది నిమిషాలు కాకముందే టీచర్ నుంచి ఫోనొచ్చింది. "బాగా ఏడుస్తున్నాడు మేడం. ఎంత బుజ్జగించినా ఏడుపు ఆపడం లేదు. వచ్చి తీస్కెళ్లండి" అంది టీచర్. నేను వెళ్లేటప్పుడికి పిల్లలు కూచుని ఉన్న చోట కాకుండా గదిలో ఓ మూలకెళ్లి కూచుని ఏడుస్తున్నాడు. ఇంటికి తెచ్చేసుకున్నాను.

రెండు వారాలు ఇదే తంతు. స్కూల్ కి తీసుకెళ్లిన అరగంట లోపల ఫోన్ రావడం.. వెళ్లి బాబుని ఇంటికి పిల్చుకురావడం. ఇలా ఐతే వాడెలా బాగుపడ్తాడో అర్థం కావడం లేదు. రోజూ సాయంత్రాలు పార్కులకు తిప్పుతున్నా. నేను పక్కనుంటే బాగానే ఆడుకుంటున్నాడు. ఎటొచ్చీ పార్కులో ఆడుకుంటున్న మిగతా పిల్లల్తో మాత్రం కలవడం లేదు.

మూడు వారాలు కష్టపడ్డాక, స్కూల్లో ఏడవకుండా కూచోవటం అలవాటైంది. అదీ గంటా రెండు గంటలే. ఆ మాత్రానికే ఎంత సంతోషపడిపోయానో. మరో వారం దాటాక టీచర్ ఫోన్ చేసి పిలిపించింది. ఏం జరిగిందో అనుకుంటూ కంగారుపడ్తూ పరుగెత్తాను. "ఎంత ప్రయత్నించినా మీ అబ్బాయి మిగతా పిల్లల్తో కలవడం లేదు మేడం. ఇదిగో చూడండి ఎలా దూరంగా కూచుని బిల్డింగ్ బ్లాక్స్‌ని వరసగా పేర్చుకుంటున్నాడో. వాటితో ఎలా ఆడాలో ఎన్నిసార్లు నేర్పామో.. ఐనా ఇలా లైన్‌గానే పెడ్తున్నాడు. అలా కాదని వాటిని కదిలిస్తే చాలు, కోపంతో పెద్ద పెద్దగా కేకలు పెడ్తున్నాడు" అంది టీచర్.

ఓ అరగంట వాడి పక్కన కూచుని, "ఇలా వరసగా పెట్టకూడదు అయ్యూ.. చూడు నేనెలా చేస్తున్నానో" అంటూ ఒకదానిమీద ఒకటి పెట్టి చూపించాను. వాడు చేత్తో వాటిని కిందపడేసి, మళ్లా వరసగా ఒకదాని పక్కన ఒకటి పేర్చసాగాడు. ఇంతక్రితం వాడు బంతుల్ని వరసగా పెడ్తుంటే అది ఆటిజం లక్షణమని తెలియక ఎంత మురిసిపోయానో గుర్తొచ్చి, ఏడుపొచ్చేసింది.

వాణ్ణి ఎత్తుకుని బయటకొస్తుంటే, లోపల్నుంచి ఓ టీచర్ మరో టీచర్తో "ఆ అబ్బాయికి మెంటల్ రిటార్డేషన్ ఉందనిపిస్తోంది" అనడం విన్పించిది.



ప్లీజ్ రా కన్నా.. ఒక్కసారి అమ్మా అనరా.. నీ గొంతు వినడం కోసం తహతహలాడిపోతున్నారా.. అమ్మా అనే పిలుపుకోసం తపించిపోతున్నారా.. ఆటిజం లక్షణాలేవీ ఇప్పుడు నీలో కన్పించడం లేదు అయ్యూ! ఒక్క మాట్లాడలేకపోవడం తప్ప. ఒక్కసారి అమ్మా అను. నీలో ఉన్న ఆటిజంని పూర్తిగా తరిమేశానని సంతోషపడ్తాను. నేను చేసిన తప్పుని సరిదిద్దుకున్నానని సంతృప్తి పడతాను. నన్ను నమిలి తినేస్తున్న అపరాధ భావన నుంచి నన్ను విముక్తురాలిని చేయరా. ప్లీజ్..

ఇంటికొచ్చాక వాణ్ణి గుండెలకు హత్తుకుని ఎంతసేపు ఏడ్చానో! నా కొడుకు మెంటల్లీ రిటార్డెడ్ కాదు అని పెద్దగా అరిచి చెప్పాలనిపించింది. ఆ టీచర్ని పట్టుకుని రెండు చెంపలూ వాయించాలని పించింది. ఎంత మాటంది నాకొడుకుని... మనుషు లెందుకింత నిర్దయగా ఉంటారు? ఎందుకింత క్రూరంగా మనసుకి గాయాలు చేస్తారు?

నా కొడుకు పెద్దయ్యాక కూడా సమాజం ఇలానే అని వాణ్ణి హింసిస్తే నేను తట్టుకోగలనా? లేదు. అలా జరగడానికి వీల్లేదు. ఎంత కష్టమైనా సరే పడ్తాను. నా కొడుకులో ఆటిజం డిజార్డర్ లేకుండా చేస్తాను. అందుకోసం ఎన్ని త్యాగాలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నాను.

ఇంటర్నెట్‌లో ఆటిజం ట్రీట్‌మెంట్‌కి సంబంధించిన వీడియోలన్నీ చూడసాగాను. వాటిలో కొన్నింటిలో సూచించిన విధంగా అయాన్‌కి నేర్పసాగాను.

నాలుగు నెలలు గడిచాయి. అయాన్‌లో వస్తున్న మార్పులు ప్రస్ఫుటంగా కన్పించసాగాయి. పిల్లల్తో కలుస్తున్నాడు. బంతుల్ని వరసగా పేర్చడం లేదిప్పుడు. వాడి ఐ కాంటాక్ట్ కూడా మరింత మెరుగుపడింది. ఎవరైనా మాట్లాడుతుంటే వాళ్ల పెదవుల కదలికల్ని గమనిస్తున్నాడు. కానీ ఒక్క అక్షరం కూడా పలకడం లేదు.

రోజూ వాణ్ణి ఒళ్లో నా ఎదురుగా కూచోబెట్టుకుని, నోరంతా తెరిచి "అమ్మా.. అమ్మా అను" అంటూనే ఉన్నాను. వాడు నవ్వుతున్నాడు తప్ప తిరిగి పలకడం లేదు. ఎంతటి నిరాశని గుండెలమీద పర్వతంలా మోస్తున్నానో నాకే తెలుసు. ఐనా ప్రయత్నం మాత్రం మానలేదు.

అయాన్ని స్కూల్లో చేర్పించి ఐదు నెలలు..

ఓ రోజు వెంటనే రమ్మని టీచర్ ఫోన్ చేస్తే ఉన్న పళంగా పరుగెత్తాను. అయాన్ నేల మీద కూచుని ఉన్నాడు. అతని ఎదురుగా బిల్డింగ్ బ్లాక్స్ పడి ఉన్నాయి.

"అయాన్.. ఇందాక చేశావే అలా మళ్లా చేయి. మమ్మీ చూస్తే సంతోషపడ్తుంది" అంది టీచర్.

వాడు ఒక్కో బ్లాక్‌ని తీసుకుని ఒకదానిమీద ఒకటి అమరుస్తూ, ఎత్తైన టవర్ని కట్టి, నా వైపు చూసి నవ్వాడు. "సూపర్.." అంటూ టీచర్లిద్దరూ చప్పట్లు కొట్టారు. నాకెంత సంతోషమనిపించిందో. వాడు పెద్ద ఇంజనీరై అద్భుతమైన భవంతిని నిర్మించినంత సంబరపడిపోయాను. "వావ్ అయాన్.. గ్రేట్" అంటూ వాణ్ణి ఎత్తుకుని ముద్దుపెట్టుకున్నాను.

మరో నెల గడిచిపోయింది.

ఓ సాయంత్రం ఎప్పటికి మల్లే వాణ్ణి నా ఒళ్లో ఎదురుగా ఉండేలా కూచోబెట్టుకుని, "అమ్మా అను.. చూడు.. ఇలా అనాలి" అంటూ నోరు తెరిచి "అమ్మా" అన్నాను. వాడు నవ్వాడు తప్ప పెదాలు కదిలించ లేదు.

"ప్లీజ్ రా కన్నా.. ఒక్కసారి అమ్మా అనరా.. నీ గొంతు వినడం కోసం తహతహలాడిపోతున్నారా.. అమ్మా అనే పిలుపుకోసం తపించిపోతున్నారా.. ఆటిజం లక్షణాలేవీ ఇప్పుడు నీలో కన్పించడం లేదు అయ్యూ! ఒక్క మాట్లాడలేకపోవడం తప్ప. ఒక్కసారి అమ్మా అను. నీలో ఉన్న ఆటిజంని పూర్తిగా తరిమేశానని సంతోషపడ్తాను. నేను చేసిన తప్పుని సరిదిద్దుకున్నానని సంతృప్తి పడతాను. నన్ను నమిలి తినేస్తున్న అపరాధ భావన నుంచి నన్ను విముక్తురాలిని చేయరా. ప్లీజ్.. ఒక్కసారి అమ్మా అనరా" అంటూ వాడి కళ్లలోకి చూస్తూ "అమ్మా అను .. అమ్మా అను" అన్నాను.

అయాన్ పెదవుల్లో కదలిక.. తన చిన్ని నోరు తెరిచి "అమ్మా" అన్నాడు.

వాణ్ణి గుండెలకు హత్తుకుని, సంతోషాతిరేకంలో నేను కన్నీటి వరదలా మారిపోయాను.

**వచ్చేవారం కథ**

**ఓం త్ర్యంబకం యజామహే!**

**– డా।। ఎమ్. సుగుణరావు**






# నాడు సచిన్... నేడు విరాట్!

**భారత క్రికెట్ చరిత్రలో గొప్ప వరంపర కొనసాగుతోంది. పరుగుల శిఖరం, రికార్డుల కొండ మాస్టర్ సచిన్ టెండుల్కర్ అపూర్వ వారసత్వాన్ని నయా మాస్టర్ విరాట్ కోహ్లీ కొనసాగిస్తూ భారత క్రికెట్ ప్రమాణాలను కొత్తపుంతలు తొక్కిస్తున్నాడు.**

నాటి, నేటి తరం అభిమానులను కదిపి కుదిపేస్తున్న క్రికెట్ ఓ నిరంతర ప్రవాహం. గత 18 దశాబ్దాలుగా వచ్చే ఆటగాళ్లు వస్తుంటే, పోయే ఆటగాళ్లు పోతున్నారు. అయితే తమకంటూ ఓ ప్రత్యేకస్థానం సంపాదించుకొన్న ఆటగాళ్లు అతికొద్దిమంది మాత్రమే ఉంటారు. అలాంటి అసాధారణ క్రికెటర్ల వరుసలో భారత క్రికెట్ నయామాస్టర్ విరాట్ కోహ్లీ సైతం నిలుస్తాడు.

## సచిన్‌కు అసలు సిసలు వారసుడు...!

భారత క్రికెట్ అనగానే గుండప్ప విశ్వనాథ్, సునీల్ గవాస్కర్, దిలీప్ వెంగ్ సర్కార్, కపిల్‌దేవ్, మహ్మద్ అజరుద్దీన్, సచిన్ టెండుల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాంటి ఎందరో విలక్షణ క్రికెటర్లు కనిపిస్తారు. అయితే 22 సంవత్సరాల పాటు భారత క్రికెట్ భారాన్ని తన భుజాలపై వేసుకొని ఇటు టెస్టులు, అటు వన్డేలలో దజన్ల కొద్దీ ప్రపంచ రికార్డులతో భారత క్రికెట్ ప్రతిష్టను ఎవరెస్టు ఎత్తుకు చేర్చిన ఘనత మాత్రం మాస్టర్ సచిన్ టెండుల్కర్‌కు మాత్రమే దక్కుతుంది.

సచిన్ రిటైర్మెంట్ తర్వాత ఆ సుసంపన్నమైన వారసత్వాన్ని, పరంపరను కొనసాగించే బాధ్యతను విరాట్ కోహ్లీ తీసుకొన్నాడు. పుట్టుకతో వచ్చిన అసాధారణ ప్రతిభకు కష్టాన్ని, అంకితభావాన్ని జోడించి గత 15 సంవత్సరాలుగా పరుగుల హోరు, రికార్డుల జోరు కొనసాగిస్తున్నాడు.

## 26 వేల పరుగులు - 79 శతకాలు...

ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే అత్యధికంగా 51 టెస్టు, 49 వన్డే శతకాలతో 30 వేలకుపైగా పరుగులు సాధించిన ఘనత సచిన్‌కు మాత్రమే దక్కుతుంది. ఆతని తరువాత అదే స్థాయి ఆటతీరుతో విరాట్‌కోహ్లీ తన క్రికెట్ హీరో పేరుతో ఉన్న ఒక్కో రికార్డును అధిగమిస్తూ వస్తున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలో గత కొద్ది సంవత్సరాలుగా సచిన్ పేరుతో ఉన్న అత్యధిక (49) సెంచరీల ప్రపంచ రికార్డును విరాట్ సమం చేయగలిగాడు. సచిన్ 434 ఇన్నింగ్స్‌లో సాధించిన రికార్డును విరాట్ కేవలం 277 ఇన్నింగ్స్‌లోనే సాధించడం విశేషం.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

## 35వ పుట్టినరోజు నాడే....

భారత క్రికెట్ మక్కా కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ప్రపంచకప్ రౌండ్ రాబిన్ లీగ్ 8వ రౌండ్ మ్యాచ్‌లో విరాట్ ఓ అసాధారణ శతకంతో 49 సెంచరీల సచిన్ ప్రపంచ రికార్డును సమం చేయ గలిగాడు. అదేరోజున విరాట్ కోహ్లీ 35వ పుట్టినరోజు కావడం, స్టేడియానికి తరలి వచ్చిన 70 వేల మంది అభిమానుల సమక్షంలో మూడంకెల స్కోరుతో చిరస్మరణీయం చేసుకోడం క్రికెట్ చరిత్రలోని అపూర్వ ఘట్టాలలో ఒకటిగా మిగిలిపోతుంది. భారత్ వేదికగా నాలుగోసారి జరుగుతున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్ రౌండ్ రాబిన్ లీగ్ మొదటి 8 రౌండ్ల మ్యాచ్‌ల్లోనే విరాట్ రెండు సెంచరీలు, 85కు పైగా రెండు స్కోర్లు సాధించడం ద్వారా 500 కు పరుగులు సాధించాడు.

## 2008 నుంచి 2023 వరకూ...

2008 ఆగస్టు 18న శ్రీలంక ప్రత్యర్థిగా అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేసిన విరాట్ గత 15 సంవత్సరాల కాలంలో క్రికెట్ మూడు ఫార్మాట్ల లోనూ నిలకడగా రాణిస్తూ భారత బ్యాటింగ్‌కే వెన్నెముకగా నిలిచాడు. గత మూడేళ్ల వరుస వైఫల్యాల గడ్డుపరిస్థితిని అధిగమించి తిరిగి గాడిలో పడిన విరాట్ విశ్వరూపమే ప్రదర్శించాడు. భారత్ సాధించిన 2023 ఆసియా కప్, ఐసీసీ వన్డే ప్రపంచకప్ విజయాలలో తనవంతు పాత్ర నిర్వర్తించాడు. 2023 ప్రపంచకప్ 8వ రౌండ్ మ్యాచ్ వరకూ విరాట్ క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ కలిపి 79 శతకాలు, 26వేల పరుగులతో పాటు పలు ప్రపంచ రికార్డులు నమోదు చేశాడు. సచిన్ పేరుతో ఉన్న అర డజనుకు పైగా రికార్డులను ఇప్పటికే విరాట్ సవరించగలిగాడు.

## కలగనలేదు.. అనుకోలేదు....

సచిన్ టెండుల్కర్ ప్రేరణతో క్రికెట్లోకి అడుగుపెట్టిన విరాట్ తన రికార్డులను చూసి తానే ఆశ్చర్యపోతున్నాడు. తాను క్రికెట్లోకి ప్రవేశించిన సమయంలో ఇన్ని సెంచరీలు, పరుగులు సాధిస్తానని కలనైనా అనుకోలేదని, చివరకు తన ఆరాధ్య క్రికెటర్ సచిన్ రికార్డులను అధిగమించే అదృష్టానికి మించిన గౌరవం మరొకటిలేదని మురిసిపోతున్నాడు.

పుష్కరకాలంపాటు డజన్లకొద్దీ సెంచరీలు, టన్నులకొద్దీ పరుగులు సాధించిన విరాట్ ఆ తర్వాతి మూడు సంవత్సరాలపాటు శతకాల కోసం విలవిల లాడాడు. 36 నెలలపాటు కనీసం ఒక్క సెంచరీ సాధించలేక తనలో తాను కుమిలి పోయాడు. మూడేళ్ల గడ్డుపరిస్థితిని అధిగమించిన విరాట్ గతేడాది సెప్టెంబర్ తరువాత నుంచి 9 శతకాలు సాధించాడు. ఇందులో ఆరు వన్డే, రెండు టెస్టు సెంచరీలతో పాటు టీ-20 క్రికెట్లో సాధించిన ఓ శతకం సైతం ఉన్నాయి. సచిన్ కేవలం టెస్టులు, వన్డేలకు మాత్రమే పరిమితమైతే...విరాట్ క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ ఒకేతీరుగా రాణిస్తూ దూసుకుపోతున్నాడు.

## ఫిట్ నెస్సే విరాట్ అసలు బలం!

అంతర్జాతీయ క్రికెట్లో అత్యంత ఫిట్ నెస్ కలిగిన అతికొద్దిమంది ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. ప్రతిరోజు జిమ్‌లో గంటల తరబడి శారీరక వ్యాయామాలు చేయటం, నియమబద్ధమైన ఆహారపు అలవాట్లతో 35 సంవత్సరాల వయసులో 20 ఏళ్ల కుర్రాడిలా ఫిట్ నెస్ ను కొనసాగిస్తూ వస్తున్నాడు. రానున్న కాలంలోనూ విరాట్ ఇదే జోరు కొనసాగిస్తూ తన క్రికెట్ హీరో సచిన్‌ను మించిపోవాలని కోరుకొందాం.! ★

# ‘అధికారంలో ఉన్నవారు చెప్పిందే చరిత్ర కాదు’

## ‘జాగృతి.. అమృత భారతి’ని ఆవిష్కరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



వేదికపై (ఎడమ నుండి కుడికి) పి.రాఘవేంద్ర, గోపరాజు, ప్రొ.సంజీవ, వెంకయ్యనాయుడు, కె.రామచంద్రమూర్తి, డా.వడ్డి విజయసారథి

చిన్నతనం నుంచి విరివిగా పత్రికలు చదవడం వల్ల రాజకీయాలపట్ల, ఉద్యమాలపట్ల ఆసక్తి ఏర్పడిందని, ‘జాగృతి’ జాతీయ వారపత్రిక అధ్యయనం వల్ల రాజకీయాలలో మనుగడ సాగించగలిగానని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. దేశహితం, సత్యప్రచారం కోసమే ఈ పత్రిక ఆవిర్భవించిందని ఆయన అన్నారు. నవంబర్ 11 సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ‘జాగృతి’ దీపావళి–2023 ప్రత్యేక సంచిక ‘జాగృతి.. అమృత భారతి’ని ఆయన ఆవిష్కరించారు. 75 సంవత్సరాల క్రితం ప్రచురణ ఆరంభించిన ‘జాగృతి’, ఇప్పుడు స్వతంత్ర భారతదేశ చరిత్రను తన వ్యాసాల ద్వారా ఈ సంచికతో అందించింది. అధికారంలో ఉన్నవారు చెప్పిందే చరిత్ర కాదని, అందుకు ఆధారాలు, పరిశోధన, విశ్లేషణ ఉండాలని వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కోణంలో ‘జాగృతి’ తన వంతు పాత్రను ఈనాటికీ పోషిస్తున్నదని చెప్పారు. మనకంటూ ప్రచారం అవసరం లేకున్నా, సమాచారం చేరవేయడానికి పత్రికా వ్యవస్థ అవసరమని గురూజీ భావించారని, ఆ విధాన నిర్ణయం మేరకు ప్రాంతీయ భాషలలో ఆరంభమైనవే యుగధర్మ, పాంచజన్య, జాగృతి అని మాజీ ఉపరాష్ట్రపతి చెప్పారు. పత్రికా పఠనం ప్రజల నిత్యజీవితంలో ఒక భాగమని, అందునా ‘జాగృతి’ లాంటి నిష్పక్షపాత సమాచార పత్రికలను ఆదరించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. చిన్నపత్రికలను, అందునా మాతృభాషలో ఉన్న పత్రికలను ప్రోత్సహించడం అందరి కర్తవ్యమని చెప్పారు.

‘ఆర్‌ఎస్‌ఎస్ మీద నిషేధం కొనసాగుతుండగానే 1948 డిసెంబర్ నెల మధ్యలో ‘జాగృతి’ విజయవాడ నుంచి ప్రచురణ ప్రారంభించింది. తొలి సంచికనే నిషేధించారు. మళ్లీ మూడు వారాల తరువాత నిషేధం ఎత్తివేశాక పునఃప్రారంభమైంది. అటు నెహ్రూ, పటేల్ వంటి పెద్దలు ఆర్‌ఎస్‌ఎస్ పట్ల తీవ్ర వైమనస్యం ప్రదర్శిస్తున్నప్పటికీ రాష్ట్రంలో పట్టాభి, కొండా వెంకటప్పయ్య వంటివారు ‘జాగృతి’కి అభినందనలు తెలిపారు. చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి వంటి వారు ఆశీస్సులు ఇచ్చారు. తరువాత మళ్లీ అత్యవసర పరిస్థితి కాలంలో (1975) కూడా ఈ పత్రిక నిషేధాన్ని చవి చూసింది. అయోధ్య కట్టడం కూలిన డిసెంబర్ 6, 1992 తరువాత ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించినప్పటికి ‘జాగృతి’ వెలువడిందని ఆయన చరిత్రను గుర్తు చేశారు.





ప్రసంగిస్తున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి

75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో జరిగిన ప్రతి రాజకీయ, సామాజిక పరిణామాన్ని ‘జాగృతి’ తనదైన శైలిలో వ్యాఖ్యానించింది. కశ్మీర్, గోరక్షణ, గోవా స్వాతంత్ర్య పోరాటం, అంతర్జాతీయ సమస్యలు, కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్యమం, అయోధ్య వంటి అన్ని అంశాల మీద విస్తృతంగా వ్యాసాలు ప్రచురించింది. సాహిత్యం, సైన్స్, కళ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, బడ్జెట్‌లు దేనినీ విడువకుండా ఒక యజ్ఞంలా వ్యాఖ్యానిస్తూ వచ్చింది. దీనదయాళ్ ఉపాధ్యాయ, సావర్కర్, లాల్ బహదూర్‌శాస్త్రి వంటి వారి దుర్మరణాల గురించి ప్రత్యేక శ్రద్ధతో విశ్లేషణలు అందించిందని ఆయన చెప్పారు.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరణతోనే పనిచేసే భారతీయ జనసంఘ్, విశ్వహిందూ పరిషత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, భారతీయ మజ్దూర్ సంఘ్, వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ వంటి అనుబంధ సంస్థలన్నింటి గురించి, వాటి సేవాకార్యక్రమాల గురించి ఎంతో సమాచారం అందించింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, దత్తోపంత్ ఠేంగ్డీ, సుచేతా కృపలానీ, జేబీ కృపలానీ వంటి వారందరి వ్యాసాలు ఇందులో కనిపిస్తాయి. చరిత్ర గురించి ‘జాగృతి’ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్న సంగతి ఈ పత్రిక

75 ఏళ్ల క్రితమే గ్రహించింది. వందలాది చారిత్రక కథలు, కొన్ని చారిత్రక నవలలు, చరిత్ర వ్యాసాలు కూడా సంచికలలో విరివిగా కనిపిస్తాయి. పదునైన రాజకీయ వ్యాసాలు, సునిశిత సంపాదకీయాలు జాగృతి ప్రత్యేకం. విదేశాంగ విధానం, దేశ భద్రత, అణువిధానం మీద 'జాగృతి' ఎంతో చర్చ జరిపింది. ఏ విధంగా చూసినా 'జాగృతి' ఒక విజ్ఞాన సంపద. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రను వాస్తవికంగా చిత్రించిన పత్రిక జాగృతి అని ఆయన కొనియాడారు.

సంపాదకులు ఏ ఆలోచనా ధోరణికి చెందినప్పటికీ, సంపాదక స్థానంలో కూర్చున్నప్పుడు మంచి న్యాయమూర్తిగా వ్యవహరించాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంపాదకుడు డాక్టర్ కె. రామచంద్రమూర్తి అన్నారు. సంపాదకీయం అంటే పత్రిక హృదయమేనని అన్నారు. సంపాదకుడు ఏ అభిప్రాయాలతో ఉన్నప్పటికీ విషయాన్ని విశ్లేషించి సమాజ హితం కోరే సందేశం ఇవ్వాలని ప్రముఖ న్యాయనిపుణులు వీఆర్ కృష్ణయ్యర్ ఒక సందర్భంలో అన్నారని ఆయన గుర్తు చేశారు. అప్పుడే సంపాదకీయాలకు గౌరవం ఇనుమడిస్తుందని చెప్పారు. సంపాదకులు, పత్రికలు సమాజహితాన్ని కోరి వర్తమానాన్ని పరిశీలిస్తూ భవిష్యత్తుకు మార్గదర్శనం చేయాలని అన్నారు.

జాతీయ దినపత్రికలకు సంపాదక బాధ్యతలు నిర్వర్తించిన కోటంరాజు రామారావు, మానికొండ చలపతిరావు, ఖాసా సుబ్బారావు లాంటి తెలుగువారు ఆ కోణంలో కృతకృత్యులయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుత 'సంచలన వార్తా కథనాల'యుగంలో 'జాగృతి' జాతీయ వార పత్రిక అదే పంథాను కొనసాగించడం అభినందనీయమని డా.రామచంద్రమూర్తి అన్నారు.


'జాగృతి' దీపావళి-2023 ప్రత్యేక సంచిక గురించి సంపాదకుడు డా. గోపరాజు నారాయణ రావు పరిచయం చేస్తూ, ఇది స్వతంత్ర భారత దేశ చరిత్రకు ప్రతిబింబమని అన్నారు. 'స్వతంత్ర భారత్ అంత ఏడున్నర దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం గల 'జాగృతి' ఆయా సంఘటనలకు ప్రత్యక్ష సాక్షి. వాటిని నిర్భీతితో, నిష్కర్షగా , నిర్మాణాత్మక విమర్శ, విశ్లేషణలతో పాఠకులకు అందించింది. ముఖ్యంగా దేశ విభజన నాటి పరిస్థితులను కూలంకషంగా చర్చించి మరుగునపడిన వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది. పత్రికలకు దార్శనికత ప్రధానమనే వాక్కు జాగృతి విషయంలో అక్షరాల రుజువైంది. ఆంధ్రకు రాజధాని ఏది? అనే సందిగ్ధ పరిస్థితే అందుకు ఉదాహరణ. మద్రాసు నుంచి ఆంధ్ర ప్రాంతం విడిపోయినప్పుడు (1953) రాజధాని విషయంలో సాగిన తర్జనభర్జనలు,చర్చోపచర్చలే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి వేరు పడిన తరువాత (2023) పునరావృతమవుతున్నాయి' అన్నారు. దేశ చరిత్రలో మొదటి నుంచి వక్రీకరణలు చోటు చేసుకున్నాయని, చరిత్రకారులు కొన్ని పరిమితులు, ఒత్తిళ్లకు లోబడే సంఘటనలు నమోదు చేశారని డా.గోపరాజు అన్నారు. ఈ విషయంలో అకాడమీలు, విశ్వవిద్యాలయాలూ తగినంతగా కృషి చేయలేదనే వ్యాఖ్యానాలు ఉన్నాయని చెప్పారు. ఆ లోటును భర్తీ చేయడానికి అన్నట్లు 'జాగృతి' ఇతర శీర్షికలతో పాటు చారిత్రక సంఘటలను, చారిత్రక కథలకు ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. .

ఏ పత్రిక, ఏ రచయితైనా త్రికాలాలను అన్వయించి చూడాలని, అప్పుడే ఈ కృషి సార్థకమవుతుందని సభకు అధ్యక్షత వహించిన జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ చిలుకమారి సంజీవ అన్నారు. గతాన్ని గుర్తు చేసుకుంటూ, వర్తమానాన్ని పరిశీలిస్తూ భవిష్యత్‌ను మదింపు చేయడం మాధ్యమాల లక్షణమని, 'జాగృతి' దానిని కచ్చితంగా పాటిస్తూ వస్తోందని చెప్పారు. 'గతాన్ని కాదనలేను/ వర్తమానం వద్దనబోను/భవిష్యత్తును వదులుకోను/'అన్న మహాకవి దాశరథి 'పునర్నవం' కవితా ఖండిక పంక్తులను అన్వయించి చెప్పారు.

ఎన్నో ప్రత్యేక సంచికలు తీసుకువచ్చిన జాగృతికి ఇప్పుడు ఈ సంచిక మరింత ప్రత్యేకమని అన్నారు. ట్రస్ట్ కార్యదర్శి పులిగడ్డ రాఘవేంద్ర స్వాగతం పలికారు. 'జాగృతి మాజీ సంపాదకులు డాక్టర్ వడ్డి విజయసారథి వేదికనలంకరించారు. ★

# మచిలీపట్నంలో..

జాతీయ భావాలకు కట్టుబడి 75 ఏళ్లుగా తెలుగు పత్రికా రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న జాగృతి పాఠకుల సంఖ్యను మరింతగా పెంచుకుంటూ శతజయంత్యోత్సవాలు కూడా జరుపుకోవాలని పళపతి సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. జాగృతి అమృతోత్సవాల సందర్భంగా వెలువరించిన దీపావళి ప్రత్యేక సంచిక-2023 ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ నవంబర్ 13న మచిలీపట్నంలో (రాబర్ట్‌సన్ పేట) వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో జరిగింది. సనాతన ధర్మాన్ని పరిరక్షించడంలో జాగృతి పత్రిక తనదైన పాత్ర పోషిస్తోందని సభకు అధ్యక్షత వహించిన బ్రహ్మశ్రీ విష్ణుబల్ల సూర్యనారాయణశర్మ కొనియాడారు. గడిచిన 75 సంవత్సరాల దేశ చరిత్ర మొత్తం ఈ ప్రత్యేక సంచికలో, ఈ ఒక్క పుస్తకం చదవటం వల్ల తెలుసుకోవచ్చు అని కొమరగిరి చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. సంచికను పరిచయం చేస్తూ, వారపత్రికలు, పక్ష పత్రికలు మాస పత్రికలు దేశ చరిత్రకి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ అని చెప్పారు. జర్నలిజంలో జాగృతి 75 సంవత్సరాలుగా నిష్పాక్షికమైన పాత్ర పోషిస్తోందని, అందుకు ఉదాహరణ:




1965 యుద్ధ సమయంలో లాల్‌బహుదూర్‌శాస్త్రినీ, బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ఇందిరాగాంధీనీ కొనియాడిన జాగృతి, ఎమర్జెన్సీ విధించినప్పుడు ఇందిరాగాంధీని విమర్శించేందుకు వెనుకాడలేదని ఆయన గుర్తు చేశారు. ఈ సంచికను సమీక్ష చేసే అవకాశం నాకు ఇచ్చి ఉండకపోయి ఉంటే ఈ చరిత్రని తెలుసుకునే సదవకాశం తనకు వచ్చి ఉండేది కాదని, ఇలాంటి అవకాశం ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చరిత్ర అధ్యాపకులు సవరణ వెంకటేశ్వరరావు తన స్పందన తెలియజేస్తూ, ఎన్నో పత్రికలలో నిష్పాక్షికమైన సంపాదకీయం కనుమరుగైనప్పటికీ జాగృతి నిష్పక్షపాత సంపాదకీయాలతోనే అమృతోత్సవం జరుపుకుందని అన్నారు. సమ్మెట సురేష్ కుమార్ స్వాగతం పలికారు. కాపూర్ చంద్రశేఖర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, శ్రీకాంత్, గాంధీ, సత్యనారాయణమూర్తి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# శ్రీ ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం- శ్రీకాకుళం



శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఈ ఆలయం కొలువుదీరింది. ఇది అత్యంత ప్రాచీన ఆలయం. ఇక్కడ కోటేశ్వరస్వామి (శివుడు) చిరకాలంగా భక్తుల కోర్కెలను తీర్చుతూ కొలువై ఉన్నారు. దీనిని బలరాముడు నిర్మించినందున ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ఇది శ్రీకూర్మంనకు 12 కిలో మీటర్ల దూరంలో ఉంది.

## కథ | ఐకమత్యలేమితో ఆపదలు!

ఐకమత్యమే మహాబలం అంటారు. అందరూ కలిసి ఉండకపోతే శత్రువులు దాడి చేస్తారు లేదా శత్రుత్వం ఏర్పడుతుందంటారు. ఇందుకు చక్కటి ఉదాహరణే ఈ కథ. ఇదిగో ఈ కప్పకు ఆ విషయం అనుభవంలోకి వచ్చింది.

ఒక పెద్ద బురదగుంట దగ్గర ఒక కప్ప, ఒక ఎలుక ఉండేవి.

అవి ఎంతో స్నేహంగా, కలిసి మెలిసి జీవించసాగాయి.

ఒకరోజు అవి రెండూ దేనికోసమో వాదనకు దిగాయి. అది కాస్తా ఆ బురదగుంటపై అధికారం కోసం కొట్టుకునేలా మారింది పరిస్థితి.

ఇది నాదంటే నాదని అరుచుకున్నాయి.

ఎలుక చాలా తెలివిగా దాడి చేసి కప్పను గాయపరిచింది, కూడా.

కప్ప... ఇక వాదించి దాడి చేయలేక గొడవను ఆపేద్దామనుకుంది.

'యుద్ధం చేద్దాం. ఎవరు గెలిస్తే



## పద్యము

కానివానితోడ గలసి మెలఁగుచున్నఁ
గానివానిగానె కాంతు రవనిఁ
దాటి క్రిందఁబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : గౌరవం లేని వారితో కలిసి తిరుగుచున్నచో ఆ వ్యక్తిని అందరూ గౌరవము లేని వానిగానే భావిస్తారు. ఎట్లనగా తాటి చెట్టు క్రింద కూర్చొని ఓ వ్యక్తి పాలు తాగుచున్ననూ, అతడు తాగుచున్నది పాలు అనికాక కల్లు త్రాగుచున్నారని భావించగలరు గదా! అని అర్థం.

## శ్లోకము

"అవశ్యమనుభోక్తవ్యం..."

'అవశ్యమనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్
నా భుక్తం క్షీయతే కర్మ కల్పకోటి శతైరపి'

భావం : జనులు మంచివో, చెడ్డవో పనులు చేసినప్పుడు వాటి ఫలితాలను అనుభవించ వలసిందే. అలా చేయడం తప్ప ఎన్ని యుగాలైనా అవి తొలగి పోయే ఉపాయం/మార్గమే లేదు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఊలర్ | కేరళ |
| లోనార్ | ఆంధ్రప్రదేశ్ |
| పుష్కర్ | జమ్ముకశ్మీర్ |
| కొల్లేరు | రాజస్తాన్ |
| వెంబనాడ్ | మహారాష్ట్ర |

సమాధానాలు : ఊలర్-జమ్ముకశ్మీర్, లోనార్-మహారాష్ట్ర, పుష్కర్-రాజస్తాన్, కొల్లేరు-ఆంధ్రప్రదేశ్, వెంబనాడ్-కేరళ

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### కల్కి కృష్ణమూర్తి



పూర్తి పేరు రామస్వామి అయ్యర్ కృష్ణమూర్తి. తమిళనాడుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. జర్నలిస్టు, రచయిత, విమర్శకుడు కూడా. 1899 సెప్టెంబరు 9న జన్మించారు. 'కల్కి' అనే కలం పేరుతో రచనలు చేసి ప్రసిద్ధి పొందారు. 1921లో సహాయ నిరాకరణోద్యమంలో కీలకంగా పనిచేశారు. ఉద్యమంలో భాగంగా అరెస్ట్ కూడా అయ్యారు. 1954 డిసెంబర్ 5న తుదిశ్వాస విడిచారు.





వారిదే ఈ ప్రాంతం' అంది.

ఎలుక అంగీకరించింది.రెండు పదునైన గడ్డిపరకలు, ఆకులు పట్టుకుని అవి యుద్ధానికి దిగాయి.

యుద్ధం ప్రారంభమవుతుండగా, ఒక డేగ అటుగా వచ్చింది. ఆకాశంలో అలా గుండ్రంగా వారి మీద తిరుగుతూ కప్ప, ఎలుక యుద్ధానికి సిద్ధపడటాన్ని గమనించింది.

అంతే వెంటనే వేగంగా కిందికి వచ్చి ఆ రెండింటినీ కాళ్లతో గట్టిగా పట్టి ఎగరేసుకుపోయి, తన పిల్లలకు తినిపించింది. ★

## జనరల్ నాలెడ్జ్

1. గోవాలో ప్రధానంగా మాట్లాడే భాష ఏది?
2. మహబూబ్ నగర్‌ను గతంలో ఏమని పిలిచేవారు?
3. ప్రపంచంలో అత్యంత పొడవైన తీర రేఖ గల దేశం ఏది?

సమాధానాలు : 1. కొంకణి; 2. పాలమూరు; 3. కెనడా

## మెదడుకు మేత

ఇద్దరన్నదమ్ములు.. ఒకరు ఎంతదూరం పోతే, ఇంకొకరు అంతే దూరం పోతారు?

జవాబు : కాళ్లు


## మంచిమాట

పనిచేసే ప్రతిసారి ఫలితం రాకపోవచ్చు! అలా అని పని చేయడమే మానేస్తే ఏ ఫలితమూ ఉండదు.




# వారఫలాలు

20-26 నవంబర్ 2023



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

దూరపు బంధువుల రాకతో ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి చేకూరుతుంది. వాహన సౌఖ్యం. వ్యాపారులు లాభాలతో పాటు, పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులు విధి నిర్వహణలో మెప్పు పొందుతారు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు విదేశీ పర్యటనలు. వ్యవసాయదారుల యత్నాలు సఫలం. 23,24 తేదీల్లో దూరప్రయా ణాలు. శారీరక రుగ్మతలు. విష్ణుధ్యానం చేయండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

రాబడి ఆశాజనకంగా ఉండి రుణ విముక్తులవుతారు. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. విద్యార్థులకు నూతన అవకాశాలు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు మరింత సంతోషదాయకంగా ఉంటుంది. రాజకీయ, పారిశ్రా మిక వేత్తలకు అవకాశాలపై ఆశలు కలుగుతాయి. రచయితలకు పురస్కారాలు. 20,21 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితులతో విభేదాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆదాయం ఆశించినరీతిలో ఉండి అవసరాలు తీరతాయి. కుటుంబబాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. భూవివాదాల నుంచి బయటపడతారు. వాహనయోగం. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుని విస్తరణ కార్యక్రమాలు చేపడతారు. ఉద్యోగులలో ఉద్యోగభద్రతపై భరోసా కలుగుతుంది. రాజకీయవేత్తలు, వైద్యులకు ఆహ్వానాలు. 20,21 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. విద్యార్థులు అనుకున్నది పట్టుదలతో సాధిస్తారు. బంధువులను కలుసుకుని ముఖ్య విషయాలు చర్చిస్తారు. శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. వాహనాలు, ఆభరణాలు సమకూర్చుకుంటారు. వ్యాపారాలలో మరింతగా లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు కొన్ని బకాయిలు రావచ్చు. రచయితలు, క్రీడాకారులకు శుభవార్తా శ్రవణం. 22,23 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఉత్సాహంగా కార్యక్రమాలు సాగుతాయి. ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. గృహం కొనుగోలు యత్నాలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారులకు ఆశించిన పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యవసాయదారులు, వైద్యుల అంచనాలు ఫలించే సమయం. కళాకారులు అనుకున్నది సాధిస్తారు. 25,26 తేదీల్లో మనశ్శాంతి లోపిస్తుంది. కుటుంబంలో చికాకులు. ఆంజనేయ దండకం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

పూర్వపు స్నేహితులను కలుసుకుంటారు. ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని కాంట్రాక్టులు దక్కవచ్చు. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి.. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కవచ్చు. 20,21తేదీలలో అను కోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆదాయం మీ అంచనాలు మేరకు ఉంటుంది. వాహనాలు, ఆభరణాలు కొంటారు. నూతన కార్యక్రమాలలో విజయం స్యాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. వ్యాపారాలు పుంజుకుంటాయి. రాజకీయవేత్తలకు అనుకోని ఆహ్వానాలు. రచయితలు, క్రీడాకారులు సమయస్ఫూర్తితో కొన్ని విజయాలు సాధిస్తారు. 22,23 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువిరోధాలు. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. నిరుద్యోగులకు ముఖ్య సమాచారం అందుతుంది.ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరతాయి. వ్యాపారులు కొన్ని పెట్టుబడులు అందుకుని విస్తరణ కార్యక్రమాలు చేపడతారు. క్రీడాకారులు, వైద్యులకు విదేశీ పర్యట నలు ఉంటాయి. రాజకీయవేత్తల కృషి కొంత ఫలిస్తుంది. 23,24 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిళ్లు. ఆరోగ్యసమస్యలు. ఖర్చులు పెరుగుతాయి. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ముఖ్య కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. వ్యయప్రయాసలు తప్పవు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. వ్యాపారాలలో భాగస్వాములతో మనస్పర్థలు. ఉద్యో గులకు అత్యవసర మార్పులు, అదనపు బాధ్యతలు. పారిశ్రామిక వేత్తలకు చిక్కులు. రచయితలు, క్రీడా కారులకు ఊరట లభిస్తుంది. 23,24 తేదీల్లో శుభవర్త మానాలు. ఆకస్మిక ధనలబ్ధి. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్య కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. సమాజ సేవలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగులు విధుల్లో పొరపాట్లు సరిదిద్దుకుంటారు. కళాకారులు, వైద్యులకు మరింత అనుకూలం. పారిశ్రామికవేత్తలు కొత్త సంస్థల ఏర్పాటు దిశగా కదులుతారు. 25,26 తేదీల్లో దుబారా వ్యయం. ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.


**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొత్త కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు ఊరించే ప్రకటన రావచ్చు. ఆలోచనలు అమలు చేస్తారు. మీ ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. వాహనసౌఖ్యం. ఇంటి నిర్మాణ యత్నాలు కార్యరూపం దాలుస్తాయి. విద్యార్థు లకు శుభవార్తలు రాగలవు. వ్యాపారులు మరింత అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులకు చిరకాల కోరిక నెరవేరుతుంది. 25,26 తేదీల్లో బంధువిరోధాలు. ప్రయాణాలు వాయిదా. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం సంతృప్తినిస్తుంది. నూతన కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. కుటుంబంలో చికాకులు ఎదురైనా అధిగమిస్తారు. దేవాలయ దర్శనాలు. నిరుద్యోగులకు శుభవార్తలు. ఇంటి నిర్మాణాలపై దష్టి సారిస్తారు. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. వైద్యులు, రచయితలకు శుభవార్తలు. వ్యవసాయదారుల యత్నాలలో పురోగతి. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో వివాదాలు. కాలభైరవాష్టకం పఠించండి.

# పదరసం-440



## ఆధారాలు

**అడ్డం**

1. గతంలో బాగా ప్రదర్శింపబడే జానపద కళారూపం (6)
6. నేటి పాట్నా సమీపంలో ఉండే ఒకప్పటి ప్రాచీన నగరం (5)
9. సంబంధం లేనిది, అసంగతమైనది (4)
11. వినసొంపు కాని కలకల ధ్వని (2)
12. శివుని వలన పుట్టి ఆయన చేతనే చంపబడ్డ రాక్షసుడు (5)
13. అకస్మాత్తుగా జరిగే అనూహ్య విషయం తిరగబడింది (4)
14. అన్ని మంత్రాలు దీనితోనే (మొదలు) (1)
16. సాధారణంగా వత్తులు దీనితో చేస్తారు (2)
18. ఇతరుల మాటలకు చేష్టలకు ఇచ్చే మద్దతు(3)
20. పోషణ నిమిత్తం వచ్చే న్యాయపరమైన ఆదాయం (4)
21. వెన్నెలకు విచ్చుకునేది తిరగబడింది (6)
22. విజయానికి అంతులేదు (2)
23. ఒడిశాలోని తెలుగు ఊరు (4)
24. బహుమతి బాగుండలేదు (4)

**నిలువు**

1. వ్రతం / దీక్ష సందర్భంగా చేతికి కట్టుకునే సూత్రం (2)
2. కోశాగారం (3)
3. పైకి పాడే గీతం(2)
4. పిల్లలాడుకునే గాజు గోళం, మాత్ర (2)
5. ఉపదేశం తీసుకుని జపించేది (2)
7. ఒక వస్తువును బహిరంగ పోటీలో అమ్మడం (పైకి) (4)
8. మళ్లీ పుట్టించుకోవడం (5)
9. కావలసిన దానికంటే ఎక్కువ (3)
10. వామనునికి మూడడుగులు ఇచ్చినవాడు (6)
15. ప్రాణాలు (4)
16.ఒక తలంపై పడ్డ కిరణాలు మరలుట(5)
17. అందమైన మనసును దోచే (4)
19. పైకొచ్చిన తెలంగాణా పూల పండుగ

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

**పదరసం – 440**

పేరు : ..........................................................


చిరునామా:..........................................................

..........................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..........................................

**సమాధానాలను** పైగడులలో పూరించి,కత్తిరించి కవర్‌పై పదరసం నెం.వేసి 2023 డిసెంబర్ 04 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

### పదరసం - 436 సమాధానాలు



**విజేతలు:** కల్లూరి వెంకట రమణ, సూర్యప్రభ, నేమాని బాలశైలజ, డా. బి.ధన్వంతరి, చెరుకు మహేశ్వరమ్మ, కె.సత్యనారాయణ, కె.వి.ఎన్.ఎన్.గణేష్‌కుమార్, ఎన్.లక్ష్మీదేవి, ఎన్.రాజు, కె.విమలాదేవి, టి.సుబ్రహ్మణ్యం, వై.రాధాకిషన్, అరవపల్లి సుబ్రహ్మణ్యం,కుసుమ రజినిలాస్య, ఆర్.అంజనీదేవి, రామకూరు లక్ష్మీ, ఎస్.ఫణిమంజరి, రాయవరపు శేషు, కె.నర్సయ్య, బి.ఇందు శేఖర్, చింతకుంట దేవలక్ష్మి, భాగవతుల రామచంద్రమూర్తి, జి.వి.మురళీమోహన్, ఎ.ప్రదీప్‌కుమార్, వనమాల రామ లింగాచారి, కె.అల్లీచారి, మానస, అప్పారావు శేషశాస్త్రి, యశోదాప్రీతి, ఎస్.పూర్ణకుమారి, రుద్రభట్ల సుగుణకుమారి, బుషపాక భాగ్యలక్ష్మి, పొన్నపల్లి సుజాత

**ఈ వారం విజేత : గట్టుపల్లి భారతి, బాలాజీనగర్, నెల్లూరు.**

అరుణ

నివాళి

# వెండితెర చంద్రమోహనం!



ఐదున్నర దశాబ్దాల సినీ ప్రయాణం... దాదాపు వెయ్యి పాత్రల పోషణ... ఈ రేర్ ఫీట్‌ను మరొకరు సాధిస్తే... బహుశా జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేదేమో! పద్మశ్రీ పురస్కారం వరించేదేమో!! కానీ వెండితెరపై తనదైన శైలిలో దరహాసాన్ని రువ్విన చంద్రమోహన్ మాత్రం ఎంత నిశ్శబ్దంగా ఈ రంగంలోకి అడుగుపెట్టారో... అంతే నిశ్శబ్దంగా దివికేగారు. వందలాది చిత్రాలలో తనదైన అభినయంతో అలరించిన ఆయన నవంబర్ 11వ తేదీ ఉదయం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని సొంత ఇంటిలో తనువు చాలించారు.

చంద్రమోహన్‌ను జనం 'లక్కీ' మోహన్' అనీ పిలిచేవారు. ఎందుకంటే ఆయన సరసన నటించిన నాయికలందరూ తరువాతి రోజుల్లో టాప్ హీరోయిన్స్‌గా రాజ్యమేలారు. అంతేకాదు సదరు చిత్రాలు జనాన్నీ కట్టిపడేశాయి. పొట్టివాడయినా మహా గట్టివాడు అని పేరు సంపాదించి కనికట్టు చేశారు చంద్రమోహన్. చంద్రమోహన్ కాసింత హైటు ఉంటే ఆయన ఫేటే మారిపోయి ఉండేదని చూసినవారు అనేవారు. అంతెందుకు మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు సైతం 'చంద్రమోహన్ ఓ ఇంచు ఎత్తుగా ఉన్నా, మమ్మల్నందరినీ అధిగమించేసేవాడు' అని కితాబునిచ్చారు. ఆయన సరసన నటించిన నాయికలు తరువాతి రోజుల్లో అగ్రకథానాయకులతో జోడీ కట్టి ఆకట్టుకున్నారు- స్టార్ డమ్ చూశారు. అలాంటి వారిలో ముందుగా గుర్తుకు వచ్చేది వాణిశ్రీ అనే చెప్పాలి. ఎందుకంటే చంద్రమోహన్ తొలి కథానాయిక వాణిశ్రీ. చంద్రమోహన్ సరసన నటించాకే వాణిశ్రీకి టాప్ స్టార్స్‌తో జోడీ కట్టే అవకాశాలు లభించాయి. అంతకు ముందు అనేక స్టార్స్ మూవీస్‌లో చెల్లెలు, మరదలు పాత్రలు ధరించారు చంద్రకళ. ఆమె కూడా చంద్రమోహన్ సరసన నటించిన తరువాతే టాప్ స్టార్స్ జంటగా నటించే ఛాన్స్ దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో నాయికగా మురిపించిన జయప్రద కూడా చంద్రమోహన్ సరసన నటించాకే టాప్ హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. 'సహజనటి'గా పేరొందిన జయసుధ చంద్రమోహన్ సరసన నటించాకే స్టార్ డమ్ సొంతం చేసుకున్నారు. ఆల్ ఇండియా నంబర్ వన్ హీరోయిన్‌గా పేరొందిన శ్రీదేవి సైతం చంద్రమోహన్‌తో 'పదహారేళ్ల వయసు'లో నటించాకే గుర్తింపు పొందారు. రాధిక, విజయశాంతి, మాధవి, రాజలక్ష్మి వీళ్లంతా ఆ కోవకే చెందుతారు.

చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖరరావు. ఆయనకు సమీప బంధువు కళాతపస్వి కె.విశ్వనాథ్ ప్రోత్సాహంతో బాపట్లలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశాక, సినిమా రంగం వైపు సాగారాయన. దిగ్దర్శకుడు బి.యన్.రెడ్డి తన 'రంగులరాట్నం'లో కథానాయకుని వేషం ఇచ్చారు. ఆయనే చంద్రమోహన్ అన్నపేరునూ పెట్టారు. ఆపైన లభించిన ప్రతీ పాత్రకు న్యాయం చేయాలనే తపించారు చంద్రమోహన్. తన తరం హీరోలయిన కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు చిత్రాలలోనూ ఆయన పలు విభిన్నమైన పాత్రలు పోషించారు. కేవలం సాంఘిక చిత్రాలలోనే కాదు... జానపద, చారిత్రక, పౌరాణిక చిత్రాలలోనూ చంద్రమోహన్ తనదైన నటనతో ఆకట్టుకున్నారు. ఇతర హీరోల చిత్రాలలో కీలక పాత్రలు ధరిస్తూనే, తన దరికి చేరిన కథానాయక పాత్రల్లోనూ మెప్పించారు చంద్రమోహన్. ఆయన హీరోగా తెరకెక్కిన కొన్ని చిత్రాలు తెలుగువారి మదిలో చెరిగిపోని ముద్ర వేశాయి. తమిళ హీరోలు శివకుమార్, భాగ్యరాజా చేసిన చిత్రాల రీమేక్స్‌లో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. విశేషం ఏమంటే... మొదటి నుంచీ చంద్రమోహన్ చాలా జాగ్రత్త పరుడు... ఆయన భార్య జలంధర రచయిత్రి... ఇద్దరూ కలసి మంచి ప్లానింగ్‌తో తమ సంసారనౌకను నడుపుకున్నారు... అప్ కమింగ్ హీరోస్ చిత్రాల్లో అప్పటి దాకా ఈక్వల్ రోల్స్ వేసిన చంద్రమోహన్, తరువాత క్యారెక్టర్ రోల్స్‌కు షిఫ్ట్ అయిపోయారు.. ఆ తరువాత మునుపటికంటే మరింత బిజీ అయ్యారు. చంద్రమోహన్‌కు ఇద్దరూ కుమార్తెలే. వారు చిత్రసీమకు దూరంగా ఉన్నారు. అయితే... ఆయన మేనల్లుడు శివలెంక కృష్ణ ప్రసాద్ చంద్రమోహన్ వారసుడిగా చిత్రసీమలోకి నిర్మాతగా అడుగుపెట్టారు. ఆయన సహకారంతో శ్రీదేవి మూవీస్ బ్యానర్‌ను స్థాపించి పలు చిత్రాలను నిర్మించారు. కథానాయకుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టి, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా స్థిరపడిన చంద్రమోహన్‌ను రీ-ప్లేస్ చేసే మరో నటుడు లేరంటే అతిశయోక్తి కాదు. ఆయన భౌతికంగా దూరమైనా.. తెలుగు సినిమాలలోని ఆయన నటన ప్రేక్షకులకు మధుర స్మృతులను పంచుతూనే ఉంటుంది.



వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ
సమగ్ర అభివృద్ధి కోసం
కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం!
పోలింగ్ తేది : 30 నవంబర్ 2023
రమేష్ రాథోడ్
ఖానాపూర్ అసెంబ్లీ
నియోజక వర్గ బి.జె.పి. అభ్యర్థి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 02

